మనం
జనం కోసం అక్షర యజ్ఞం..
/manamnews
www.manamnews.com
హైదరాబాద్ | సోమవారం • 20-2-2022 • సంపుటి:7 • సంచిక:21 • పేజీలు:12 • వెల:రూ.5
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘమాసం, సోమవారం, తిథి: శు.పాఢ్యమి, మ.12.35 నుంచి రేపు ఉ.9.05 వరకు, నక్షత్రం: శతభిష, దయం 11.46 నుంచి రేపు ఉ.6.56 వరకు, వర్జ్యం: రా.6.08-7.33 వరకు, దుర్ముహూర్తం: మ.12.06 నుంచి 12.52 వరకు, రాహుకాలం: ఉ.8.10-ఉ.9.37 వరకు


## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రపంచంలో ఇటీవల కాలంలో వరసగా భూకంపాలు నమోదు అవుతున్నాయి. టర్కీ భూకంప విషాదం ముగియకముందే పలు ప్రాంతాల్లో భూకంపాలు వస్తున్నాయి. తాజాగా ఈశాన్య రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 3.8 తీవ్రతతో ఆదివారం భూకంపం వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్‌తో పాటు అస్సాం, భూటాన్ దేశం తూర్పు ప్రాంతాల ..మిగతా 2లో

## ఇంకోసారి ఇలా చేయొద్దు..

### నిఘా బెలూన్లపై చైనాకు అమెరికా హెచ్చరిక



**మ్యూనిచ్:** అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్లు కలకలం రేపిన సంగతి తెలిసిందే. బెలూన్లను అమెరికా కూల్చేయడం, చైనా తీవ్రంగా స్పందించడంతో రెండు దేశాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ నేపథ్యంలో బాధ్యతారాహిత్య చర్యలను పునరావృతం చేయొద్దంటూ చైనాకు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. జర్మనీలో ..మిగతా 2లో

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న కన్నుమూత



సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్

పార్థివ దేహానికి నివాళులు

ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

అకాల మరణం దిగ్భ్రాంతికరం

సంతాపం తెలిపిన వివిధ పార్టీల నేతలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా గుండె, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన.. ఈనెల 16న ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి ఆయనకు చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం 1.50కి తుదిశ్వాస విడిచారు. సాయన్న పార్థివ దేహాన్ని కుటుంబసభ్యులు ఆసుపత్రి నుంచి అశోక్ నగర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. సాయన్న బీఎస్సీ, ఎల్ఎల్‌బీ చదివారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారు. టీడీపీతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ..మిగతా 2లో

## ఆ డీల్ విలువ రూ.2000 కోట్లు



ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు, ఎంపీకి రూ.100 కోట్లు..

ఎంపీ సంజయ్ రౌత్


**ముంబయి, ఫిబ్రవరి 16:** శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు 'విల్లు-బాణం'ను కోల్పోవడంపై ఉద్ధవ్ ఠాక్రే వర్గం నాయకుడు ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం న్యాయం కాదని.. వ్యాపారం ఒప్పందం అని దీని కోసం ఏకంగా 6 నెలల్లో రూ.2000 కోట్ల విలువైన లావాదేవీలు జరిగినట్లు ఆరోపించారు. రూ.2000 కోట్ల కేవలం ప్రాథమిక అంచనా అని.. ఇది వందశాతం నిజమని, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఓ బిల్డర్ ఈ విషయాలను వెల్లడించారని, త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయని రౌత్ అన్నారు. మా పార్టీ, విల్లుబాణం గుర్తును కొనుగోలు చేసేందుకు భారీగా డీల్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు, ఎంపీలకు రూ.100 కోట్లు, మా కొన్సిలర్లను కొనుగోలు చేసేందుకు రూ.50 లక్షల నుంచి 1 కోట్ల వరకు చెల్లించి పార్టీ మారేలా ..మిగతా 2లో

## భారత్‌లో ఏడాదికి 15వేల అవయవ మార్పిడిలు..!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** కొన్నేళ్లుగా వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత, అవయవ దానంపై ప్రజల్లో పెరుగుతోన్న అవగాహనతో ఎంతో మంది ప్రాణాలు కాపాడగలుగుతున్నామని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు కూడా పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య ఏడాదికి 15వేలకు చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో అవయవ మార్పిడిల సంఖ్య ఈ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత అవయవ మార్పిడి కేసుల్లో ఎంతో వేగం పెరిగింది. గతేడాది 15వేల ..మిగతా 2లో

## విచిత్ర ఆకారంలో గ్రహశకలం..



2040లో భూమికి అత్యంత సమీపంలోకి

ఇటీవల గుర్తించిన నాసా

**న్యూయార్క్:** సౌరకుటుంబంలో అనేక గ్రహశకలాలు సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. చాలా వరకు గ్రహశకలాలు ఆస్ట్రాయిడ్ బెల్ట్‌లోనే ఉంటాయి. కొన్ని సార్లు మాత్రం వీటి నుంచి బయటపడి సూర్యుడి చుట్టూ తిరుగుతుంటాయి. అయితే అలాంటి ఓ గ్రహ శకలాన్ని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా గుర్తించింది. అయితే తాజాగా కనుగొన్న గ్రహశకలం మాత్రం విచిత్రమైన ఆకారంలో ఉంది. ఓ పెద్ద భవనం ..మిగతా 2లో

## బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి..



ఆర్ కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** బీసీల సంక్షేమం కోసం జాతీయస్థాయిలో వెంటనే ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖను రాజ్యసభసభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆర్ కృష్ణయ్య ఆదివారం లేఖ రాశారు. జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీలకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల ..మిగతా 2లో

## అదానీ కోసం బయ్యారం బలి


ముంద్రా దగ్గరా? తెలంగాణ దగ్గరా?

మంత్రి కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** ప్రభుత్వ వైఫల్యాలను బట్టబయలు చేయడంలో ఎప్పుడూ ముందుండే కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. అదానీ కోసం బయ్యారం బలి అయ్యారని ట్వీట్ చేశారు. ఈ అంశంపై వివిధ వార్తా పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగ్‌లను జత చేశారు. తన బంధువుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిన మరో అన్యాయాన్ని బట్టబయలు చేసిందని ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ఖమ్మం జిల్లా బయ్యారంలో కేంద్రం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. చట్టంలో స్పష్టంగా ఉన్నా కేంద్రం ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. అనేక ..మిగతా 2లో

## పాకిస్థాన్ ఇప్పటికే దివాలా తీసింది..



పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 19:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్.. రేపోమాపో దివాలా తీయనుందనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, అది ఎప్పుడో జరిగిపోయిందని ఆ దేశ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా చెప్పారు. దీనికి ఆ దేశ వ్యవస్థలు, అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులే కారణమని శనివారం ఓ కార్యక్రమంలో అన్నారు. ''పాకిస్థాన్ సంక్షోభంలోకి కూరుకుపోతోందని.. ..మిగతా 2లో



## భూముల అమ్మకం ద్వారా రూ.13 వేల కోట్లు సమీకరణ

తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులకు నిధుల నిర్వహణ కోసం ప్రభుత్వ భూములను విక్రయించడం, ఆక్రమణలను క్రమబద్ధీకరించడం ద్వారా రూ.13,000 కోట్లు ..మిగతా 2లో

## శివాజీ స్ఫూర్తితో పోరాడదాం..



ఓటు అనే ఆయుధంతో మజ్లిస్‌ను పాతిపెడదాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** కార్వాన్ ఛత్రపతి శివాజీ శోభాయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాగ్యనగర్ యువకులారా.. మజ్లిస్ సవాల్‌ను స్వీకరించండని, 8 నెలలు సమయమివ్వండి. రామరాజ్యం స్థాపించే బాధ్యత మాది అని ఆయన వ్యాఖ్యానించారు. శివాజీ స్ఫూర్తితో పోరాడదాం ఓటు అనే ఆయుధంతో మజ్లిస్‌ను పాతిపెడదామని బండి సంజయ్ అన్నారు. మజ్లిస్‌కు దమ్ముంటే 119 స్థానాల్లో పోటీ చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. బీజేపీ దమ్ము చూపిస్తాం డిపాజిట్లు రాకుండా చేస్తామన్నారు. తెలంగాణలో హిందుత్వ ..మిగతా 2లో

## అంగరంగ వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు శ్రీశైల పురవీధులకు తరలివచ్చారు 2

## మంచిమాట

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దాని వల్ల లభించే ప్రతి ఫలం అంత తీయగా ఉంటుంది.

శుభోదయం

## ప్రాజెక్టులు కట్టేటోళ్లు కావాలా.. కూలగొట్టేటోళ్లు కావాలా



ఝూటా మాటల కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 2

## ఏం.. ఆడవాళ్లయితే మాట్లాడకూడదా? ప్రశ్నించకూడదా?



వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్):** మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వైటీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తీవ్ర పదజాలంతో తనను తిట్టారని ఆమె ఆరోపించారు. మహబూబాబాద్‌లో పాదయాత్రకు పోలీసులు ..మిగతా 2లో



## డిస్క్వాలిఫై చేస్తున్నారు

అంబర్‌పేట పోలీస్ గ్రౌండ్స్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల ఆందోళన 2

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

సాయన్న తెదేపా తరపున 1994, 1999, 2004, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరరావు చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 2014 తర్వాత సాయన్న బీఆర్ఎస్‌లో చేరారు. 2015లో తితిదే పాలకమండలి సభ్యుడిగానూ పనిచేశారు. హుడా డైరెక్టర్‌గా 6 సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. వీధిబాలలకు పునరావాసంపై హౌస్ కమిటీ ఛైర్మన్‌గా చేశారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**సాయన్న చేసిన ప్రజాసేవ చిరస్మరణీయం: సీఎం కేసీఆర్**

సాయన్న మృతిపై సీఎం కేసీఆర్ సంతాపం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన చికిత్స పొందుతూ మృతి చెందడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. సాయన్న ఇంటికి చేరుకొని పార్థీవదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. వారికి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, వివిధ పదవుల ద్వారా సాయన్న చేసిన ప్రజాసేవ చిరస్మరణీయమమన్నారు. ఈ సందర్భంగా సాయన్నతో ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. ఇదిలా ఉండగా.. సాయన్న అంత్యక్రియలు రేపు బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**నిరంతరం శ్రమించే నాయకుడు : మంత్రి కేటీఆర్..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న మృతి బాధాకరం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే గొప్ప నాయకుడు సాయన్న. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.

**సాయన్న అందరితోనూ సౌమ్యంగా, ఆత్మీయంగా మాట్లాడేవారు : కిషన్ రెడ్డి**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తి చేశారు. సాయన్న గారు అందరితోనూ సౌమ్యంగా, ఆత్మీయంగా మాట్లాడేవారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**ఆయన ఆత్మకు శాంతిచేకూరాలి: తలసాని**

ఎమ్మెల్యే సాయన్న అకాల మరణంపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ట్విటర్లో స్పందించారు. ''సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అకాల మరణం బాధాకరం. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'' అని ట్విటర్లో పేర్కొన్నారు.

**దిగ్భ్రాంతి కలిగించింది: రేవంత్**

ఎమ్మెల్యే సాయన్న మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ''సాయన్న ఎంతో సౌమ్యుడు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నగర ప్రజలకు ఎనలేని సేవలందించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అకాల మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను'' అని రేవంత్ ట్వీట్ చేశారు.

**సాయన్న మరణం బాధాకరం : ఈటల**

ఎమ్మెల్యే సాయన్న మరణం బాధాకరమని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నానన్నారు.

**సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలి : మంత్రి నిరంజన్ రెడ్డి**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణం బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే సాయన్న మరణం బాధాకరం : మంత్రి గంగుల**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణం బాధాకరమని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు.

# ఎస్ఆర్ఎంఐఎస్‌టీ వీసీకి అత్యంత ఉత్తమ గౌరవం

చెన్నై, ఫిబ్రవరి 19, మనం న్యూస్: ఎస్ఆర్ఎంఐఎస్‌టీ (ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ సీ.ముత్తమిళ్ చెల్వన్‌కు నేషనల్ కాడెట్ కారప్స్‌కు అందజేసిన సేవలకు గాను గౌరవ కల్నల్ గుర్తింపు లభించింది. ఫిబ్రవరి 18, 2023న జరిగిన పిప్పింగ్ వేడుకల్లో ఆయనకు ఈ సత్కారం చేశారు. దీంతో ఎస్ఆర్ఎంఐఎస్టీ ఉన్నత స్థాయికి చేరుకుంది. ఎస్ఆర్ఎంఐఎస్టీలోని డాక్టర్ టీపీ గణేశన్ ఆడిటోరియంలో కరతాళ ధ్వనుల మధ్య ముఖ్య అతిథిగా విచ్చేసిన లెఫ్టినెంట్ జనరల్ ఎ.అరుణ్, వైఎస్ఎం ఎస్ఎం విఎస్ఎం, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఆఫ్ దక్షిణ భారత్ ఏరియా సంయుక్తంగా ర్యాంకును, బాడ్జిలను ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కమాండర్ అతుల్ కుమార్ రస్తోగి డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్‌సీసీ డైరెక్టరేట్ (టీఎన్, అండ్ ఎఎన్) విచ్చేశారు. లెఫ్టినెంట్ జనరల్ అరుణ్ మాట్లాడుతూ.. దేశీయతకు దేశానికి మధ్య గల తేడాను వివరించారు. దేశం భౌగోళిక సరిహద్దులను తెలియజేస్తుందని, దేశీయత ప్రజల గురించి చెబుతుంది. దేశీయత ద్వారా ప్రజలను సమైక్యత, కలయికల భావనను కలుగజేస్తుంది. భారతీయతను, జాతీయను తెలుపడానికి మనోగతం కలిగి ఉంది. అదే త్రివర్ణ పతాకం. జాతీయతను పెంపొందించడం నిరంతర ప్రక్రియ అని, అది అన్ని వర్గాలకు మేలు చేయాలి. జాతీయతను పెంపొందించడంలో ఎస్ఆర్ఎంఐఎస్టీ ప్రముఖ పాత్రను పోషిస్తోంది. దేశాన్ని శక్తివంతం చేసే సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.కమాండర్ అతుల్ రస్తోగి మాట్లాడుతూ ఎన్సీసీ కార్యకలాపాలను ప్రోత్సహిచడంలో ఎస్ఆర్ఎంఐఎస్టీ కార్యక్రమాలను చేపడుతోందని, మరెన్నో ప్రశంసలకు అర్హత కలిగి ఉంది. అఖిల భారత స్థాయిలో బెస్ట్ క్యాడెట్ అవార్డులను గెలుచుకుని గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. ఎస్ఆర్ఎంఎస్టీ నుంచి దాదాపు 40 మంది విద్యార్థులు సాయుధ దళాలలో చేరారు. జీవితంలో ప్రతి ఒక్కరికి కలిగి ఉండాల్సిన లక్షణాలు అవగాహన, సమానత్వం, ధైర్యం, క్రమశిక్షణా, ఆలోచనా సరళి. ఇంకా ఎదుటి వ్యక్తి సామర్థ్యాలను, బలమైన అంశాలను తెలుసుకోగలిగే వ్యూహాత్మకత ఉండాలి. జీవితంలో వివిధ అవసరాలను సమానంగా కలిగి ఉండాలి. క్రమశిక్షణ కూడా జీవితంలో అవసరమైన లక్షణం. వాటిని క్రమపద్దతిలో అనురించడంతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. సరైన ఆలోచనా సరళి కూడా జీవితాన్ని మంచి మార్గంలో నడిపిస్తుంది.ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్ మాట్లాడుతూ తనను ఈ గౌరవం దక్కినందుకు గర్వపడుతున్నాను, దీనిని తన సంస్థకు అంకితం చేస్తున్నాను. సాయుధ దళాలకు భాగస్వామిని అయ్యే అవకాశం లేకపోయినా, తనకు ఈ రంగంపై ఆసక్తి ఉంది. ఈ అవార్డు ఇచ్చిన ప్రోత్సాహం భవిష్యత్తులోను తన సేవలను కొనసాగిస్తాను. ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్ ఎస్ఆర్ఎంఎస్టీకి ఐదవ వైస్ చాన్స్‌లర్ దాదాపు 35సంవత్సరాలుగా సంస్థలకు సేవలందిస్తున్నారు. డాక్టర్ సీ.ముత్తమిళ్ చెల్వన్ ఎస్ఆర్ఎంలో పిజిక్స్ విభాగంలో లెక్చరర్‌గా చేరారు. ఆయన తన సామర్థ్యాలతో అంచెలంచెలుగా ఎదిగారు. ఎస్ఆర్ఎంఎస్టీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.పొన్నుస్వామి, ప్రొ వైస్ చాన్సలర్ ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీ హాస్పిటల్ అండ్ రీసెర్చి లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ ఎ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు కట్టేటోళ్లు కావాలా.. కూలగొట్టేటోళ్లు కావాలా

మెదక్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): తెలంగాణ సుభిక్షం కోసం సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రాజెక్టులను కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల వద్ద కొండ పోచమ్మ సాగర్ కాలువ వద్ద ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం నిజాంపేట మండలం నార్లాపూర్ హైదర్ చెరువుకు కాళేశ్వరం జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ సంపద పెంచిండు. పేదలకు పంచిండు. ప్రాజెక్టులు కట్టిండు. రైతులకు నీళ్లు ఇచ్చిండు' అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ఒకడు కూలగొడుతా అంటున్నాడు. మరొకడు పేల్చేస్తా అంటున్నాడు. 'కూల్చేవాడు కావాలా. ప్రాజెక్టులు నిర్మించి రైతుల పంట పొలాల్లోకి నీళ్లు ఇచ్చే సీఎం కేసీఆర్ కావాలా' రైతులు ఆలోచించాలని కోరారు. ఝుతా మాటాల కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మవద్దని అన్నారు. సీఎం కేసీఆర్ రైతన్న బాగుండాలన్న ఉద్దేశంతో 24 గంటల కరెంటు ఇస్తూ రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకోవాలని సూచించారు.

**కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోతే గోదావరి జలాలు వచ్చునా..!**

గోదావరి జలాలు మెతుకు సీమకు వస్తాయని చరిత్రలో ఏరోజైనా కలలు కన్నామా అని అన్నారు. సీఎం కేసీఆర్ గోదావరి నీళ్లు తెస్తానంటే మేము బతికుండంగా చూస్తామా. నీళ్లు వస్తాయా. అని ఎద్దేవా చేసిన కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. మేడిగడ్డ దగ్గర ఉన్న గోదావరిని వందల కిలోమీటర్లు దూరం తీసుకొచ్చి 20 తాటిచెట్ల ఎత్తుకు ఎత్తి చేగుంట మండలంలో గోదావరి జలాలు పారించడమంటే ఎంతో గొప్ప విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 60 ఏళ్ల కాంగ్రెస్, టీడీపీల పాలనలో తాగునీటి కోసం మహిళలు బిందెలతో రోడ్లపైకి వచ్చి నీళ్లు తెచ్చుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ప్రారంభించి ఇంటింటికీ నల్లాను ఏర్పాటు చేసి తాగునీటిని అందించారని, పొలం వాకిట్లోకి గోదావరి జలాలను తెచ్చారని గుర్తు చేశారు.

కొందరూ సోషల్ మీడియాలో చేస్తున్న గ్లోబల్ ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కళ్ల ముందు కనబడుతున్న గోదావరి జలాలను చూడాలని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేటర్లకు పెట్టే ప్రయత్నం చేస్తుందని మంత్రి హరీశ్రావు విరుచుకుపడ్డారు. సంపదను పెంచి పేదలకు పంచే నాయకుడు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని చెరువులు కూడా నింపే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. ఈ నీటితో ఎండాకాలంలో కూడా పుష్కలంగా నీళ్లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏం.. ఆడవాళ్లయితే మాట్లాడకూడదా? ప్రశ్నించకూడదా?

(మొదటిపేజీ తరువాయి)

అనుమతిని రద్దు చేసి షర్మిలను అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఒక మహిళను ఎలాంటి మాటలైనా అంటారా? అని ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను ఉద్దేశించి ఆమె ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యే వేల ఎకరాల భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన చేస్తున్న అవినీతిని ఒక మహిళ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్నారా? అని షర్మిల నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆగడాలంటూ వీడియో క్లిప్‌లను ఆమె ప్రదర్శించారు. ''మహబూబాబాద్‌లో 2014లో ప్రభుత్వ భూములు 2,170 ఎకరాలుంటే ఈరోజుకి 2,100 ఎకరాలను కబ్జా చేశారు. ఈ నియోజకవర్గంలో అసలు ప్రభుత్వ భూములే లేవట. చెరువులు, గిరిజన భూములు కబ్జా చేశారని కొంతమంది చెబుతున్నారు. మా దగ్గరికి ఎన్నో ఫిర్యాదులు వస్తే వాటన్నింటికి ఆధారాలు జతపరిచి చెప్పాం. ఎమ్మెల్యే చేస్తున్న కబ్జాల విషయం తెలియని వారు ఆ నియోజకవర్గంలోనే లేరు. మహబూబాబాద్ జర్నలిస్టులకు ప్లాట్లు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేశారు. శంకర్‌నాయక్ అవినీతిపరుడు కాబట్టే ఆయన గురించి మాట్లాడాం.. నాపై చేసిన కామెంట్లకూ బదులిచ్చాం. రాజశేఖర్ రెడ్డి రాజ్యం దొంగలరాజ్యం అని.. వలసదారులు వచ్చి పార్టీలు పెడుతున్నారని శంకర్ నాయక్ అన్నారు. నన్ను పరుషపదజాలంతో సంబోధించారు. ఒక మహిళను పట్టుకొని అవి ఎమ్మెల్యే మాట్లాడాల్సిన మాటలేనా? అలా ఎందుకన్నారని మేం ప్రశ్నిస్తే తప్పా? ఒక మహిళను ఉద్దేశించి నోటికేది వస్తే అది అంటారా? మేం ఊరుకోవాలా?'' అని షర్మిల నిలదీశారు. ''ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆడవాళ్లు అయ్యి ఉండి మాట్లాడుతున్నారంటున్నారు. ఏం.. ఆడవాళ్లయితే మాట్లాడకూడదా? ప్రశ్నించకూడదా? ఇన్నేళ్లు అక్రమాలు, కబ్జాలు యథేచ్ఛగా చేసుకున్నారు. నా ఎస్కార్ట్ వాహనం, అంబులెన్స్‌లపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశారు'' అని షర్మిల ఆరోపించారు.

## డిస్క్వాలిఫై చేస్తున్నారు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): అంబర్‌పేట పోలీస్ గ్రౌండ్స్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. హైకోర్టు ఆదేశాల మేరకు రీ మెజర్‌మెంట్స్ కోసం అభ్యర్థులను అంబర్‌పేట గ్రౌండ్‌కు సెలక్షన్ కమిటీ పిలిపించింది. గతంలో వచ్చిన ఎత్తు కంటే రీ మెజర్మెంట్స్‌లో తక్కువ వచ్చిందంటూ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. డిజిటల్ మీటర్ ద్వారా తమ ఎత్తును తక్కువ చేసి చూపించి డిస్క్వాలిఫై చేస్తున్నారని ఆరోపించారు. మ్యాన్యువల్‌గా ఎత్తు చెక్ చేయాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సెలక్షన్ కమిటీ పట్టించుకోవడం లేదని, తమకు మెయిన్స్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇంకోసారి ఇలా చేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో చైనా దౌత్యవేత్త వాంగ్ యీతో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సమావేశమయ్యారు. తమ సార్వభౌమత్వానికి ముప్పు కలిగించే చర్యలను అమెరికా సహించబోదని స్పష్టం చేశారు. ''అమెరికా గగనతలంలో నిఘా బెలూన్ల ద్వారా దేశ సార్వభౌమాధికారానికి వాటిల్లిన ముప్పుపై, అంతర్జాతీయ చట్టానికి విరుద్ధంగా చైనా వ్యవహరించడంపై వాంగ్ యీతో బ్లింకెన్ మాట్లాడారు. ఆలాంటి బాధ్యతారాహిత్య చర్య మరోసారి జరగకూడదని హెచ్చరించారు'' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ వెల్లడించారు. అమెరికా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే ఎలాంటి చర్యలను సహించబోమని బ్లింకెన్ స్పష్టం చేశారని తెలిపారు. ఉక్రెయిన్ పై సైనిక చర్య కొనసాగిస్తున్న రష్యాకు సహకారం అందిస్తే ఎదురయ్యే చిక్కులు, పరిణామాల గురించి వార్నింగ్ ఇచ్చినట్లు చెప్పారు. దాదాపు గంట పాటు చర్చలు జరిగినట్లు వివరించారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం..

(మొదటిపేజీ తరువాయి)

వరకు ప్రకంపనలు వచ్చాయి. అరుణాచల్ ప్రదేశ్ పశ్చిమ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం 12.12 గంటలకు 3.8 తీవ్రతతో భూకంపం నమోదు అయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూటాన్ సరిహద్దుల్లోని పశ్చిమ కమెంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉంది. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టాలు నమోదు కాలేదు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ పర్వతాలు అధికంగా భూకంపాలు సంభవించే జోన్ లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో తరుచుగా భూకంపాలు వస్తుంటాయి. ఇదిలా ఉంటే ఏదో ఓ రోజు హిమాలయ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రాంతంలో భూగర్భంలో టెక్టానిక్ ప్లేట్ యాక్టివిటీ పెరుగుతోంది. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్ ప్రతీ ఏడాది ఉత్తరం వైపుగా కదులుతూ.. ఆసియా టెక్టానిక్ ప్లేట్ ను నెట్టుతోంది. ఈ పరిణామం ఏదో సందర్భంలో భారీ భూకంపానికి దారి తీసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## భారత్‌లో ఏడాదికి 15వేల అవయవ మార్పిడిలు..!

(మొదటిపేజీ తరువాయి)

మార్పిడిలు జరిగాయి. ఈ స్థాయిలో జరగడం ఇదే తొలిసారి. ఇంతకుముందుతో పోలిస్తే అవయవ మార్పిడి కేసుల సంఖ్యలో 27శాతం పెరుగుదల కనిపించింది' అని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన నోటో సైంటిఫిక్ డైలాగ్-2023 కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వీటికోసం కేంద్ర, రాష్ట్ర, ప్రాంతీయ స్థాయిలోనూ ప్రత్యేక విభాగాలు ఉన్నాయని చెప్పారు. భారత్‌లో వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన జీవన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ పేర్కొన్నారు. ఇటువంటి తరుణంలో కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థ, అవగాహన వ్యూహాలు ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. వీటిపై ప్రజల్లో ఎంతో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 640 మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నప్పటికీ.. అవయవ మార్పిడి సర్జరీ చేసే సదుపాయం కొన్నింటిలోనే ఉందని, వీటిని మరింత పెంచాలన్నారు.

## విచిత్ర ఆకారంలో గ్రహశకలం..

(మొదటిపేజీ తరువాయి)

మాదిరిగా ఉంది. దీని పొడవు 1600 అడుగులు కాగా.. వెడల్పు 500 అడుగులు ఉన్నట్లు, ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పోలుస్తున్నారు శాస్త్రవేత్తలు. ఈ గ్రహ శకలం '2011 ఏజీ5' ఇటీవల ఫిబ్రవరి 3న భూమికి 1.1 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లింది. 2011లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నప్పటికీ దీనికి సంబంధించి ఖచ్చితమైన కొలతలు, దాని ఉపరితలం వంటి వివరాలు తెలియలేదు. అయితే ప్రస్తుతం కాలిఫోర్నియాలోని బార్‌స్టో సమీపంలోని డీప్ స్పేస్ నెట్వర్క్ వద్ద ఉన్న అత్యంత శక్తివంతమైన 70 మీటర్ల వెడ్పన గోల్డ్‌స్టోన్ సోలార్ సిస్టమ్ రాడార్ యాంటెన్నా డిష్ ఈ పొడవైన గ్రహశకలం కొలతలను వెల్లడించింది. ఇప్పటివరకు ప్లానెటరీ రాడార్ పరిశీలించిన, భూమికి సమీపంలో ఉన్న 1040 ఖగోళ వస్తువుల్లో ఈ 2011 ఏజీ5నే అత్యంత పొడవైనదిగా శాస్త్రవేత్తలు వెల్లడించారు. గ్రహశకలం 2011 ఏజీ5 ప్రతి 621 రోజులకు ఒకసారి సూర్యుని చుట్టూ తిరుగుతుంది. 2040లో మరోసారి భూమికి సమీపంలోకి వస్తుంది. ఆ సమయంలో కూడా భూమి నుంచి సురక్షిత దూరం 6,70,000 మైళ్ల దూరం నుంచి ప్రయాణిస్తుంది.

## పాకిస్థాన్ ఇప్పటికే దివాలా తీసింది..

(మొదటిపేజీ తరువాయి)

లేదా దివాలా అంచుకు చేరిందని మీరు వినే ఉంటారు. నిజానికి అది (దివాలా) ఎప్పుడో జరిగిపోయింది. మనమిప్పుడు ఓ దివాలా తీసిన దేశంలో ఉన్నాం'' అని కార్యక్రమానికి హాజరైనవారిని ఉద్దేశిస్తూ ఖవాజా ప్రసంగించారు. దీనికి పరిష్కారం దేశంలోనే ఉందని చెప్పారు. పాకిస్థాన్ సమస్యలకు 'అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)' వద్ద పరిష్కారం లేదని తెలిపారు. పాకిస్థాన్‌లో చట్టం, రాజ్యాంగాన్ని ఎవరూ అనుసరించడం లేదని ఖవాజా అన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితికి దేశ రాజకీయ నాయకులు, అధికార యంత్రాంగం, వ్యవస్థలే కారణమని తెలిపారు. తన జీవితంలో అత్యధిక సమయం ప్రతిపక్షంలోనే గడిపానని పేర్కొన్నారు. 32 ఏళ్లుగా రాజకీయాలు ఎలా భ్రష్టుపడుతున్నాయో ప్రత్యక్షంగా చూశానని వ్యాఖ్యానించారు. గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. రెండున్నరేళ్ల క్రితం పాకిస్థాన్‌కు ఉగ్రవాదులు వచ్చారన్నారు. అదే ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదానికి కారణమవుతోందని తెలిపారు. శుక్రవారం కరాచీలో పోలీసు కార్యాలయంపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిన విషయం తెలిసిందే. విదేశీ మారక నిల్వలు మూడు బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ నిధులు కేవలం 10- 15 రోజుల దేశ దిగుమతి అవసరాలకు మాత్రమే సరిపోతాయి.

## ఆ డీల్ విలువ రూ.2000 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

చేశారని.. అలాంటిది మా పార్టీని, చిహ్నాన్ని తీసుకోవడానికి ఎంత చెల్లించి ఉండాలో అంచనా వేయండి..? అంటూ ప్రశ్నించారు. శివసేన పార్టీ, ఎన్నికల గుర్తును సీఎం ఏక్ నాథ్ షిండే వర్గానికి కేటాయిస్తూ ఈసీ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. అయితే దీనిపై కేంద్ర హోంమంత్రి సత్యమేవ జయతే అంటూ వ్యాఖ్యానించారు. అమిత్ షా చెప్పే దాన్ని సీరియస్‌గా తీసుకోలేదని.. న్యాయం, సత్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తుల గురించి మనం ఏం చెప్పగలం? అంటూ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారనినేది సమయం వచ్చినప్పుడు చూపెడతాం అని.. ఇప్పుడే దీనిపై ఏం మాట్లాడం అని సంజయ్ రౌత్ అన్నారు. అయితే ఏక్ నాథ్ షిండే వర్గం ఈ విమర్శలను తోసిపుచింది.

## అదానీ కోసం బయ్యారం బలి..

(మొదటిపేజీ తరువాయి)

కారణాలను చూపుతూ ప్లాంట్ ఏర్పాటుకు నిరాకరిస్తున్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసేందుకు ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా గనుల నుంచి ఇనుప ఖనిజం సరఫరా చేసేందుకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఎన్నిసార్లు లేఖలు రాసినా కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. బయ్యారంలో అసలు ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడం లాభదాయకం కాదని కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి పలుమార్లు తెలియజేసింది. తాజాగా బైలదిల్లా గనులను అదానీ గ్రూపునకు కేంద్రం అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ అధికారులు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఇంతకాలం తెలంగాణ ప్రభుత్వానికి నిరాకరించిన కేంద్ర ప్రభుత్వం.. అదానీని కట్టబెట్టేందుకే ఇలా చేసిందని గులాబీ నేతలు విమర్శించడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి పలు వీడియోలు, వార్తాకథనాలను ట్వీట్ చేశారు.

**ముంద్రా దగ్గరా?**

గుజరాత్‌లోని ముంద్రా ఓడరేవు ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుండి దాదాపు 1,800 కి.మీ. ఖమ్మంలోని బయ్యారం నుండి బైలదిల్లా 180 కి.మీ. పొరుగున ఉన్న బయ్యారంలో ఖనిజాన్ని ఇవ్వడానికి నిరాకరించిన ప్రధాని మోదీ.. ఆ ఖనిజాన్ని ఎక్కడో సొంత రాష్ట్రంలోనే ఉన్న ముంద్రాకు తరలించేందుకు అనుమతించడం గమనార్హం. ఏపీలోని విశాఖపట్నంలోని ఉక్కు కర్మాగారానికి కూడా బైలాడిల్లా నుంచి ఖనిజం వస్తుంది. బైలదిల్లా విశాఖపట్నం నుండి 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. బయ్యారంలో నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ కొంత ఖనిజం ఉంది, కానీ విశాఖకు సొంత గనులు లేవు. అలాంటి విశాఖలో ప్లాంటు పెట్టగాలేంది.. బయ్యారంలో ఎందుకు పెట్టకూడదని తెలంగాణ ప్రభుత్వం గతంలోనే కేంద్రాన్ని ప్రశ్నించిం. అయితే కేంద్రం మొండి వైఖరికి అసలు కారణం ఇదేనని తెలంగాణవాదులు పేర్కొంటున్నారు.

## బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి..

(మొదటిపేజీ తరువాయి)

గడుస్తున్నా ఇప్పటి వరకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేకపోవడం అత్యంతదారుణమన్నారు. మంత్రిత్వ శాఖ లేకపోవడంతో బీసీలు విద్యా, ఆర్థిక రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నామని కోరారు. అదీగాక ఇప్పటికే కేంద్రం బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 27శాతాన్ని కేటాయిస్తున్నాయని, నేషనల్ బీసీ కమిషన్తోపాటు, కార్పొరేషన్, ప్రత్యేక పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఏర్పాటైందని గుర్తుచేశారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు కూడా చారిత్రక అవసరమన్నారు. సంక్షేమ పథకాల అమలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లు, పోస్ట్, ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ల అమలులో అనేక న్యాయసంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. ఎస్సీల రిజర్వేషన్ 15శాతం, గిరిజనులకు 7శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నా ప్రత్యేక మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేశారని, కానీ 27శాతం రిజర్వేషన్ను పొందుతున్న బీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేశాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా బీసీలకు జాతీయస్థాయిలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా ప్రధాని మోదీ వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శివాజీ స్ఫూర్తితో పోరాడదాం..

(మొదటిపేజీ తరువాయి)

వాతావారణం కన్పిస్తోందని, భగ్నం చేసేందుకు టీఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ గుంట నక్కలన్నీ ఒక్కటై కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. బీజేపీ సింహం ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. రామరాజ్యాన్ని స్థాపించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదని ఆయన వెల్లడించారు. 12 శాతం ఓట్లున్న పార్టీకి 7 సీట్లు వస్తే.. 80 శాతం ఓట్లున్న మనకు ఎన్ని సీట్లు రావాలె? అని ఆయన అన్నారు. పాతబస్తీ మనదే తెలంగాణ మనదే అని ఆయన అన్నారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా కలశం, మామిడితోరణాలున్న పాత సచివాలయాన్ని కూల్చేసి డోమ్‌లను నిర్మిస్తారా? అని ఆయని ప్రశ్నించారు. ఓవైసీ కళ్లల్లో ఆనందం కోసం హిందుత్వాన్ని తాకట్టు పెడతారా? అని ఆయన మండిపడ్డారు. బరాబర్ సెక్రెటేరియట్ డోమ్‌లను కూల్చి వేస్తామని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మారుస్తామని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ మరో రాజా మాన్ సింగ్ అని, నిఖార్సైన హిందువునంటూ ఒవైసీకి సాగిలపడుతున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూముల అమ్మకం ద్వారా రూ.13 వేల కోట్లు సమీకరణ

(మొదటిపేజీ తరువాయి)

సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం వేలం ద్వారా విక్రయిస్తోంది. పోచారం, బండ్లగూడ ప్రాంతంలో రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల విక్రయానికి ప్రభుత్వం వేలం నిర్వహించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భూముల విక్రయం లక్ష్యం రూ.10,000 కోట్లకుగానూ రూ.6,900 కోట్లు రాబట్టింది. భూముల విక్రయం ద్వారా పన్నేతర ఆదాయాన్ని పెంచుకోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి దృష్టి సారించారు. పన్నేతర ఆదాయాన్ని పెంచేందుకు ఇటీవల జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, ఫైనాన్స్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ తదితర శాఖల అధికారులతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం నిర్వహించింది. జీఎస్టీ వసూళ్లు కాకుండా ఆస్తి రిజిస్ట్రేషన్ తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఈ ఏడాది జనవరి వరకు ప్రభుత్వానికి దాదాపు రూ.92,000 కోట్లు వచ్చాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, జిల్లా కలెక్టర్లు ఉపయోగించని ప్రభుత్వ భూములను గుర్తించారు, తద్వారా వాటిని విక్రయించవచ్చు. జీ-59 కింద మార్కెట్ విలువతో ప్రభుత్వ భూమి ఆక్రమణలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు సంబంధించి దాదాపు 14 వేల దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయి. తెలంగాణలో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి, కాబట్టి రైతుబంధు, రైతుబీమా మరియు ఇతర పథకాలపై ఖర్చు చేయడానికి నిధులు అవసరం.

## అంగరంగ వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవం నేత్ర శోభితంగా జరిగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు శ్రీశైల పురవీధులకు తరలివచ్చారు. శ్రీ స్వామి అమ్మవార్ల ఆలయ ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబు చేసి రథంపై అధిష్ఠించారు. జగద్గురు పీఠాధిపతి చెన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు చక్రపాణి రెడ్డి, ఈవో ఎస్. లవన్న స్వామి అమ్మవార్లకు గుమ్మడికాయలు, కొబ్బరికాయలను సమర్పించారు. భక్తజన శివనామస్మరణల నడుమ శ్రీగిరి పురవీధుల్లో ఆది దంపతులకు రమణీయంగా రథోత్సవం జరిగింది. రథోత్సవంలో కళాకారుల నృత్యాలు, కోలాటాలు, డమరుక నాదాలు, డోలు విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## హుజూర్‌నగర్ కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- హై కోర్టు న్యాయమూర్తి డా. సుధారాణి



హుజూర్‌నగర్,ఫిబ్రవరి19,మనంన్యూస్: హుజూర్‌నగర్‌కు జిల్లా అదనపు న్యాయస్థానం మంజూరు కాగా కోర్టు భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం సూర్యపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి ,హై కోర్టు న్యాయమూర్తి డా. సుధారాణి , పరిశీలించారు. పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికి అదనపు జిల్లా కోర్టు నిర్మాణం కోసం జరుగుతున్న ఏర్పాట్లను, నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుధారాణి మాట్లాడుతూ.... నిర్మాణ పనులు చాలా చక్కగా జరుగుతున్నాయని ప్రారంభోత్సవ తేదిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ఆదనపు కోర్టుకు కావాల్సిన సిబ్బందిని, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు అంశాలపై ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హమీ ఇచ్చారు. హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నందున ఆదనపు జూనియర్, సివిల్ కోర్టు ఏర్పాటు చేయడం అవసరమని ఈ విషయం కూడా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి కోర్టు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాలు హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని ఈ మండలాలకు సంబంధించిన కోర్టు కేసులు కోదాడకు కాకుండా హుజూర్‌నగర్ కోర్టు పరిధిలోనే ఉంచాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి హై కోర్టు న్యాయ మూర్తిని కోరారు. అనంతరం సబ్‌జైల్‌ను సందర్శించి ఖైదిలతో మాట్లాడి వారి సమస్యలు అడి గి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌతమ్ ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రామిరెడ్డి, జక్కుల నాగేశ్వర్‌రావు, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి, ఆర్డీవో వెంకారెడ్డి, ఏజిపి విజికె మూర్తి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, నారప్పరాజు శ్రీనివాస్‌రావు, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, అంజయ్య, యాదగిరి, ప్రవీణ్, రమణరెడ్డి, కృష్ణ, రవికుమార్, రేణుకదేవి, రమదేవి, ప్రదీప్తి, దీపిక, న్యాయవాధులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణం..



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మహదేవపూర్ గ్రామం లోని అక్కన్న మాదన్న ఆలయంలో ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్, దేవస్థాన కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షర్మిల వ్యాఖ్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ సీరియస్

- నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

అని బొడ్రాయి అమ్మవారికి

తిరుగు బోనం సమర్పించిన మంత్రి

- జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : ప్రజా ప్రస్థానం పాదయాత్ర సమయంలో షర్మిల నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమ ర్శలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలంటూ రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ హితవు పలికారు. మహబూబా బాద్ జిల్లా పర్యటనలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ కవితపై వైఎస్ఆర్ టి పి అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. గౌరవ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని, ఇక్కడ ఇతర నాయకుల పాలన అవసరం లేదని పేర్కొన్నారు. రాజన్న రాజ్యానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చి విమర్శలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని మంత్రి వివరించారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ఉద్యమ కారులపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఈ రోజు కోట్ల ఆస్తులకు యజమానులు అయ్యారు అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే అని గుర్తు చేశారు. అలాంటి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కి ఆ పార్టీ ద్వారా సంపాదించుకున్న వేలకోట్లతో వేరే పార్టీ పెట్టి ఊరేగుతుంది మీరంటూ విమర్శించారు. ఇప్పటికైనా పరిమితుల మేరకు పాదయాత్ర చేసుకోవాలని, అతిక్రమించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. ఆదివారం రోజు మహబూబాబాద్ పట్టణ బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన అనంతరం ఈరోజు బొడ్రాయి తల్లికి బోనం సమర్పించి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అమ్మవారి కటాక్షం ఉండాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీ రామ్ నాయక్ పాల్గొన్నారు.

# పదోన్నతి..... పరేషన్....!

-శిక్షణ పొంది నెలలు గడుస్తున్న తప్పని ఎదురు చూపులు

-రాష్ట్ర వ్యాప్తంగా 174 మంది నిరీక్షణ

-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 మందిది ఇదే పరిస్థితి

-ఎస్సైగా పదోన్నతి రాకుండానే ఉద్యోగ విరమణ చేస్తామేమోనని ఆశావాహుల ఆవేదన





సూర్యాపేట ఫిబ్రవరి 19 మనం ప్రతినిధిః పోలీస్ శాఖ లో ఎన్నో ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పదోన్నతులు రాక...... వాటి కొరకు పరేషాన్ అవుతున్నట్లు తెలుస్తుంది.... విషయంలోకి వెళితే... పోలీస్ శాఖలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సైగా పదోన్నతి ప్రభుత్వం కల్పించిన నేటికి నిర్వహిస్తు వస్తున్న ఖాకీలు సీనియారీటి ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 174 మంది ఎఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న వారికి సీనియారీటి ప్రాదిపది కన ఎస్సైగా పదోన్నతులు ఆశాఖ కల్పిం చింది..... దీంతో సిబ్బంది భూజాల మీదకు ఒక్క స్టార్ నుండి ఎస్సైకి 2 స్టార్‌లతో పదోన్నతిని పొందుతున్నామని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నేటికి బాధ్యతలు ఒప్ప చెప్పకపోవడం ప్రమోషన్‌లు పొందిన ఎఎస్సైలను ఆందోళనకు గురి అవుతున్నారు. ఏండ్ల తరబడి కానిస్టేబుల్ స్థాయి నుండి అంచె లుచెలుగా ప్రమోషన్‌లు పొంది విధులు వారికి ఆశభంగమే కలుగుతుంది.... తెలంగాణ పోలీస్ రాజ ధాని హైదారాబాద్‌లో కూడా సీనియారీటిపై ఎఎస్సై నుండి ఎస్సై శిక్షణ తరగతులను పూర్తి చేసి నేటికి 22 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు శిక్షణ తీసుకున్న సిబ్బం దికి ఎస్సైగా పదోన్నతి కల్పించకపోవడం శోచనీ యం. ఇంకా గత 22 మాసాలు గడుస్తున్న ఎఎస్సై లుగానే వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తుండటం గమనార్హం.... మరికొంతమంది తాము ఎస్సైగా బాధ్యతలు స్వీకరించకుండానే పదవి విరమణ పొందుతామేమోనని ఆందోళన చెందుతున్నారు. ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తు పదవి విరమణ చివరి రోజుల్లో తమ ఆకాంక్ష తీరేదెప్పుడోనని పదోన్నతి పొందిన ఎఎస్సైలు ప్రభుత్వం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అంతేకాకుండా సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎస్సై ప్రమోష న్‌తో గతంతో కంటే రెండు ఇంక్రిమెట్లు పెరుగను న్నాయి. దీంతో పాటు స్టేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తామని గర్వంగా చెప్పుకుంటున్నారు. అంతేకాక పెంక్షన్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని శిక్షణ పొందిన ఎఎస్సైలు కొంత మంది బహిరంగంగానే తమ మనసులోని మాటని చెబుతున్నారు. ఇప్పటికైనప్రభుత్వం, తమ శాఖ ఉన్నతస్థాయి అధికారులు తమను గుర్తించి శిక్షణ పొందిన సిబ్బంది త్వరితగతిన ఎస్సైలుగా పదోన్నతి కల్పించాలని వేడుకుంటున్నారు.

**ఉమ్మడి జిల్లాలో 15 మంది ఎదురు చూపు**

రాష్ట్ర వ్యాప్తంగా 2021 లో ఎఎస్సైలు ఎస్సైలుగా పదోన్నతి కల్పించేందుకు ప్రభుత్వం ఎఎస్సైలకు తెలంగాణ పోలీస్ అకాడమీ ద్వారా శిక్షణ ఇవ్వడం విషయంతెలిసిందే....అయితే రాష్ట్ర వ్యాప్తంగా 174 మంది ఉన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికి ఎఎస్సైగా విధులు నిర్వహిస్తున్న 15 మంది ఎస్సైగా పదోన్నతి కోసం పరేషాన్ అవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేదుకు ఇప్పటికైన అటు ప్రభుత్వం, ఇటు పోలీస్ శాఖ ఉన్నత అధికారులు సహృదయంతో స్పందించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

# వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

- కల్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సైదిరెడ్డి





హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు,ఫిబ్రవరి19,మనంన న్యూస్ః నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ శ్రీ పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం, మేళ్లచెర్వులో శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయం,బూరుగడ్డ గ్రామంలో శ్రీ న ల్లక ట్ట సంతాన కామేశ్వరీ శంభులింగేశ్వరస్వామి దేవాలయాలు భక్తులతో శనివారం కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు చేరుకుని ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. మేళ్లచెర్వు శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి దేవాలయంలో అర్ధరాత్రి జరిగిన స్వామివారి కల్యాణమహోత్సవంతో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి– పద్మావతి దంపతులు , ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి– రజిత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్,ఎమ్మెల్యే సైదిరెడ్డిలకు పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన భారీ ప్రభను ఎంపీ ఉత్తమ్ , టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభను ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్, ఎమ్మెల్యే సైదిరెడ్డిలు మాట్లాడుతూ .... పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమని, ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జాతరను వైభవంగా నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగాకుండా ఏర్పాట్లు చేయడం పట్ల కమిటీ సభ్యులను, నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఉత్సవ నిర్వహణ అధ్యక్షులు వ్రా వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పి. శంకర్‌రెడ్డి, ప్రధానర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనంజయశర్మ ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఎద్దుపందెలు ప్రారంభం.... మేళ్ళచెర్వు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి ఎద్దుల పందెలను ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎద్దుల పందెలను ప్రారంభించారు. రంగురంగుల విద్యుత్ ప్రభల ఏర్పాటు.... ఆలయ ప్రాంగణంలో పార్టీల వారిగా పోటపోటీగా రంగురంగుల విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి రికార్డింగ్ డ్యాన్స్‌లను, సాంస్కృతి కార్యక్రమాలను చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక దర్శనాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 7,00600ల ఆదాయం.... మేళ్ళచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో కల్యాణమహోత్సవం సందర్భంగా మొదటి రోజు ప్రత్యేక దర్శనం రూ. 500ల టికెట్ల ద్వారా రూ. 11,500లు, 300 రూపాయల టికెట్ల ద్వారా 1.50,900ల రూపాయలు, 100రూపాయల టికెట్ ద్వారారూ.3,78,300ల రూపాయలు, హరతి ద్వారా రూ. 1,35,280లు, కల్యాణ టికెట్ల ద్వారా రూ. 24వేలు, తలనీలాల ద్వారా రూ. 100లు, మొత్తం ఆదాయం రూ. 7,00600ల ఆదా యం సమకూరినట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.

## విజ్ఞాన వేదికగా సేవాలాల్ మహరాజ్ కేంద్రం

- తండాలను పంచాయతీలుగా చేసి మాట నిలబెట్టుకున్న కేసిఆర్

- గిరిజనుల చేతిలో 19 లక్షల ఎకరాల భూమి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి, ఫిబ్రవరి 19, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంతోనే గిరిజనుల అభివృద్ధి వారి జీవన విధానంలో మార్పు సాధ్యమయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తిలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలలో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గిరిజనుల సమావేశాలు, సామూహిక కార్యక్రమాల కోసం ఆత్మగౌరవ సేవాలాల్ మహరాజ్ భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వ చర్యలతో ప్రతి ఎకరాకు సాగునీరు తెలంగాణ వ్యాపితంగా భూగర్భజలాలు పెరిగాయి. వనపర్తికి సాగునీటి రాకతో పెరిగిన వ్యవసాయ ఉత్పత్తులు మెరుగైనాయి.రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతుల చేతుల్లో 92.5 శాతం భూమి గిరిజనుల చేతిలో 19 లక్షల ఎకరాల భూమి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చారు. తండాలను పంచాయతీలుగా మార్చడంతో మన తండాలో మన రాజ్యం కల సాకారమైంది.ప్రతి తండాకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ప్రతి తండాకు బీటీ రహదారులు నిర్మాణమవుతున్నాయరన్నారు.

## పార్కులో ఆడుకునే వస్తువులు సరిగా లేకపోవడంతో

తెగిన బాలుడి వేలు



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామాల మధ్య వేలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి(పెద్దమ్మ గుడి) దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఉన్న చిన్నపిల్లలు ఆడుకునే పార్కు లో ఆడుకునే వస్తువులు సరిగా లేకపోవడంతో కార్తీక్ అనే చిన్న బాబుకి వేలు తెగిపోయింది, వాటిని సరిచేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చడాలని భక్తులు కోరుతున్నారు.



## మండల బీఆర్ఎస్ పార్టీలో గ్రూపుల లొల్లి

- పార్టీ మండల అధ్యక్షుడి వైఖరిపై కార్యకర్తల్లో అసంతృప్తి

- పొంగులేటి వైపు చూస్తున్న అసమ్మతి కార్యకర్తలు



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : చంద్రుగొండ మండల బీఆర్ఎస్ పార్టీలో గ్రూపులొల్లితో కార్యకర్తల్లో అసంతృప్తి సెగలు రగులుతున్నాయి. పార్టీ మండల అధ్యక్షుడు ఒంటెద్దు పోకడ పోతున్నారని కార్యకర్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గతంలో అధ్యక్షుడితో టీడీపీలో పని చేసిన వారికి ప్రాధ్యాన్యత ఇస్తూ బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ప్రజాప్రతినిధులు, పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు వేరు వేరుగా కేక్ లు కట్ చేశారు. ప్రధానంగా ఇటీవల మండలానికి మంజూరైన సీసీ రోడ్లు, దళితబంధు పథకాల పంపకాలలో అధ్యక్షుడు ఏకపక్షంగా వ్యవహరించి సీనియర్ లీడర్లకు, పలువురు ప్రజాప్రతినిధులకు సమా చారం ఇవ్వలేదనే కారణంతో ఆయన వైఖరిని తప్పుపట్టి గ్రూపుల బలోపేతానికి దారి తీసింది. ఇటీవల పార్టీ మండల కమిటీ పంచాయితీ ఎమ్మెల్యే దృష్టికి పలువురు కార్యకర్తలు తీసుకెళ్ళారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఇరువర్గీయులను పిలిచి మాట్లాడినట్లు కార్యకర్తలు తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలోనే ఇరువర్గీయులు బాహాబాహీగా వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఈ పంచాయితీ ఎమ్మెల్యేకి తలనొప్పిగా మారింది. ఆ సమయంలోనే అభివృద్ధి కార్యక్రమాల మంజూరులో తుది నిర్ణయం తీసుకునేందుకు అడహక్ కమిటీ వేసినట్లు కార్యకర్తలు బహిరంగంగా అంటున్నారు. ఇటీవల మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ పార్వతి మండలానికి మంజూరైన సీసీ రోడ్లు, దళితబంధు పథకాల సమాచారం ఇవ్వలేదని అధికారుల సాక్షిగా ఎంపీటీసీ హోదాలో డయాస్ పై కూర్చున్న పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు (బాబు) ని నేరుగా నిలదీసిన సంఘటనలు ఉన్నాయి. ఆ కారణంతోనే వైస్ ఎంపీపీ, సొసైటీ చైర్మన్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, జిల్లా రైతు బంధు సమితి కన్వినర్, పార్టీ మాజీ అధ్యక్షుడు, 14 పంచాయితీలోని బీఆర్ ఎస్ అసమ్మతి కార్యకర్తలతో పార్టీకి దూరంగా ఉంటున్నట్లు ఎంపీపీ పార్వతి తెలిపారు. మండలంలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని అసమ్మతి కార్యకర్తలు, సీనియర్ నేతలు పొంగులేటి నాయకత్వంలో పని చేసేందుకు ప్రత్యేక సమావేశం పెట్టి తీర్మానం చేశారు. పార్టీ మండల నాయకత్వం మార్పు చేస్తేనే మండలంలో పార్టీకి పుటగతులు ఉంటాయని పలువురు కార్యకర్తలు అభిప్రాయ పడ్తున్నారు.

## రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా పేరు తెచ్చుకున్నాం

- ఇల్లందు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియ, విలేకరుల సమావేశం.

- సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మరో ఎనిమిది మంది కౌన్సిలర్లు.

- ఇల్లందు మున్సిపల్ పాలకవర్గ విభేదాలలో కొన్ని వర్గ పోరుకు ఆజ్యం పోస్తున్న అంతర్ గత శక్తులు




ఇల్లందు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ. గత సంవత్సర కాలంగా మున్సిపల్ పాలకవర్గంలో ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ ధమ్మలపాటి వెంకటేశ్వరరావు పై కొందరు మహిళా కౌన్సిలర్ల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి దీనిపై ఎమ్మెల్యేగా చొరవ తీసుకొని మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నా ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నేటి వరకు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా పేరు తెచ్చుకున్నామని రెండుసార్లు రాష్ట్రస్థాయి అవార్డ్స్ గెలుచుకోవడం జరిగింది ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో 18 స్థానాన్ని గెలుచుకోవడం జరిగిందని ఈ శుభ సమయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానానికి పాల్పడడం జరిగిందని వారు తెలిపారు. ఇదంతా ఇల్లందు మున్సిపల్ పాలకవర్గంలో పట్టు కోసం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అవిశ్వాస నోటీసు మీద సంతకం పెట్టమని ఒక కౌన్సిలర్ తో ఫోన్లో మాట్లాడారు.పట్టణంలోనే కాకుండా మండలంలోనూ బిఆర్ఎస్ నాయకులను కొందరు ప్రలోభాలకు గురిచేస్తున్నారు. అజ్ఞాతంలో ఉన్న 12 మంది కౌన్సిలర్లు ప్రజాక్షేత్రంలోకి రావాలని ఇద్దరు ముగ్గురు స్వార్థం కారణంగా మిగిలిన వారు వెళ్లారు... ఎమ్మెల్సీ తాతా మధు ఇల్లందు నియోజకవర్గంలో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు నుంచి ఉన్నారు వారిపై ఆరోపణలపై కండనమున్సిపల్ చైర్మన్ పీఠంపై కన్నేసిన ఒక వార్డ్ కౌన్సిలర్ భర్త అయిన సిండికేట్ గణేష్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు అజ్ఞాతంలో ఉన్నారు. ప్రలోభ పెట్టిన వారిపై చర్యలు ఉంటాయి.సమస్యను పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్తాం... పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు.ప్రలోభాలతోనే అజ్ఞాతంలో ఉన్నకౌన్సిలర్లు మాట్లాడుతున్నారు, అజ్ఞాతంలో ఉన్న కౌన్సిలర్లు ప్రజాక్షేత్రంలోకి రావడానికి వారం రోజులు వేచి చూస్తాం. అనంతరం అధిష్టానానికి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు కంప్లైంట్ చేస్తానని హెచ్చరించారు.నేను స్వయంగా కౌన్సిలర్ల తో మాట్లాడడానికి ప్రయత్నిస్తున్న వారి ఫోన్లు కూడా పనిచేయడం లేదు.నేను స్థానికంగా లేని సమయంలో సమావేశాలు అసెంబ్లీ సమావేశాల సమయాల్లోనే ఇల్లందు నియోజకవర్గంలో గందరగోళం సృష్టించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు ప్రలోభాలకు గురికాకుండా పార్టీ అభివృద్ధికి దోహదపడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ పులిగండ్ల మాధవరావు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్ ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# వీడిన హత్య మిస్టరీ



మహాముత్తారం, ఫిబ్రవరి 19.(మనం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట లంబాడితండకు చెందిన బోధ ధర్మయ్య జనవరి 17న చెట్టుకు వేలాడుతూ చనిపోయి కనిపించిన విషయం తెలిసినదే.అయితే మొదట ఆత్మహత్య గా పోలీసులు కేసు నమోదు చేశారు.ధర్మయ్యది ఆత్మహత్య కాదని అతని మరణం పై అనుమానాలు వ్యక్తం చేస్తూ మృతుని తల్లి బోద జగ్గమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.విచారణ చేపట్టిన పోలీసులు ఆదివారం ఉదయం కొర్లకుంట గ్రామానికి చెందిన బెల్లంకొండ రాములు అతని మొదటి భార్య బెల్లంకొండ రాజేశ్వరి లను అదుపులోకి తీసుకొని విచారించగా అతని యొక్క తువాల్ తో తామే హత్య చేసి,ఆత్కూరు వెంకటి,పాండుల రాజు సహాయంతో చెట్టుకు ఉరి వేసుకున్నట్టు చిత్రీకరించామని నేరం అంగీకరించారు. నిందితుల నుండి తువాల, ఎడ్ల బండి,సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య కేసులో ఏ1 గా బెల్లంకొండ రాములు ఏ2 గా బెల్లంకొండ రాజేశ్వరి ఏ 3గా ఆత్కూరి వెంకటి, ఏ 4గా పాండుల రాజు లను గుర్తిస్తూ అరెస్ట్ చేసినట్లు కాటారం సీఐ రంజిత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహముత్తారం ఇంచార్జ్ ఎస్ఐ సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షుడిగా కొట్టె శ్రీశైలం



కాటారం,ఫిబ్రవరి 19.మనంన్యూస్: కాటారం ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షునిగా కొట్టే శ్రీశైలం ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో కొట్టే శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారం మహదేవపూర్ ,మహాముత్తారం, మల్హర్,పలిమెల మండలాలలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు వివేకానంద పాఠశాలలో సమావేశమై ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సువిద్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రేగటి రాజబాబు,కోశాధికారిగా వెంకటేశ్వర్లు, పాధ్యక్షునిగా సుభాష్,కే.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు నాగుల దేవేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శీల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

## సమాజానికి ఆదర్శం శివాజీ మహారాజ్



పరకాల రూరల్, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : సమాజానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ 393 వ జయంతి సందర్భంగా పరకాల విలీన గ్రామం రాజిపేట లో ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శమని, జాతి ఐక్యత కోసం పోరాడిన యోధుడు శివాజీ అని, దేశ యువత అంత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం రాజిపేట – సీతారాంపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేయబోయే శివాజీ జంక్షన్ పనులకు అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. రాజిపేట, సీతారాంపురం గ్రామాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆరే కులస్థులు పాల్గొన్నారు.

## హర హర మహాదేవ... శంభో శంకర



నల్లబెల్లి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శివలింగార్చన శనివారం రాత్రి మొదలు ఆదివారం తెల్లవారుజాము వరకు సకల అభిషేకాలు జరగడంతో పాటు లింగోద్భవ కాలం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కొండ కష్ణ స్వామి, దేవాలయ మూల విరాట్ దాత నీల శ్రీనివాస్ గుప్తా, నల్లబెల్లి గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, కొత్తపల్లి రామ నరసయ్య, వెలగందుల వీరయ్య గుప్త, కోటగిరి నారాయణ, గుండాల చంద్రమౌళి, సుదగాని ప్రమోద్ గౌడు, మురికి మనోహర్, గంగిశెట్టి నాగభూషణ్ తో పాటు మహిళా భక్తులు పాల్గొని జాగరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పురోహితులు కొండ కష్ణస్వామి ప్రసాద వితరణ చేపట్టారు.

## దశదిన ఖర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



రాయపర్తి, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు ఆదివారం రాయపర్తి మండలం లోని పెరికెడు గ్రామంలో ఎంపీటీసి బండి రాజబాబు, నానమ్మ బండి యాకమ్మా ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, మంత్రి పీఏ మార్గం సారంగం, ఎంపీటీసి ల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్నల రాజబాబు, ఎంపీటీసి లు బిల్లా సుభాష్ రెడ్డి, మునవత్ వెంకన్న, గాడిపెల్లి వెంకన్న, భూక్య క్రాంతి, గోవింద్ నాయక్, సుభాష్, కందికట్ల రాజయ్య, పిఏఎస్‌సి డైరెక్టర్ గబ్బేట యాకయ్య, సోమ్లా నాయక్, పార్టీ ముఖ్య నాయకులు దోకుడు దేవేందర్, బొమ్మెర వీరాస్వామి, అమ్మి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఎండి అంజాద్, వెంకట చారీ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్




బచ్చన్నపేట, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నాడని బీజేపీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బీజేపీ మండల పార్టి అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు అనే పేరుతో దళితులను గిరిజన బంధువు అనే పేరుతో గిరిజనులను, నిరుద్యోగ భతి పేరుతో నిరుద్యోగులను, ఉద్యోగాల పేరుతో చదువుకున్న విద్యార్థులను, గొర్రెల పేర్లతో గొల్ల కురుమలను, రుణమాఫీ ఉచిత ఎరువులు పేరుతో రైతులను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేర్లతో పేద ప్రజలను, అభివద్ధి పేరుతో పూర్తి తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఏకైక వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని అన్నారు. ఒకవైపు దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగి ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న తరుణంలో మరొకవైపు తెలంగాణలోని ప్రజలందరినీ మద్యానికి బానిస చేసి, మద్యం ద్వారా వచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లు పెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తూ ఓట్ల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. తెలంగాణలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యమై పోయిందన్నారు. వైద్య వ్యవస్థ మొత్తం పేదవాడి కందకుండా పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతు పండించే ప్రతి గింజను మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నది నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ అయితే ఫోటోలతో ఫ్లెక్సీలు వేసుకొని పాలాభిషేకాలు చేసి గొప్పలు చెప్పుకుంటున్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, పార్లమెంట్ కొ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంసాని బాలకష్ణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బిజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, దబ్బగుంటపల్లి సర్పంచ్ కర్నాకర్ రెడ్డి, కొడవటూర్ ఎంపిటిసి శైలజ రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఉమ్మెంతల మల్లారెడ్డి, ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు నీలం సిద్దులు, బూత్ అధ్యక్షుడు మ్యాకల రమేష్, శశిధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, క్రాంతి, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాజీ యుద్ధ నైపుణ్యం, పరిపాలన రాష్ట్రానికి ఆదర్శం : ఎమ్మెల్యే చల్లా



వరంగల్(సంగెం), ఫిబ్రవరి 19, మనం న్యూస్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ యుద్ధ నైపుణ్యం, పరిపాలన తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజవర్గం ఆశాలపల్లి గ్రామ జంక్షన్‌లో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పరిపాలన, యుద్ధ నైపుణ్యంలో అన్నింటా శివాజీ ఆదర్శమని కొనియాడారు మత సామర్యాన్ని చాటారు. ప్రజలే ప్రభువులుగా ఆయన పాలన సాగిందన్నారు. శివాజీ ఎన్నో యుద్ధాలు చేసినా హింసను ప్రోత్సహించలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడంలో శివాజీని స్ఫూర్తిగా తీసుకున్నారని తెలిపారు. అహింసా మార్గంలో 14 ఏండ్లు కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించి అద్భుత పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ధర్మారెడ్డి తెలిపారు. అభివద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలు ఇక్కడి పథకాలు అమలు చేయాలని అక్కడి ప్రభుత్వాన్ని అడుగుతున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రుణవిమోచన కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, అరే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేట్టుపల్లి శివాజీ, ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు, రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతును భయాందోళనకు గురి చేస్తున్న గ్రామ సర్పంచ్



నల్లబెల్లి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: నల్లబెల్లి మండలంలోని మామిండ్ల వీరయ్య పల్లి గ్రామపంచాయతీలో వైకుంఠధామం నిర్మాణం కోసం స్థలం లేనందున గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సూచన మేరకు భూమిని విక్రయిస్తే సర్పంచ్ డబ్బులు ఇవ్వడం లేదని కలెక్టర్ గారు న్యాయం చేయండి అంటూ రైతు గోనె లింగారెడ్డి వేడుకుంటున్నాడు.రైతు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం మామిండ్ల వీరయ్య పల్లి గ్రామానికి చెందిన గోనె లింగారెడ్డి కి శనిగరం శివారు లో సర్వే నెంబర్ 108 లో తనకు ఉండబడిన 5 గుంటల భూమిని మామిండ్ల వీరయ్య పల్లి సర్పంచ్ ఊరటి అమరేందర్ రెడ్డి,గ్రామ పెద్దల నిర్ణయం మేరకు గ్రామంలో వైకుంఠ ధామం ఏర్పాటు చేసేందుకు గ్రామానికి పక్కనే ఉన్న తన భూమిని గ్రామ పంచాయతీ పేరు మీద కొనుగోలు చేసి వైకుంఠ ధామం నిర్మించేందుకు పెద్ద మనుషుల సమక్షంలో 5 గుంటల భూమిని విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒక్క గుంట భూమికి గాను 80,000 రూపాలుగా నిర్ణయించుకున్నామని అన్నారు.5 గుంటల భూమికి మొత్తంగా 4 లక్షల రూపాయలకు గాను ముందుగా 50,000 వేల రూపాయలు ఇచ్చారు. మిగిలిన 3లక్షల 50,000 వేల రూపాయలను 15 రోజులకు 50,000 మరో నెల రోజులకు పూర్తి డబ్బులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.దానిలో 15 రోజులకు పంచాయతీ కార్యదర్శి 50,000 రూపాయాలను తనకు ఇచ్చాడని,మిగిలిన డబ్బులను నెల రోజులకు వెళ్లి అడుగగా తన దగ్గర ప్రస్తుతం లేవని,గ్రామ పంచాయతీ అభివద్ధి పనులకు ఖర్చు పెట్టిన డబ్బులు రాగానే ఇస్తానని ఇట్లా మూడు సంవత్సరాలు దాటిందని ,ఎన్ని సార్లు సర్పంచ్ నీ అడుగగా తన దగ్గర డబ్బులు లేవని ,ఉన్నా ఇచ్చేది లేదంటూ డబ్బులు అడిగిన గోనె లింగారెడ్డి పై సర్పంచ్ దురుసుగా ప్రవర్తించాడని అన్నారు.డబ్బులు ఇవ్వమని అడిగితే తనను బెదిరిస్తూ,భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని,తనపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేపిస్తానంటు బెదిరిస్తున్నాడని గోనె లింగారెడ్డి చెబుతూ తనకు రావాల్సిన 3 లక్షల రూపాయలను ఇప్పించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంటున్నారు.



## భారత జాతి గౌరవాన్ని నిలిపిన తొలి బహుజన చక్రవర్తి శివాజీ

కాజీపేట, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : తొలి బహుజన చక్రవర్తి,భరతమాత వీరపుత్రుడు,పౌర్షానికి,ప్రేరణకి,సాహసానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ చక్రవర్తిని మాజీ కూడా డైరెక్టర్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శివాజీ యువ ఫౌండేషన్ కన్వీనర్ శివ శంకర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కాలేజ్ తెలుగు శాఖాధిపతి, మాజీ కూడా డైరెక్టర్,గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజుగౌడ్ ముందుగా శివాజీకి పాలాభిషేకం చేసిన తర్వాత పూలమాతో నివాళులర్పించి, ఆయన మాట్లాడుతూ తల్లి జిజియాబాయ్ పెంపకంలో మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీర యోధుడు,పౌర్షానికి,సాహసానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తి శివాజీ అని, 16 సంవత్సరాల చిన్న వయసులో కత్తి పట్టిన శివాజీ ధైర్యసహసాలతో యుద్ధ నైపుణ్యంతో హిందూ సామ్రాజ్యాన్ని,మరాఠా రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన చక్రవర్తి శివాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్,లెక్చరర్ సుధాకర్,శివాజీ యువ ఫౌండేషన్ నాయకులు జీతేంద్ర,తెలంగాణ బహుజన విద్యార్థి పరిషత్ కళాశాల అధ్యక్షుడు వెంకట్,శివాజీ ఫౌండేషన్ నాయకుడు ఎస్కే సలీం పాషా, సుధాకర్, సాయి చరణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.44,065



నర్మెట్ట,. ఫిబ్రవరి 19, మనం న్యూస్ : మండల కేంద్రంలోని అతి పురాతన శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఉండి ఆదాయం 44,065/ (నలభై నాలుగు వేల అరవై ఐదు రూపాయలు) లు వచ్చినట్లు గంగం నరసింహారెడ్డి తెలిపారు లెక్కింపు కార్యక్రమంలో జంగిటి అంజయ్య, జోపర్తి ఉపేందర్, పాతూరి శేఖర్, ప్రజ్ఞాపురం శ్రీధర్, కొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## అభివద్ధి వైపే ప్రజా మద్దతు

**100 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు**



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధిలోని చిన్న గంటూరుపల్లి, పెగడపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 100 మందిపైగా నాయకులు, యువకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వడిచర్ల నవీన్ రెడ్డి, గాదె అమర్ రెడ్డి, ఆయాజ్, వంశీ, నాగరాజు, చందు తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు తెలంగాణలో జరుగుతున్న అభివద్ధి వైపు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చి వారి అభివద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు 435 మంది అర్హత సాధించిన అభ్యర్థులు



వరంగల్, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ నియామకాల్లో భాగంగా నాల్గవ రోజైనా ఆదివారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిధ్యాలయంలోని మైదానములో జరుగుతున్న దేహదారుద్య పరీక్షల్లో 1186 మంది అభ్యర్థులకు హల్ టికెట్లు జారీ చేయగా ఇందులో 925 మంది అభ్యర్థులు హాజర్ కాగా ఇందులో 435 మంది అభ్యర్థులు తుది పరీక్షకు అర్హత సాధించారు. ఈ దేహదారుద్య పరీక్షలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డిసిపి డి మురళీధర్, అదనపు డిసిపి లు సురేష్, సంజీవ్ తో పాటు ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, కమ్యూనికేషన్, ఐటీ, మెడికల్ విభాగంకు చెందిన అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: మండలంలోని లెంకాలపల్లికి చెందిన పెండ్యాల రాజయ్య చెట్టుకొమ్మ పైన పడి మతి చెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవ శాత్తు మరణించిన మతుడు బి.ఆర్.ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడు కాగా అతని కుటుంబానికి పార్టీ సభ్యత్వం ఉన్నందున ఎమ్మెల్యే వారి కుటుంబానికి 2,00,000 లక్షల భీమా ఇప్పిస్తానని అలాగే మతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, మాజీ సర్పంచ్ గన్నేబోయిన చేరాలు, యూత్ నాయకుడు రాజు, పప్పు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 19, మనం న్యూస్:శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నేడు మండలంలోని రేలకుంట గ్రామ ఆరె కులస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన 'ఛత్రపతి శివాజీ మహారాజ్' విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితం అన్ని కులాలకు, మతాలకు, ఆదర్శవంతమైనదన్నారు. భారతదేశంలో స్త్రీ, పురుషులని సంతలల్లో అమ్మడం, కొనడం చేసే రోజుల్లో బానిస వ్యాపారాన్ని నిషేధించిండు. స్త్రీల విషయంలో శివాజీ చాలా ఉన్నతమైన వైఖరి కలిగ ఉన్న వ్యక్తి అని అన్నారు.అనంతరం నియోజకవర్గంలో ఉన్న ఆరె కులస్తులందరికి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి, సర్పంచ్, పిఎసిఎస్ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

కాటారం, ఫిబ్రవరి 19, మనం న్యూస్:గిరిజనులు అత్యంత వైభవంగా పూజించే లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతిని కాటారంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని నియోజకర్గ ఎమ్మెల్యే,మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గోని సేవలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు సేవలను కొనియాడారు.సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు లంబాడీలు కృషి చేయాలనిఅన్నారు.నవతరం, యువతరం,లంబాడీల జాతి కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివని, సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం భూమి కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని శ్రీధర్ బాబు అన్నారు.ప్రతి ఒక్కరు శ్రమించి పనిచేసుకోవాలని



యువతరం చదువుపై దృష్టి సారించినపుడే ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని శ్రీధర్ బాబు అన్నారు.ఎస్టీ సామాజిక వర్గానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని,ప్రభుత్వాలు కల్పించిన అవకాశాలను వినియోగించుకుని యువతరం ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని ఆ దిశగా మనందరం ముందుకు వెళ్దామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిపీ పంతకాని సమ్మయ్య,మహాముత్తారం జెడ్పీటీసీ లింగమల్ల శారద దుర్గయ్య,మలహార్ జడ్పిటిసి ఐత కోమల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ రవిందర్ రావు, ఎంపీటీసీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,సర్పంచి అజ్మీర రఘురాం నాయక్,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు మల్లయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్,మాజీ సర్పంచి అజ్మీర రాధరాజునాయక్,యూత్ కాంగ్రెస్ నియోజకర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్,కాంగ్రెస్ నాయకులు గడ్డం కొమురయ్య యాదవ్,బానోత్ రాజునాయక్, రాజ్ యాదవ్,నవీన్,శ్రీధర్ యాదవ్,బంజారా నాయకులు ముక్లోత్ కిషన్ నాయక్,లావుడ్య రమేష్ నాయక్,బోజ్యా,ప్రతాప్,రాము, రైతు నాయకుడు గుడిపాటి రమేష్ రెడ్డి, రమేష్,జగన్, రాములునాయక్,దేవ్ నాయక్, సక్కురం రవీందర్, తులసిరాం నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కోడంగల్ ఫిబ్రవరి 19 మనం న్యూస్ కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోడంగల్, పర్సాపూర్, నాందార్ పూర్, రావులపల్లి, తుంకిమెట్ల, అంగడి రాయిచూరు,లతోపాటు అనేక గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో యువకులు అంబేడ్కర్ కూడలిలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ,బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ కూడలిలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ, శివాజీ పోరాట పటిమను, పాలనా దక్షతను కొనియాడారు. నేటి యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన జీవితం దేశ ప్రజలందరికీ ఆదర్శమన్నారు. భరత జాతి గర్వించదగ్గ గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో కవి రచయిత మాసని వెంకటయ్య (తెలుగు శ్రీ),నవీన్, సందీప్, శివకుమార్, ఒగ్గ



బీరప్ప, రాఘవేందర్, నర్సిములు,వినోద్, భగత్ సింగ్, రఘురాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

పర్సాపూర్ లో కోడంగల్ మండలం లోని పర్సాపూర్ ,రావులపల్లి గ్రామాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలు వేసి,కూడలిలో కాషాయ జెండాలతో శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజాద్ తోపాటు గ్రామ యువకులు పాల్గొన్నారు. తుంకిమెట్ల గ్రామంలో సాయంత్రం సమయంలో శివాజీ చిత్రపటాన్ని ట్రాక్టర్ లో పెట్టుకుని డిజె శబ్ధాలతో ఊరేగింపు కొనసాగించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల విశ్వహిందూ పరిషత్, హిందూవాహిని, భజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.



## జీవన్గిలో సునితమ్మ శివరాత్రి జాగరణ

బషీరాబాద్ ఫిబ్రవరి 19 మనం న్యూస్ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి ప్రతీ సంవత్సరం మాదిరి శనివారం రాత్రి శివరాత్రి జాగరణ చేశారు. బషీరాబాద్ మండలం జీవన్గీ మహాదేవలింగేశ్వర స్వామిని రాత్రి 2.30కి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం 5 గంటలకు అగ్నిగుండం ను వరుసగా మూడోసారి హ్యాట్రిక్ చైర్ పర్సన్ పేర్చిన కట్టెలకు పూజలు చేసి నిప్పు వెలిగించారు. ఆలయం దగ్గర జాగరణ చేసిన భక్తులకు సునితమ్మ చేతి సంచుల్లో పండ్లు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నీరజా బాల్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు మానిక్ రెడ్డి, మునిందర్ రెడ్డి శంకర్ రెడ్డి వీరారెడ్డ, శ్రీనివాస్ రెడ్డి, మల్లప్ప, నర్సిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

తాండూర్ ఫిబ్రవరి 19 మనం న్యూస్; వికారాబాద్ జిల్లా ఆదివారం రోజు తాండూర్ మండల కరణ్ కోటు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది జయంతి సందర్భంగా శివాజీ ప్రతిమకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాజీ మహారాజ్ నాడు వీరోచిత పోరాటం చేసి పేద ప్రజలకు అండగా నిలిచి సమ సమాజ నిర్మాణం చేయుటకు ఎంతో కృషి చేశారు. వారి జీవిత చరిత్రను నేటి యువత మననం చేసుకుని వారి ఆశలను నెరవేర్చే విధంగా సమాజం పట్ల అవగాహన పెంచుకొని వారి ఆశలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ అనిల్ రాజు శివప్రసాద్ అక్షయ్ సుధీర్ ఎల్లు సురేష్ అశోక్ శ్రీకాంత్ మోహన్ ప్రభాకర్ శివాజీ యువజన సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



వికారాబాద్ ఫిబ్రవరి 19 మనం న్యూస్: వికారాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీలో గల శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారిని ఆదివారం నాడు దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన, వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఎమ్మెల్యే గారితో పాటు కౌన్సిలర్ అనంతరెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరు క్షేమంగా ఉండాలి

వికారాబాద్ ఫిబ్రవరి 19 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామ సమీపంలో గల పరమేశ్వరుని గుట్టపై నిర్వహించిన పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వార్లను దర్శించుకొని, స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎస్కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

వికారాబాద్ ఫిబ్రవరి 19 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో మంగలి యశోద శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఆదే గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహులు రోడ్డు ప్రమాదంలో గాయలై చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఇట్టి విషయం తెలుసుకున్న ఎస్ కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి వారి ఇద్దరి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు చొప్పున రూ.10 వేలు పంపించగా పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కేఆర్ ట్రస్ట్ పంపిన నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి,మొగులయ్య, కిష్టయ్య,సంగయ్య,రాజు,సురేష్,అంజయ్య , సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22,,23 తేదీలలో 'ఏజీ ఇమ్మానియేల్ చర్చి వారోత్సవాలు

తాండూర్ ఫిబ్రవరి18 మనం న్యూస్. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కొనసాగుతున్న ఏ.జి ఇమ్మానుయేల్ ప్రార్థన మందిరం గ్రీన్ సిటీ లో19వ వార్షికోత్సవ ఆరాధనలు ఈనెల ఫిబ్రవరి 22 బుధవారం మరియు 23 గురువారం రెండు రోజున జరిగే మీటింగ్లకు సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో కొనసాగుతున్న సౌందర్య సీయోను వ్యవస్థాపకులు రెవ.డా. యం.యస్ పాల్ ప్రత్యేక ప్రసంగికులు రానున్నట్లు సంఘ కాపరి రెవరెండ్ టి లక్ష్మణ్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శివనామ స్మరణతో మార్మోగిన జీవన్గి

బషీరాబాద్ ఫిబ్రవరి 18 మనం న్యూస్ బషీరాబాద్ మండలం లో సుప్రసిద్ధమైన జీవన్గి శ్రీ మహా దేవ లింగేశ్వర మహాశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం పట్లోళ్ల సునీత వీరారెడ్డి ని కూర్చోబెట్టి అంగరంగ వైభవంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు భక్తుల సమక్షంలో పూజారుల చేత మరియు కర్ణాటక హాలకట్టిమునీంద్ర శివ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు భక్తుల కోలాహలం మధ్య డబ్బులతో స్వామివారి రథోత్సవం కు పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి. శ్రీ మునీంద్ర స్వామివారిని రథంలో కూర్చోబెట్టి ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువకులు అందరు కలిసి హర హర మహాదేవా అని రథోత్సవలాగి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. మరియు జాతరకు వచ్చిన వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసింది.





**నేడే కుస్తీ పోటీలు**

బషీరాబాద్ మండలంలో జీవన్గి మహాశివరాత్రి ఉత్సవాల్లో కుస్తీ పోటీలు ప్రత్యేకత ఉంటుంది. సోమవారం రోజు కాగ్నా నది లో కుస్తీ పోటీలు ఉంటాయి కాబట్టి వివిధ గ్రామాల నుండి ఇతర రాష్ట్రాల నుండి కుస్తీ పైల్వాన్ ముఖ్యంగా కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాలనుండి వివిధ గ్రామాల నుండి యువకులు పెద్ద ఎత్తున తరలి రావడం జరుగుతుంది కుస్తీ పోటీలు ఉదయం 8 గంటల సమయానికి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి


కోటపల్లి ఫిబ్రవరి 19 మనం న్యూస్; వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్నికల కోడ్ ఉండడం ద్వారా విగ్రహం ఆవిష్కరణ వాయిదా పడింది. మండల కేంద్రంలో జయంతి సందర్భంగా శివాజీ ప్రతిమకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాజీ మహారాజ్ నాడు వీరోచిత పోరాటం చేసి పేద ప్రజలకు అండగా నిలిచి సమ సమాజ నిర్మాణం చేయుటకు ఎంతో కృషి చేశారు. వారి జీవిత చరిత్రను నేటి యువత మననం చేసుకుని వారి ఆశలను నెరవేర్చే విధంగా సమాజం పట్ల అవగాహన పెంచుకొని వారి ఆశలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఎస్ఎంసి చైర్మన్ యాదగిరి, గ్రామ పెద్దలు సూరయ్య గౌడ్, కృష్ణ కుమార్, మోసిన్, రవి గౌడ్,




నిఖిల్, తమ్మలి శ్రీనివాస్,శేఖర్,సుశీల్ కుమార్, మంగలి నాగేష్,అనిల్ కుమార్, దినేష్ కుమార్, ఉప్పరి రమేష్,రవి కుమార్, బందప్ప, శివాజీ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్, కిషోర్, హరి, శివకుమార్, బ్రహ్మం, దిలీప్,గోపాల్, చిన్న, ఆదిల్, శ్రీనివాస్, సాయి గౌడ్, సురేష్ శివాజీ యువజన సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ

బషీరాబాద్ ఫిబ్రవరి 19మనం న్యూస్ బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ ( పి హెచ్ సి )ను ఆదివారం రోజు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి అకస్మాత్తుగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రి భరోసాగా ఉందని వస్తే ఈ విధంగా చేయడం ఏంటని రెండు రోజుల క్రితం పాముకాటుకు గురి అయిన ఒక బాలుడు చికిత్స చేయకుండా స్నేక్ బైట్ వీనం అందుబాటులో లేదని చెప్పి తాండూర్ కు పంపడం జరిగింది ఆ బాలుడు ఇప్పుడు వికారాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు పట్టించుకోని



ప్రభుత్వ ఆస్పటల్ సిబ్బందిని ప్రశ్నించడం జరిగింది మరియు దీనికి కారణమైన హాస్పిటల్స్ సిబ్బంది అయినా జగదీష్ ను సస్పెండ్ చేయాలని డిఎంహెచ్ఓ కు మాట్లాడడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వాసుపత్రికి వచ్చేవారు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు నిరుపేద కుటుంబల నుంచి వచ్చే వారే ఎక్కువ కాబట్టి చక్కటి వైద్యం అందించాలని సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్ గ్రామ యువకులు అనూస్ ప్రసాద్ రియాజ్ నర్సింలు నరేష్ ఇసాక్ ధనరాజ్ లక్ష్మీకాంత్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

### శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా శ్రీ రామ్ సేనా ఆధ్వర్యంలో భారీ శోభా యాత్ర



ఎల్బీనగర్ ఫిబ్రవరి 19(మనం న్యూస్) చంపాపెట్ చౌరస్తా నుండి. సరూర్ నగర్ కట్ట పై ఉన్న శివాజీ విగ్రహం వరకు సింగరేణి భారత్ భారీ శోభాయాత్ర నిర్వహించిరూ శివాజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న హిందూ వాహినీ చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ నవీన్ పటేల్, చంపాపేట్ డివిజన్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ యాదవ్,బోగోజు యాదగిరి చారి, చింతల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడిన మహా వీరుడు జీవాజి మహరాజ్ యువత శివజీమహారాజ్ అడుగు జాడల్లో నడుచుకుంటూ భారత దేశం కీర్తి ప్రతిష్టలు నిలబెట్టడానికి కృషిచేయాలి ధర్మం కోసం ప్రతి యువత పాటుపడాలి భారత దేశ సాంస్కృతిని కాపాడుతూ,పాచాత్య విష సమకృతిని తరిమికొట్టాలి

### అవినీతిపై ప్రశ్నిస్తే అరెస్టులా?



ఎల్బీనగర్ ఫిబ్రవరి 19(మనం న్యూస్)వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా 3800 కిలోమీటర్లు పూర్తిచేసుకుని మహబూ బాబాద్ పట్టణంలో అక్రమంగా అరెస్టు చేసి షర్మిల ని హైదరాబాద్ కు తరలించడం రాష్ట్ర ప్రభుత్వ నీతిమాలిన చర్య అని వైయస్సార్ తెలంగాణ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మామిడి రామచందర్ అన్నారు. ఏర్పాటుచేసిన సమావేశంలో మామిడి రామచంద్ర మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం తిరుగుతూ అవినీతిపైన ప్రశ్నిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల అరెస్టు అప్రజాస్వామికం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొడ శ్రావణ్,రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్,జితేందర్,మల్లేష్ పాల్గొన్నారు.


### ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు




ఎల్బీనగర్ ఫిబ్రవరి 19 (మనం న్యూస్) హైందవి సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆర్ కె పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్ -2 కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి అందరికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాటాల గురించి అతని తెలివితేటల గురించి వివరించడం జరిగింది. కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి , బిజెపి నాయకులు, ఓంకార్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర

వికారాబాద్ ఫిబ్రవరి 19 మనం న్యూస్: కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు భరతమాత ముద్దుబిడ్డ అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి సంతోషిమాత దేవాలయం వరకు ఘనంగా,అంగరంగ వైభవంగా నిర్వహించే శివాజీ మహారాజ్ శోభయాత్రను వికారాబాద్ పట్టణ ప్రథమ పౌరురాలు, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్,కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం చేశారు,ఈ సందర్భంగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మాట్లాడుతూ.. నేటి యువత ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని,దేశ సంరక్షణ కోసం మనందరం ఇలాగే ఏకతాటిపై నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ కిరణ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, నాయకులు శివరాజ్, పోకల సతీష్, కేపీ రాజు, సాయి, చరణ్ రెడ్డి ప్రశాంత్, శివాజీ యూత్ నాయకులు, పట్టణ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**ఎల్బీనగర్ ఫిబ్రవరి 19 (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం, ఆర్. కె.పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలోని అష్టలక్ష్మీ దేవాలయం లో, అష్టలక్ష్మి అక్షయ ట్రస్ట్ అన్నపూర్ణ మాత వారికి.. చిలుక మధుర ఉపేందర్ రెడ్డి విహహా వార్షికోత్సవ సందర్భంగా అన్నపూర్ణ దేవి అమ్మ వారికి సువర్ణ ఆభరణం(ముక్కు పుడక) ను సమర్పించారు. ఈ పూజ కార్యక్రమంలో సంతోష్ కుమార్ స్వామి, అష్ట లక్ష్మీ అక్షయ ట్రస్ట్ కోశాధికారి సోమవారప సత్యనారాయణ, అష్టలక్ష్మి దేవాలయం కోశాధికారి ఐత అంజయ్య, గౌరీ శంకర్, వంగాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

# నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

## సమస్యలను పరిష్కరించాలని వినతి



సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 19 మనం న్యూస్‌ః తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి ఆదివారం సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సారగండ్ల కోటయ్య, ఉపాధ్యక్షుడు వెంకన్న, కోశాధికారి ఇండ్ల సురేష్, జానకిరాములు, నిరంజన్, అంజయ్య, లక్ష్మమ్మ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన అగ్ని ప్రమాదం



తిరుమలగిరి ఫిబ్రవరి 19 మనం న్యూస్‌ః పట్టణంలోని అంబేద్కర్ కాలనీ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరగకుండా ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై స్పందించి మంటలను ఆర్పారు. ఆదివారం ఇదే కాలనీ సమాధుల ప్రక్కన ఉన్న కంపచెంట్లను తొలగించి ఎండిన కంపకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో ప్రక్కనే ఉన్న పాత ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకున్నాయి. మోత్కూర్ అగ్నిమాపక సిబ్బందికి వెంటనే సమాచారం అందించడంతో వారు హుటాహుటిన వచ్చి అగ్నిమాపక సిబ్బంది ఉపేందర్ రెడ్డి, కృష్ణ, జితేందర్‌కూమార్‌లు పక్కనే ఉన్న నివాసాలకు మంటలు వ్యాపించడంతో వాటిని ఆదుపు చేశారు. అప్పటికే భయాందోళనకు గురి అయిన నివాస వాసులు ఊపిరి పిల్చుకున్నారు. ఇంతటికి కారణమైన ప్రధాన రహదారిపై పాత ఇనుప సామాన్లు వేసి విక్రయాలు జరుపుతున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించారని, దీంతో ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా పాత ఇనుము కొనుగోలు దుకాణాలను ప్రజావాసాలకు దూరంగా ఉండేవిధంగా మున్సిపాల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం సరికాదు



సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 19 మనం న్యూస్‌ః అక్రమ అరెస్టులు చేయడం సరికాదని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. ఆదివారం చంద్ర పుల్ల రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... భారత రాజ్యాంగంను పాసిస్ట్ రాజ్యాంగంగా మార్చే కుట్రలకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన తెలుపుతున్న జేఏసి నాయకుల అరెస్ట్ దుర్మార్గపు చర్యఅని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జలగం సుమంత్, పిడమర్తి భరత్, బట్టిపెల్లి మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్లేయర్స్‌కు టీ షర్ట్స్ పంపిణీ



త్రిపురారం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : త్రిపురారం మండల కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా క్రికెట్ ప్లేయర్స్ కు టీ షర్ట్ లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్, పడిశెల సోమయ్య, పడిశల కొండలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో క్రికెట్ టోర్నీలో గెలిచిన టీంకు రూ. 15వేలు అందజేసిన జక్కి నగేష్



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): మండలంలోని రాఘవపురం గ్రామంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ పోటీలలో ద్వితీయ స్థానంలో గెలుపొందిన టీం సభ్యులకు రూ.15 వేలు ప్రైజ్ మనీని బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఎంపీటీసీ గుంటిమీది అండాలు అశోక్, సర్పంచ్ రత్తని స్వప్నకుమార్, నాయకులు ఆగమయ్య గౌడ్, బండారు బస్వరాజు గౌడ్, సిలివేరు వెంకటేష్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, కొర్ని పాండు, రత్తని కుమార్, జక్కి నరసింహ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల ఆహ్వాన సంఘం

### కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మార్చి ఒకటి రెండు మూడు తేదీలలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభల ఆహ్వాన సంఘ కరపత్రాలను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆహ్వాన సంఘం విశిష్ట అతిథి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ భిక్షా నాయక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, డాక్టర్ పాండు నాయక్ లు కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇస్తున్నదని, 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తున్నాదని అన్నారు త్వరలోనే నెల్లికల్ లిఫ్ట్, డి-8,9 కాల్వ పనులు పూర్తి అవుతాయని అన్నారు. గిరిజనుల మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించారు నిరంతరం రాష్ట్రంలో పోడు భూముల సమస్యలు రిజర్వేషన్ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగతా నాయక్ గిరిజన సంఘం జిల్లా నాయకులు మేరావత్ ముని నాయక్ బాలాజీ నాయక్ సక్రు నాయక్ రమేష్ నాయక్ జవహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే 'ప్రజాగోస'

### రాఘవపురంలో శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో 'ప్రజాగోస-బీజేపి భరోసా' కార్యక్రమం..

### పాల్గొన్న పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టేందుకే 'ప్రజాగోస-బీజేపీ భరోసా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవపురం గ్రామంలో పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. 24గంటల పేరు చెప్పి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో అవినీతి పాలన జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు హామీలు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయి బీజేపీ పాలన వస్తుందని ఆయన తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, సర్పంచులు రత్తని స్వప్న కృష్ణ, ధర్మ బస్వరెడ్డి, ఉపసర్పంచ్ మంగమ్మచంద్రయ్య, శక్తి కేంద్రం సహఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు నర్సిరెడ్డి, బాలస్వామి, ఆంజనేయులు, సంతోష్, నాయకులు తిరుమని నరసింహ, ఎలిమినేటి సుమన్ రెడ్డి, బానోతు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవెల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన పొట్టోల్ల శ్యామ్ గౌడ్

### పాల్గొనే జట్లకు ఉచితంగా జెర్సీలు అందజేత



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ మన్నె రాజెందర్ తో కలిసి టాస్ వేసి మాట్లాడుతూ.. యవతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోటీలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ నిర్వాహకుల ఆధ్వర్యంలో శ్యామ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : అనుముల మండలం, యాచారం గ్రామం లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు భగత్ కుమార్. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు,మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ చెరిపల్లి రాములు, మాజీ సర్పంచ్ కోట వెంకన్న,దేవస్థాన ఛైర్మన్ ఇశ్రాజు శ్రీను, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెండే సైదులు,గ్రామ పార్టీ అధ్యక్షుడు వేముల కోటయ్య, తిక్కల జానయ్య,కాంసాని నాగయ్య,కట్టేబోయిన శంకర్, ఇశ్రాజు రవి,కట్టేబోయిన శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధమైన బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు

### - రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేత



త్రిపురారం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : త్రిపురారం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం పూరి గుడిసె దగ్ధం... అంబేద్కర్ కాలనీకి చెందిన పడిషల నాగయ్య గారి పూరిగుడిస నిన్న అనగా తేదీ 18 :02: 2023న మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిగుడిస పూర్తిగా కాలిపోయింది. అందులో వరి ధాన్యం, బియ్యం, మరియు కొంత డబ్బు కాలిపోయినట్టు సమాచారం తెలుసుకున్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, నాగయ్య కుటుంబానికి ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అలంపల్లి జానయ్య, 11వ వార్డు మెంబర్ చిలుముల శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుమల వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు సలికంటి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 26న మమత స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నల్లగొండ, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : ఈ నెల 26న మమత స్కూల్ 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తూనట్లు గెట్ టూ గేదెర్ పార్టీ అధ్యక్షులు ఎండీ సయ్యద్, ప్రధాన కార్యదర్శి గోలి సైదులు, కోశాధికారి సింగం వెంకటరమణ తెలిపారు. ఆదివారం పట్టణం లో గెట్ టూ గెదర్ పార్టీ నిర్వహణ పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమత స్కూల్ పూర్వ విద్యార్థులు అంత పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కమిటీ ఉపాధ్యక్షులు బొజ్జ హనుమంతరావు, శ్రీహరి, కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరా ఫ్యామిలీ రెస్టారెంట్లోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అంత పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుర్ర నాగరాజు, కొత్తపల్లి అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



హాలియా, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గౌఅనుముల మండలంలో,,, హాలియా మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్‌గారి జయంతి సందర్భంగా శ్రీ శివాజీ మహారాజ్ గారి విగ్రహనికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జై వీర్ రెడ్డి గారు...ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే మస్తాన్ రావు, ముజ్జా శివరామయ్య, పిల్లి ఆంజనేయులు ,కోట నాగిరెడ్డి,కుక్కడాల ఆంజనేయులు, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు మాదిగ, వర్కాల మల్లారెడ్డి, నామిని సుధాకర్, సాజిద్, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, ఆనంద్, సురభి నరేందర్, కడ మంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ర్యాలీలో పాల్గొన్న బీజేపీ మండల నాయకులు



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో హిందువాహిని ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన ర్యాలీలో బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం నుంచి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ గౌడ్, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ధర్మ బస్వారెడ్డి, నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం



బీబీనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): మండలంలోని మహదేవపూర్, చిన్నరావులపల్లి, మక్తానంతారం గ్రామాలలో నిర్వహించిన శివరాత్రి వేడుకలలో బాగంగా శనివారం రాత్రి ఆయా గ్రామాల్లోని శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, గండు వసంత బస్వయ్య, జిట్ట రజిత అమరెందర్ రెడ్డి, కొలను సత్యమణి శ్రీనివాస్ రెడ్డి, మహదేవపూర్ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, గ్రామ శాఖల అధ్యక్షులు రమేశ్, బాల్రాజు, తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, మూడావత్ రాజెందర్ నాయక్, నిఖిల్, సోమ శివకుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి



త్రిపురారం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : త్రిపురారం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో పడిశల నాగయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో శనివారం రోజున కాలిపోయింది. అట్టి కుటుంబాన్ని ఈరోజు గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి సందర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు మరియు 25 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందించారు. వారి వెంట టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిల్ శ్రీనివాస్ మహిళా అధ్యక్షురాలు పడిశల చంద్రకళ చిలుముల శ్రీను సోమయ్య మల్లయ్య శేఖర్ శివ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చకిలం శ్రీనివాసరావు శతజయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



నల్లగొండ, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మాజీ ఎంపీ ఎమ్మెల్యే చకిలం శ్రీనివాసరావు శతజయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో ని అయన తనయుడు అనిల్ కుమార్ నివాసంలో ఉచిత వైద్య శిబిరాన్ని చకిలం అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న అయన కోరిక ఉండేదని ఆయన ఆశయ సాధన కోసం ఉచిత వైద్య శిబిరం డాక్టర్ చకిలం పణికుమార్ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు.నేడు జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది ప్రజలకు ఉచిత వైద్య శిబిరంతో పాటు బీపీ, షుగర్,, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరంశెట్టి రమేష్, అక్కినేపల్లి నరసింహా రావు, సయ్యద్ ఫిరోజ్, పల్లె రంజిత్ కుమార్, కొండల్ రావు, వట్టికోటి బిక్షం, యాదగిరి రావు, సీహెచ్ చైతన్య కుమార్, ఎస్ కే లతీఫ్, ఇందిరా, రవి, చకిలం అనిల్ కుమార్ సోషల్ మీడియా ఇంచార్జ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తికి, ధైర్యానికి నిదర్శనం ఛత్రపతి శివాజీ





కరీంనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు దేశభక్తికి ధైర్యానికి నిదర్శనంగా నిలిచిన యోధుడు భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు .చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందూ యువతకు ఆదర్శప్రాయుడన్నారు. బ్రిటిష్ పాలకులను గడగల్లాడించి కోట్లాది భారతీయులకు తన పోరాట తత్వంతో ధైర్యంతో చరిత్రలో నిలిచిపోయిన మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు .అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా1 వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వృద్ధులు వికలాంగుల ఆశ్రమం లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూర మహిపాల్ రెడ్డి కైలాస నవీన్, వేణు,గడప భాస్కర్,మ హేందర్, రాజేశం , రాహుల్ ,సాయి ,కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో... రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .శివాజీ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలరెడ్డి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు జాన పట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి ,పశ్చిమ జోన్ ఓబీసీ కార్యదర్శి చంద్రగిరి వేణు, నార్త్ జోన్ పార్టీ అధికార ప్రతినిధి కైలాస నవీన్, మైపాల్ రెడ్డి ,కంజర్ల శ్రీకాంత్,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

**–నగరంలోని మంకమ్మతోటలో ..**

ప్రముఖ న్యాయవాది హిందూవాహిని జిల్లా అధక్షులు బెజ్జంకి శ్రీకాంత్ అద్వర్యం లో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమం లో సాయి పవన్ ,రాఘవ ,ఆదర్శ్ ,హర్ష ,శ్రీరామ్ , సందీప్ ,నిఖిల్ ,రాకేష్ ,యశ్వంత్ ,రేవంత్ ,వీరాజ్ ,రుత్విక్ ,తదితరులు పాల్గున్నారు .



**జమ్మికుంటలో.....** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ అన్న మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విలాసాగర్ ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోరే రాజన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తిప్పారపు బాబురావు జిల్లా కార్యవర్గ సభ్యుడు వజ్జపల్లి శ్రీనివాస్ అధ్యక్షులు యాదగిరి నాయకులు తిప్పారపు సమ్మారావు అదరసండే మదన్ రావులు హాజరై మాట్లాడుతూ, చత్రపతి స్త్రీలని గౌరవిస్తూ హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడని అలాంటి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ,చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి చత్రపతి శివాజీ అని అన్నారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి చత్రపతి శివాజీకి ఘనంగా జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో భక్తపురి రమేష్, కుడుతాల. సమ్మారావు,కుడుతాల సంజీవ్, మోరే మధు, కుడుతాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లంతకుంటలో...** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల



అధ్యక్షుడు బెంద్ర తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు..ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తినిస్వామి, జిల్లా బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షుడు బొల్లారంప్రసన్న, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల సంతోష్, మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు బండారిరాజు, మండల దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, మండల బీజేపీ నాయకులుసుదగోని శ్రీకాంత్, గుగ్గిల్ల ఆంజనేయులు, తిప్పారపురమేష్, మఠంవెంకటేశం, అంతటి పర్శరాములు, దురుముట్ల ప్రశాంత్,అంతటివేణు, ఒరగంటిచింటూ, చొప్పరి వెంకటేష్, గొర్రె అఖిల్ లు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో....** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ , కొత్తపల్లి మండలాల్లో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దుర్శెడ్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొత్త పల్లి మండల కేంద్రంలోని కమాన్ పూర్ గ్రామంలో గల మినీ ట్యాంక్ బండ్ (కట్టపై )పై గల చత్రపతి శివాజీవిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ అవినీతి అన్యాయాలపై వీరోచితంగా పోరాడి దేశ ప్రజల గుండెల్లో చెరగని మహారాజు గా నిలిచిన ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను తిప్పి కొట్టి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సాయిని



తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, దుర్శెడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, గాజుల క్రాంతికుమార్, అమర్, ప్రసాద్, కమాన్ పూర్

యూత్ కాంగ్రెస్ నాయకులు బూస సందీప్, బోనాల సంపత్, వేముల అనిల్, మెరుగు మల్లేశం, గణేష్, బూస ప్రణయ్, శ్రీరామ్ శ్రీనివాస్, మెరుగు గణేష్, హరీష్, అజయ్,మేడి రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో.....** నగరంలోని పద్మ నగర్ బైపాస్ రోడ్డులో శివాజీ విగ్రహానికి వెస్ట్ జోన్, నార్త్ జోన్ చత్రపతి శివాజీ 394వజయంతి సంధర్భంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పశ్చిమజోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధర్మ రక్షణ , హిందూ రక్షణ కొరకు అలుపెరుగని పోరాటం చేసిన హిందుత్వ వాది శివాజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి, మోర్చాల నాయకులు గుంజేటి శివకుమార్, జానపట్ల స్వామి, తిప్పర్తి బ్రహ్మం, సిద్ధి సంపత్, పాశం నరసింహారెడ్డి, కైలాస్ నవీన్ , కొంగల రాజిరెడ్డి, శ్రీరాములు ,చంద్రగిరివేణు, నవీన్ , తిరుమల్ మనీ, , కూర మైపాల్ రెడ్డి, సుద్దాల వెంకటేష్ పాల్గొన్నారు

**కోరుట్లలో.....** ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 వ జయంతి వేడుకలను హిందూ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం రోజున కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొఘలుల దాడుల నుంచి హిందూ మతాన్ని, ధర్మాన్ని రక్షించిన యోధుడని హిందూ రాజ్య స్థాపన కోసం ఎంతో శ్రమించిన వీరుడని కొనియాడారు. వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాసంక్షేమం కోసం పాటుపడి ఛత్రపతి అయ్యారని ,వారి పోరాటపటిమను కొనియాడారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ సంరక్షణ,అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, సింగిల్





విండో చైర్మన్ చుక్క దేవరాజం, దొప్పల జలంధర్, గాంధారి శ్రీనివాస్, కొడిపెల్లి అనిల్ రెడ్డి, ముదాం రవి, ముంజ వెంకటేష్, శేఖర్ రెడ్డి, సాగర్, కిశోర్, వినీత్ రెడ్డి, రాహుల్, సుమన్, జలంధర్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**హుజూరాబాద్‌టౌన్/హుజూరాబాద్‌రూరల్‌లో....** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజి మహారాజ్ 393 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య మాట్లాడుతూ మహరాష్ట్ర కేంద్రంగా శివాజి మహారాజ్ ఎన్నో ఉద్యమాలను చేశారని తెలిపారు. కానీ కొంతమంది ఛత్రపతి శివాజి చరిత్రను వక్రీకరించారని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి సదానందం, మారెపల్లి మొగులయ్య, స్వప్న, రామ్ శ్రీనివాస్, కరుణ, సంధ్యాల వెంకన్న, చిలకమారి శ్రీనివాస్, సమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

**కందుగులలో...**మండలంలోని కందుగుల గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోడ్తల రవి, ఉపాధ్యక్షులు బురుగుల బాపురావు, ప్రధాన కార్యదర్శి మోడ్తల రమేష్, సహా కార్యదర్శి మోకిడి శ్రీనివాస్, కోశాధికారి మోడ్తల సాంబయ్య, బురుగుల జీవన్, కార్యవర్గ సభ్యులు రాజేశం, రాజు, శ్రీనివాస్,అభిలాష్, శంకర్‌రావు, శంకర్‌రావు, సదానందం, రాజమొగిళి, హరీష్ తదితరులు ఉన్నారు.

**వీణవంకలో.....** ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప యోధుడు అని బిజెపి మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపిజిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్‌గౌడ్, యువమోర్చా జిల్లా కార్యదర్శి రాజు, సర్పంచ్‌లు విజయశ్రీనివాస్, కొల్లూరి సంధ్య బాపురావు స్థానిక బూ అధ్యక్షులు కృష్ణ,యువమోర్చా అధ్యక్షులు గోపినాథ్, నాయకులు వెంకటేష్,తిరుపతిరెడ్డి ,మోర్తాలరఘువరణ్, రాజు, అనిల్,ప్రశాంత్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ



తిమ్మాపూర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నుకొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా కవ్వంపెల్లి సంపత్, ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి మహేష్, గౌరవ అధ్యక్షులుగా కవ్వంపెల్లి తిరుపతి, సలహా దారు డుగా కవ్వంపెల్లి రాజయ్య, ఉపాధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, ఎడెల్లి సంపత్, కార్యదర్శిగా కవ్వంపల్లి నరేష్ , ప్రచారకార్యదర్శిగా అందే నరేష్, కార్యవర్గ సభ్యులుగా మారేపల్లి శివ, కొంపల్లి నరేష్, రవి, శ్రీ సాయి చందు, అంజి తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్,నల్లగొండ ఎంపీటీసీ కపంపల్లి పద్మ, ఉప సర్పంచ్ కవ్వంపల్లి తిరుపతి,మండల మహిళా అధ్యక్షురాలు కుంభాల లత, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, గౌరవ అధ్యక్ష, సలహాదారులు బొర్ర రవీందర్ ,దుర్గం రాజమల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, తాళ్లపల్లి నందకిషోర్,ప్రచార కార్యదర్శి అల్వాల సంపత్, కార్యవర్గ సభ్యులు ఎలుక పెల్లి లక్ష్మణ్, అసంపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 19,(మనం న్యూస్) : రైతు సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఆదివారం బీజేపీ శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ సమావేశం మండలాధ్యక్షుడు రాముల కుమార్ ఆద్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జీ బాషవేణి రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ ప్రగతి విజయాలను, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి చేరడానికి బీజేపీ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో నిరంతరం కృషి జరగాలన్నారు.క్షేత్ర స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేయడానికి తగిన కార్యచరణతో ముందుకు కొనసాగాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతాంగం కోసం తీసుకున్న అభివృద్ధి చర్యలను, విసం లను ప్రతి రైతుకు తెలియజేసేలా కృషి చేయాలన్నారు. సబ్సిడీపై రైతులకు యూరి యా, ఎరువులను బస్తాలను అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నా రు. అంతేకాకుండా మద్దతు ధరతో రైతుల నుంచి పంటలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ధీన్ ధయాల్ ఉపాధాయయ గ్రామజ్యోతి యోజన ద్వారా వ్యవసాయ క్షేత్రాలకు మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయం కొరకు ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజన



పథకం ద్వారా ఓకరానికి రూ. 5 వేలు అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రధాన మంత్రి సాయిల్ హెల్త్ కార్డు పథకం ప్రవేశపెట్టి తెలంగాణలో సర్వే చేసేందుకు రూ. 200 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రైతుల సంక్షేమం ప్రవేశపెట్టిన ప్రతి పథకం గురించి రైతులకు వివరించాలన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్‌రెడ్డి, చందుపట్ల జనార్ధన్, చిదురాల శ్రీనివాస్‌రెడ్డి, నరెడ్ల చైతన్యరెడ్డి, బైరెడ్డి సంపత్‌రెడ్డి, మేకల మౌనికరెడ్డి, కంకణాల తిరుపతి, పరుశరాములు, గాజె సాయిచంద్ తదితరులు ఉన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



వీణవంక- ఫిబ్రవరి19 (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతి యేటా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నులపండుగగా జరుగుతాయి. శనివారం మహాశివరాత్రి సందర్భంగా శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ఆలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కౌశిక్‌రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు కౌశిక్‌రెడ్డికి ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. బండ్లు తిరుగుట, మల్లన్నపట్నాలు, రాత్రి 12 గంటలకు లింగోద్భవం,తెల్లవారుజామున బోనాలు సమర్పించుట కార్యక్రమాలు ఎంతో వైభవోపేతంగా జరిగాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు అన్ని వసతలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తాడిచెర్ల కొంరయ్య ఆలయ కమిటీ సభ్యులు కనవేన కుమార్, సంపత్, ఐలయ్య, బుజ్జయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ — నారాయణపేట-వనపర్తి

### ప్రముఖ జర్నలిస్టు సతీష్ చందర్‌తో పాటు మేధావులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19, మనం న్యూస్: ప్రముఖ జర్నలిస్ట్ సతీష్ చందర్‌తో పాటు, జర్నలిజం కళాశాల కరస్పాండెంట్ గౌరీ మేడం, కవి జయరాజు ఇతర మేధావులను అప్రజా స్వామీక పద్ధతిలో అరెస్టు చేయడం సరైనది కాదని వారిని వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం గురించి వివరించడానికి ముఖ్య వక్తగా హాజరై భారత రాజ్యాంగం గురించి వివరించి మనుధర్మ శాస్త్రంలో ఉన్న మంచి చెడులను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రం అవలంబింబించిన చెడులను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ బాధ్యత భుజాన వేసుకున్న మేధావులను సరైంది కాదని వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డాక్టర్ బండి విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక పోలీసులను కోరారు.

### చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



చిన్నంబావి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్టూరు గ్రామంలో కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేశారు. దేశనికే శివాజీ ఆదర్శమని, తను రాజు గాకున్న తన 14 ఏళ్ల వయసు నుండి స్వరాజ్య సాధన కోసం కొండ కోనల్లో నివసించే మావళీలు అనే గిరిజనులను దేశభక్తులుగా మలచి మొఘలులపై పోరాటానికి ముందుకు నడిపిన మహా ఉద్యమకారుడు మన శివాజీ, ఆయన చివరి రక్తం బొట్టు వరకు హిందూ సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అన్నారు. అదేవిధంగా వెలగొండ, మియాపూర్ గ్రామాలలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో గ్రామాల్లో బైక్ ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందుత్వం కోసం తన చివరి బొట్టు వరకు కృషి చేశారని ఆయన ఆశయలను యువకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిందుత్వం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు గ్రామ ప్రజలు, వెలగొండ మియాపూర్ గ్రామ ప్రజలు శివాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి



వీపనగండ్ల, ఫిబ్రవరి 19, మనం న్యూస్: కొల్లాపూర్ మండల రామాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు ఖాదర్ ఆతని చిన్న కుమారుడు ఇద్దరు పెద్ద కుమారుని వివాహ పత్రికలు అయ్యవారిపల్లిలో బంధువులకు ఇచ్చి గ్రామానికి తిరిగి వస్తుండగా వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధన గిరి గ్రామం దగ్గర బ్రిడ్జి సమీపం మలుపు దగ్గర వేగంగా వచ్చి ద్విచక్ర వాహనం అదుపుతప్పి తండ్రి మృతి చెందాడు చిన్న కుమారునికి తీవ్ర గాయాలయ్యాయి. మండల ఎస్ఐ రామన్ గౌడ్ కేసు నమోదు చేశామని చెప్పారు.

### సీనియర్ ఎడిటర్ సతీష్ చందర్, పాటు మేధావులను అరెస్టు చేయడం అప్రజా స్వామికం

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కందికొండ మోహన్**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 19, మనం ప్రతినిధి: ప్రముఖ జర్నలిస్ట్ సతీష్ చందర్‌తో పాటు, జర్నలిజం కళాశాల కరస్పాండెంట్ గౌరీ మేడం, కవి జయరాజు ఇతర మేధావులను అప్రజా స్వామీక పద్ధతిలో అరెస్టు చేయడం సరైనది కాదని వారిని వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు కందికొండ మోహన్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం గురించి వివరించడానికి ముఖ్య వక్తగా హాజరై భారత రాజ్యాంగం గురించి వివరించి మనుధర్మ శాస్త్రంలో ఉన్న మంచి చెడులను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రం అవలంబింబించిన చెడులను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ బాధ్యత భుజాన వేసుకున్న మేధావులను సరైంది కాదని వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక పోలీసులను కోరారు.

# హన్వాడ మిని ట్యాంక్ బండ్‌పై శివాజీ, అమర జవాను విగ్రహం నిర్మిస్తాం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19, మనం న్యూస్: హ న్వాడ మిని ట్యాంక్ బండ్ పై శివాజీ, అమర జవాను విగ్రహం నిర్మిస్తామని మండల పరిషత్ అధ్యక్షుడు ఏ. బాలరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జన్మదినం సందర్భంగా అరెకటిక మండల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మండలంలో శివాజీ జన్మదినం జరుపుకోవాడం శుభపరినామమన్నారు. అరె కటికల కోసం మండల కేంద్రంలో మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. మాంసం వృత్తి దారులకు సరిపడే దుకాణ సముదాయాలు కల్పిస్తామని అన్నారు. మండల కేంద్రమైన హన్వాడ గ్రామానికి చెందిన కటిక బాల్ రాం, అణసూజ దంపతుల కుమారుడు దేశ రక్షణ సమయంలో తీవ్రవాదులు కాల్పుల్లో అమరులైన ఆంజనేయులు విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయం మంత్రి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసికొని వచ్చునట్లు తెలిపారు. కటిక సంఘం మండల నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన ఎకరం భూమి, సామాజిక వర్గానికి స్మశానవాటిక స్థలం కోసం తన వంతుగా సహకరిస్తానని హామినిచ్చారు.అరె కటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర నాయకులు బీజాపూర్ ఖాజారాం మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొస్తున్న మటన్ మార్టులను విరమించుకోవాలని కోరారు.మండలంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసే అంశం మంత్రి ప్రస్తావించడం హర్షించ దగిన విషయమన్నారు. మండల అరె కటిక సంఘం అధ్యక్షుడు జమాల్ పూర్ రవీందర్ జీ మాట్లాడుతూ, అరె కటిక సామాజిక వర్గానికి ప్రభుత్వ పథకాలు, డబూల బెడ్రూం ఇండ్లు అందరికి ఇవ్వాలని, తమ జాతివారు అన్ని రంగాలలో వెనుకబడి దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. మా అరె కటికలకు మండల కేంద్రంలో ఎకరం భూమి, మా సంఘం భవనం అందులో నిర్మాణం కోసం కోటీ రూపాయలు విడుదల చేయాలని, అందుకు మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజు చొరవ తీసుకుని మా సంఘ అభివృద్ధికి కోరారు. అదే విధంగా మండలంలో అరె కటిక కులస్తులున్న గ్రామాలలో మాంసం మార్కెట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మాంసం వృత్తి నిర్వహించే వ్యాపారులకు బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు ఇప్పించాలని కోరారు. మాంసం వ్యాపారం జరిగే ప్రాంతంలో రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. మా కులవృత్తి దారులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, అన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఎం వెంకటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో శివాజీ జన్మదినం అరె కటిక సంఘం నాయకులు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు పార్టీ పరంగా వంద శాతం సహకరిస్తమన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముల కృష్ణయ్య మాట్లాడుతూ. ఇన్ని రోజులకైన అరె కటిక సంఘం నాయకులకు చలనం రావడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షుడు కాశీం మాట్లాడుతూ అరె కటిక సంఘం నాయకులు ఐక్యంగా ఉండాలని అన్నారు. ఐకమత్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. అంతకు ముందు వేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకలలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మామిడి మాడ సత్యప్రమాణము, మహేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాసులు జీ, నరేష్, జే నరేష్, జే సురేష్, నవీన్ కుమార్, నారాంజీ, యాదయ్య, నర్సోజీ, నర్సిములు, చింటు, శ్రీనివాసులు, మైబూజీ, బాలాజీ సాయిబాలాజీ, మహేందర్, అశోక్, శంకర్, రాజు, రామోజీ, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన..!!

వీపనగండ్ల, ఫిబ్రవరి 19, మనం న్యూస్: వీపనగండ్ల మండల పరిధికి సంబంధించిన గ్రామాలలో ఎక్కడైనా బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ రామన్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామన్ గౌడ్ మాట్లాడుతూ మండల పరిధికి సంబంధించిన గ్రామాలలో ఎక్కడైనా బాల కార్మికులు ఉండటానికి వీలు లేదన్నారు. ఎక్కడైనా హోటళ్ళు, వ్యాపార సంస్థలు,వ్యవసాయ పొలాలు, ఇంట్లో బైక్ మెకానిక్ షాప్ లో బానిసలుగా పని చేస్తుంటే స్పెషల్ ఆపరేషన్ ద్వారా గుర్తించి బాధ్యులైన వారి పై కటినంగా చర్యలు తీసుకుంటామన్నారు.14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో చేర్చుకుంటే (18) అండర్ సెక్షన్ ద్వారా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.14 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో పెట్టుకుంటే రూ.50 వేల జరిమానా లేదా జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.బాల కార్మికులు కనిపిస్తే టోల్ ఫ్రీ నెంబరు 1098 కు ఫోన్ చేసి తెలుపాలని జిల్లా అధికారులు సూచించారని కోరారు.స మాజంలో భాగస్వాములైన మనమందరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగిద్దాం.బాల కార్మికులతో మాట్లాడి పాఠశాలల్లో చేర్పిద్దాం. అనా థలైన బాల కార్మికులను ప్రభుత్వ వసతి గృహాలలో ఉండేలా ప్రవేశం కల్పిద్దాం.దేశ అభివృద్ధికి అవరో ధంగా నిలుస్తున్న బాలకార్మిక వ్యవస్థను తరిమి కొట్ట డానికి ప్రతి ఒక్కరం ముందుకు వద్దాం ఎవరైనా బాల కార్మికులను పనిలో చేర్చుకుంటే వారిని తక్షణమే బడిబాటకు పంపండి.



# హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ

**- ఘనంగా చత్రపతి శివాజీ జయంతి**

**- జయంతి వేడుకల్లో ప్రముఖులు**

**- పట్టణంలో శివాజీ జయంతి శోభాయాత్ర**

**- కాషాయమయమైన జడ్చర్ల**

జడ్చర్ల, ఫిబ్రవరి 19, మనం న్యూస్: బానిసత్వం నుంచి హిందూ జాతిని రక్షించిన మహానీయుడు, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ, భారతజాతి సగర్వంగా చెప్పుకునే వీరుడు యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చిత్రపతి శివాజీ జయంతి ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న మరాఠా రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి, జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్, మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ శివకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శివాజీ పేరు భారత దేశ చరిత్రతో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. ఆ పేరు వింటే హిందూ మతం పులకించి పోతుందని దేశాన్ని ప్రేమించాలి, ఆడవారిని గౌరవించాలి, మాతృభూమి కోసం అవసరమైతే ప్రాణాలు అర్పించిన తప్పులేదని చాటిన గొప్పధీరుడు చత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. భారతదేశ నా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు ధీరుడు శివాజీ అని, హిందూ అంటే మతం కాదని, మన భారతీయ సనాతన ధర్మమని ప్రతి పౌరుడు చత్రపతి శివాజీనీ స్ఫూర్తిగా తీసుకొని దేశ రక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.



పాలకులు, యువత శివాజీ ముందుకు సాగడం ద్వారా సమాజం ప్రగతి పతం వైపు పయనిస్తుందన్నారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహం నుండి ప్రారంభమైన శోభాయాత్రను ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. చత్రపతి శివాజీ కి జై భారత్ మాతాకీ జై అంటూ శోభాయాత్ర మున్సిపాలిటీ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, నాయకులు రామ్మోహన్, హిందూ సంఘాల నాయకులు, యువకులు, జయంతి కమిటీ సభ్యులు భరత్ సింగ్, పరశురాం, భవాని, హరీష్, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జడ్చర్ల ఇంచార్జ్ జనంపల్లి అనిరుద్ రెడ్డి శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్రలో యువకులు, చిన్నారులు కాషాయం జెండాతో చేసిన కోలహలం ఆకట్టుకుంది.



## నాగర్‌కర్నూల్ — గద్వాల-కల్వకుర్తి

### గొర్రెలు, మేకలలో సామూహిక నట్టల నివారణ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 19, మనం న్యూస్: జిల్లాలోని మొత్తం 9.7 లక్షల గొర్రెలకు మరియు 2 లక్షల మేకలకు జూన్ 8 నుండి 14 వరకు. సామూహికంగా నట్టల నివారణ మందులు త్రాగించబడతాయని నాగర్ కర్నూల్ జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా. జి.వి. రమేష్ పేర్కొన్నారు.జిల్లాలోని 20 మండలాలలో మొత్తం 150 మంది సిబ్బంది 47 జట్లగా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియ చేశారు. గొర్రెల, మేకల శరీరంలో నులిపురుగులు, కార్జపు జలగలు,పొట్ట జలగలు , బద్దె పురుగులు మొదలయినవి ఉండటం వలన జీవాలు నీరసిస్తాయి,వీటిలో పెరుగుదల మందగించడం, రక్తహీనత, ఎద రాకపోవటం, బలహీనమైన పిల్లలు జన్మించటం,వ్యాధుల బారినపడటం మొదలయినవి సంభవిస్తాయి.జీవాలలో ఒక క్రమ పద్ధతిలో నట్టల నివారణ మందులు త్రాపించటం వలన అంతరపరాన్న జీవులు నశించి ఆరోగ్యంగా ఉంటాయి. ప్రతి గొర్రె ,మేక కనీసం రెండు కిలోల బరువు పెరుగతుంది.వీటిలో ఒకే ఈతలో ఎక్కువ పిల్లలు పుట్టే అవకాశం వుంటుంది. ఇతర అంటు వ్యాధులు సోకే అవకాశాలు తక్కవగా ఉంటాయి. కావున జీవాల పెంపకందార్లు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని వారి మందలకు నట్టల నివారణ మందులు త్రాగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా అంతర్ పరాన్నజీవుల బారిన పడకుండా మేపులో కూడా జాగ్రత్త వహించాలి .మేపిన ప్రాంతంలోనే మరల మేపకుండ కనీసం 21 రోజుల వ్యవధి పాటించినట్లయితే పరాన్నజీవి జీవిత చక్రాన్ని నశింప చేయవచ్చు. ఇలా చేయటం వలన పరాన్నజీవులు నశిస్తాయి. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి గొర్రెలకు చిటుక వ్యాధి,బొబ్బ రోగం, పారుడు వ్యాధి,నీలి నాలుక వ్యాధి టీకాలు,మేకలలో బొబ్బ రోగం , పారుడు వ్యాధి టీకాలు ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు పాల్గోని వారి విలువైన సలహాలు, సూచనలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

### వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



జడ్చర్ల, ఫిబ్రవరి 19, మనం న్యూస్: జడ్చర్ల మున్సిపాలిటీ పాత బజార్‌లోని చత్రపతి శివాజీ మహారాజు విగ్రహానికి బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాజీ ఈ దేశం మీద పడ్డ వలస వాదులను తరిమి కొట్టి ఈ మట్టి బిడ్డలని కాపాడడానికి శివాజీ రక్తం చిందిస్తే 4వందల సంవత్స రాల నుంచి మనము ఆయన విగ్రహాన్ని పెట్టుకొని స్ఫూర్తి పొందుతున్నామన్నారు. మన మంతా ఒక నీటి బొట్టులా వీర శివాజీ వారసులుగా ఈ నేలను కాపాడుదామన్నారు. దేశానికి ధర్మానికి హాని జరిగినప్పుడు శత్రువులు దాడి జరిపినప్పుడు రాజు తంత్రం నేర్పిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ రాష్ట్రంలో తలెత్తుకొని తిరగాలంటే మన చేతిలో కాషాయ జెండా ఉండాల్సిందే అని, మనకు రక్షణ శివాజీ ఎత్తిన కాషాయమే అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ నాయకులు, బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### తారకరత్న మృతి తీరని లోటు

కరీంనగర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్)ః నటుడిగా రాణిస్తూనే, ప్రజా జీవితంలో ఉండాలనుకున్న నేత నందమూరి తారకరత్న అకాల మరణం అటు సినీ రంగానితో పాటు రాజకీయపరంగా తీరని లోటని తెలుగు దేశం కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి నాగుల బాలాగౌడ్‌లు ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉజ్వల రాజకీయ భవిష్యత్తున్న తారకరత్న చిన్న వయసులోనే మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. 23 రోజులుగా నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న తారకరత్న త్వరితగతిన కోలుకుని తిరిగి ముందుకు వస్తారని నందమూరి అభిమానులు, టిడిపి శ్రేణులు ఎంతో ఆశగా ఎదురు చూసినా ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం ఎన్టీఆర్ కుటుంబానికి, పార్టీకి పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు, నందమూరి కుటుంబానికి ఆ దేవుడు మనోస్థైర్యాన్ని అందించాలని శ్రీనివాస్‌రెడ్డి, బాలాగౌడ్‌లు ఆకాంక్షించారు.

### తారకరత్న మృతి తీరని లోటు...

చిగురుమామిడి, ఫిబ్రవరి 19,(మనం న్యూస్) : నందమూరి తారకరామారావు మనుమడు, ప్రముఖ నటుడు టీడీపీ యువనాయకుడు నందమూరి తారకరత్న మృతి కళారంగానికి, పార్టీకి తీరని లోటని టీడీపీ నాయకులు తెలిపారు. ఆవారం మండల కేంద్రంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ షారుఖ్, బండారిపల్లి ఆంజనేయులు, ఖదర్, సదాశివ, శ్రీకాంత్, శ్రీధర్, అనిల్, నరేష్ తదితరులు ఉన్నారు.

### విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి

చిగురుమామిడి, ఫిబ్రవరి 19,(మనం న్యూస్) : విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అద్యక్షుడు ధనపురి సాగర్ అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు స్పోర్ట్స్ పెస్ట్ పేరుతో గత వారం రోజుల నుంచి ఆటల పోటీలు నిర్వహించగా.. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కుంటల శ్రీనివాస్, సభ్యుడు అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లగడపాటి చంద్రప్రకాశ్‌కు ప్రముఖుల నివాళులు



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 19 (మనం ప్రతినిధి) : లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తండ్రి సీనియర్ నాయకులు లగడపాటి చంద్రప్రకాష్ దశదిన కార్యక్రమంలో పాల్గొని పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎం.పి.నామా నాగేశ్వర రావు, మరియు మాజీ మంత్రివర్యులు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ , ఎంఎ రాజాక్, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు, పిఎసిఎస్ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూక్య రాంబాబు, ఆత్మకమిటీ ఛైర్మెన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ డైరెక్టర్ అన్వర్ పాష ,మండల కో-ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, శేషాద్రి వినోద్, ఐకి సత్యనారాయణ, బండారు రుక్మేందర్, రాజేంద్రప్రసాద్,తిరుపతి రావు, సూరిబాబు ,తుంపిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు




లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మండల కేంద్రం లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాలలో శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా చత్రపతి శివాజీ విచిత్ర వేషధారణ కార్యక్రమం నిర్వహించగా పదవ తరగతి చదువుతున్న సత్యతేజ అనే విద్యార్థి శివాజీ వేషధారణలో అద్భుతమైన ప్రదర్శన కనబరచి ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అమ్మ మహేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శివాజీ మహారాజా జన్మదిన వేడుకను జరపడం ఎంతో సంతోషంగా ఉందని, శివాజీ మహారాజ్ యొక్క విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి వారు ఎంచుకున్న రంగాల్లో విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇల్లందులో......** ఇల్లందు బహుజన సమాజ్వాది పార్టీ కార్యాలయంలో



ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 393 వ జయంతిని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఆ కాలంలోనే మనువాదులకు వ్యతిరేకంగా బహుజనులందరినీ ఏకం చేసి పోరాడి, గెలిచి చత్రపతి శివాజీ మహారాజ్ అయ్యారన్నారు. శివాజీ మహారాజ్ ని పూర్తిగా తీసుకొని యువతి యువకులు పోరాడి మన హక్కులు మనం సాధించుకోవాలన్నారు. ఆయన రాజ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో కులమత ప్రాంతీయ పేదలు లేకుండా సోదరా భావంతో అందరినీ సమానంగా చూసేవారు. ఆయన కలలు కన్నా రాజ్యాన్ని బహుజన సమాజ్ పార్టీ కచ్చితంగా నేరవేస్తుందని ప్రతాప్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిడి సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ పులిమాటి జ్ఞాన సుందరం, బివిఎఫ్ కన్వీనర్ బాదావత్ రాంప్రసాద్. నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్, ఎమ్మెల్యే మెచ్చా చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మహిళలు




దమ్మపేట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలోని పువ్వాడ వారి కాలనీలో కెసిఆర్ చిత్రపటానికి మరియు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చిత్రపటానికి కాలనీలోని 40 లక్షలతో సిసి రోడ్లు మంజూరైనందున కృతజ్ఞతా భావంతో చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ మాకు మెచ్చ నాగేశ్వరరావు లాంటి ఎమ్మెల్యే దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో చేస్తున్న ఎమ్మెల్యేకు మేమెంత రుణపడి ఉంటామని వారన్నారు అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లోనే భాగంగా మా కాలనీ సిసి రోడ్లు మంజూరు చేయించిన మెచ్చా నాగేశ్వరరావును ఘనంగా కొనియాడారు అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆ సందర్భంగానే చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు వైయస్ సర్పంచ్ దారా యుగంధర్ మహిళా మండల అధ్యక్షురాలు బి జాన్ బి మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌కు మాత్రమే ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసు

**- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ**

**- చిరు వ్యాపారులకు గిట్టుబాటు ధర కల్పించింది కాంగ్రెస్ పార్టీ**



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 19 (మనం ప్రతినిధి) : కొత్తగూడెం పట్టణ పరిధి హెడ్ఆఫీస్ సంతలో హత్ సే హత్ అభియాన్ జోడో యాత్ర ఆదివారం టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ, చిరు వ్యాపారులు బి అర్ యస్ ప్రభుత్వం లో పడుతున్న కష్టాలు వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తమకు న్యాయం జరిగిందని వారి ఆవేదనను వ్యక్త పరిచారు. అటు మోదీ, ఇటు కేసీఆర్ తెలంగాణ కష్టాలు తిర్చలేరని, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ కు మాత్రమే ఇక్కడ ప్రజల కష్టాలు తెలుసని, వచ్చే ఎన్నికల్లో హస్తం పార్టీని గెలిపిస్తేనే తెలంగాణ కష్టాలు తీరుతాయని, బిజెపి పెట్టుబడిదారుల పార్టీ, బి అర్ యస్ దొరల పార్టీ అని ఎడవల్లి ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, దళిత, గిరిజన, మైనార్టీల పార్టీ కేవలం కాంగ్రెస్ మాత్రమేనని పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే సిలిండర్ ఇచ్చి పేదలను ఆదుకుంటుందని,ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు సాయం అందిస్తుందని, అపన్న హస్తం పేదలకు అభయ హస్తం ఇస్తుందని, ఈ యాత్రలో ప్రజల నుండి మంచి స్పందన లభించిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని ఏడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరరావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, ఐఎన్ టియుసి నాయకులు బొజ్జ వెంకట స్వామి, వెలెటి వెంకటేశ్వర్లు, అక్బర్, రఘు, సారంగపాణి, పుల్లూరి కుమార్, రామూర్తి, ఫైజుద్దిన్, శనగ లక్ష్మణ్, రామ్ నాయక్, పక్రొద్దిన్, మొద్దు శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మోతే గడ్డ వీరన్న హుండీ లెక్కింపు



భద్రాచలం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధి లోని మోతే పట్టి నగర్ లో గల మోతే గడ్డ వీరన్న ఆలయమునకు సంబంధించి మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనం, ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కొబ్బరికాయలు, తలనీలాలు, వస్త్రములు, హుండీ ఆదాయం ,లెక్కింపు జరిగినది ఆలయ ఈవో తెలిపిన వివరాల ప్రకారం 2023 సంవత్సరమునకు జాతరకు సంబంధించి పూర్తి ఆదాయం రూ. 12,63,328 గా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపహాడ్ ఎస్ఐ సంతోష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల అరెస్ట్‌ను ఖండించిన వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం



దమ్మపేట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : ఈ రోజు 19-02-2023 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామం లో దమ్మపేట మండలం కన్వీనర్ నెట్టా.రామకృష్ణ అద్వరీయము లో ముఖ్య నాయకులు అత్యవసర సమావేశం కావడం జరిగింది.ఈ అత్యవసర సమావేశం కు జిల్లా అధ్యక్షులు సోయం.వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ కొన్ని నెలలు నుండి వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ అధినాయకురాలు షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర మహబూబాబాద్ జిల్లా సాల తాండలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ .శంకర్ నాయక్ మరియు తన అనుచరుల బెదిరింపులు తో పోలీసు అప్రమతం అయ్యీ అరెస్టు చేసి,పలు సెక్షన్ లు కింద కేసులు నమోదు చెయ్యడం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు అని అన్నారూ....మహబూబాబాద్ నియోజిక వర్గంలో నేలకొన్న సమస్యలు పై ప్రశ్నిస్తు,ఎమ్మెల్యే అరాచకాలు, భూధాంధాలు,సెటిల్మెంట్లు,ధురగాథల పై ప్రశ్నించే వారి పై బేడీలు వేసి అరెస్టు చెయ్యడం సబబు కాదు అని అన్నారూ.వచ్చే ఎన్నికల్లో ప్రజాకోర్టు లో తప్పకుండ శిక్ష పడుతోంది అని ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు నియోజిక వర్గ ప్రజాలే బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు.అధికార పార్టీ ని అడ్డంగా పెట్టుకోని పేట్రేగిపోతున్నాడు అని,అధికారం యెవరికి శాశ్వతం కాదు అని,షర్మిల గారు అడిగిన ప్రశ్నించిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకుండా యిటువంటి ధుచ్చర్యాలకు పాలపడటం హేయమైన చర్య అని అన్నారూ సోయం వీరభద్రం హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట నియోజిక వర్గ వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి సోయం .కృష్ణ,అన్నపురెడ్డిపల్లి మండల కన్వీనర్ పెంకి.వెంకటేశ్వర్లు, పానం .ధర్మయ్య,ఎలికే.నరసింహారావు,తనికెళ్ళ.యేసుపాదం,వాడే.చక్రవర్తి,సోయం.సతీష్,జానుబోయిన సుబ్బారావు,చేపా జోగారావు తధితరులు పల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ గోల్డ్, సిల్వర్ రిఫనరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు , చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు లు పాల్గొని మాట్లాడారు . శత్రువుకు ఎదురుగా నిలబడి ఎన్నో విపత్తులను ఎదుర్కొన మహావీరుడు , ధైర్యశాలి మన ఛత్రపతి శివాజీ ఓటమి ఎరగని ధీరుడు అని కొనియాడారు . వీరత్వం ఆయన రక్తంలో ఉందని పేర్కొన్నారు . మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో గోల్డ్, సిల్వర్ అసోసియేషన్ నాయకులు బందు సూర్యం ,నాకారికంటి సతీష్ , కె.రాందాస్ , ఎం. పాపట్రావు , జి.శివాజీ , జి.నారాయణ్ , కె.రాజేందర్ , డి.అశోక్ , జె. చందు మరియు 36వ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే మెచ్చాకు సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ ఆదివాసి కార్యకర్తల వినతి



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మండలం పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ ఆదివాసి కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో పలు సమస్యలతో కూడిన వినతిని అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ... పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్, కొత్తగా సిసి రోడ్లు 30 లక్షల రూపాయలతో అంచనాతో మంజూరు చేయాలని, గత 40 సంవత్సరాల నుంచి పోడు భూములు సమస్యల సంబంధిత పత్రాలను కార్యకర్తలు ఎమ్మెల్యే కి అందజేశారు. వెంటనే సంబంధిత అధికారులను ఈ విషయంపై పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేముల హరీష్,బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు వెంకటేశ్వరరావు, ఆదివాసీ నాయకులు బేతి నాగులు,సున్నం రాములు, సున్నం వెంకటేష్, కురం బాబు,పద్దం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం కొత్తగూడెం**

## డాక్టర్ తెల్లం వెంకట్రావును పరామర్శించిన వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం



దమ్మపేట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : ఈ రోజు 19-02-2023 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం లో నిఖిత హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ తెల్లం. వెంకట్రావు కి కొన్ని రోజులు క్రీతం గుండె పోటు రావడము తో హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చికిత్స చేయించుకొని పూర్తి ఆరోగ్యం తో ఇంటికి తిరిగి వచ్చిన విషయము తెలుసుకొని ఈ రోజు భద్రాచలం లో వారి నివాసానికి వెల్లి యింట్లో విశ్రాంతి తిసుకుంటున్నా డాక్టర్. వెంకట్రావు నీ పరామర్శించి,ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకున్నా వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం. వీరభద్రం.భద్రాద్రి సీతారామచంద్రుల స్వామి అసిస్సుల తో త్వరితగతిన పూర్తి ఆరోగ్యం తో కొలుకొని సామాన్యులకు మేరుగైన వైద్య సేవలు అందించాలనీ ఆశిస్తు మహాశివరాత్రి పురష్కరించుకున్నా సందర్భం గా శ్రీసీతారామచంద్రుల స్వామి వారి ప్రతిమ అందించి,శాలువ కప్పి భద్రాచల రాములవారి లడ్డూ ప్రసాదం అందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం.వీరభద్రం .ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంజా రమాదేవి ,మాచర్ల.బాబు ,పగిడిపల్లి.రవికుమార్ ,పూనెం.మహేష్ ,వాడే వీరాస్వామి తధితరులు పల్గొన్నారు

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



దమ్మపేట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి రింగ్ రోడ్డు సెంటర్లో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు రామదండు హిందూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామదండు హిందూ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గిద్ద కొండయ్య వచ్చినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాగుల చందు మదన్ పానుగంటి గణేష్ భతుల సాయి పందేటి ప్రభు తదితరులు పాల్గొన్నారు

## చదువుల సరస్వతికి చేయూతనందించిన జే.డీ ఫౌండేషన్



భద్రాచలం, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : బాలికా విద్యను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని మరోసారి నిరూపించారు జేడీ ఫౌండేషన్ భద్రాచలం వారు. భద్రాచలం కి చెందిన పాత్ర మానస 2020 వ సంవత్సరంలోఎంసెట్ అత్యంత ప్రతిభ కనబరిచి వరంగల్ కాకతీయ ఇంజనీరింగ్ కాలేజి నందు అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో జేడీ ఫౌండేషన్ సంప్రదించగా కుమారి మానసకి అడ్మిషన్ ఫీజు చెల్లించి కాలేజీలో చేర్పించిన విషయం విధితమే, తదుపరి స్మార్ట్ ఫోన్, పుస్తకాలు ఇతర అవసరాలు కూడా తీర్చుకుంటూ వచ్చారు మొదటి రెండు సంవత్సరాలు 8.8%తో మానస ఉత్తీర్ణ సాధించింది. మూడో సంవత్సరంలో ప్రాక్టికల్స్ కి లాప్టాప్ తప్పనిసరి కావడంతో జెడి ఫౌండేషన్ కోరగా హైదరాబాద్ కి చెందిన ఎన్వి లక్ష్మి ఫౌండేషన్ వారు ముందుకు రావడంతో కుమారి మానస పుట్టినరోజు సందర్భంగా లాప్టాప్ ఎన్, వి, లక్ష్మీ ఫౌండేషన్ డైరెక్టర్ పౌలమి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ మోహన్ నిష్టల మాట్లాడుతూ చదువు లో ప్రతిభ కనబరిచే పేద బాలికలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని మాకు ఇటువంటి అవకాశాన్ని అందించిన జెడి ఫౌండేషన్ కి , జేడీ లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ మాట్లాడుతూ తాము అడగగానే లాప్టాప్ అందించిన ఎన్. వి. లక్ష్మి ఫౌండేషన్ వారికి ,ఈ చిన్నారి చదువు కి. పలు రకాలుగా చేయూత నిస్తున్న అడ్డగళ్ల శివాజీ, కోడి సత్యమూర్తి ,ఎక్స్ట్రా మైల్ సంస్థ నాగ మోహన్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కుమారి మానస మాట్లాడుతూ తనలాంటి బాలికలను ప్రోత్సహిస్తున్న జేడీ ఫౌండేషన్ చైర్మన్ జేడీ లక్ష్మీనారాయణ కి ,మురళీమోహన్ కుమార్ కి ,ఇతర దాతలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపింది.

## ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొమరారం కేంద్రంగా

# నూతన మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్

ఇల్లందు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో ఫిబ్రవరి 1 తారీకు నుండి ఇల్లందులో రెవిన్యూ డివిజన్ గా కొమరారం బోడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో భాగంగా ఆదివారం 19వ రోజు వాంకుడోత్ శంకర్ అధ్యక్షత వహించి .అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు. డివిజన్ నాయకులు కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ. ఎదలపల్లి సావిత్రి. పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే 19రోజులుగా సాగుతున్న ఈ దీక్షకు అశేష ప్రజానీకం నుంచి వస్తున్నటువంటి మద్దతును చూసి ఈ పోరాటాలను మరింత బలోపేతం చేయాలని ఈ పోరాటంలో మహిళలే కీలక భాగస్వామ్యం కావాలని ఆదివారం దీక్షలో కూర్చున్న మహిళలను ఉద్దేశించి వారిని పోరాటపటిమలో మలపడం కోసం చాకలి ఐలమ్మ వారసత్వం కలిగిన తెలంగాణ జిల్లా మనది ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొమరారం మండలం సాధించేంతవరకు పోరాటంలో మహిళల పాత్ర కీలకం కావాలని వారు పిలుపునిచ్చారు. ఆదివారం దీక్షా కార్యక్రమంలో మహిళలు కూర్చోవడం ప్రత్యేకం పోలేపల్లి నాగలక్ష్మి. తనకం



పద్మ, ఏర్ప సమ్మక్క, గరుడ పల్లి స్వర్ణ, అల్లి కరుణ, కొరం రాణి, పల్లె మల్లికాంబ, మునిగాల సౌందర్య, ముద్దుశెట్టి లక్ష్మీ, ఆకారపు అస్మిత, ధరావత్ మాధవి, కుంజా సుమలత, పైన తెలిపిన వారందరినీ ఆదివారం దీక్షా కార్యక్రమంలో దండలు వేసి దీక్షలో కూర్చోపెట్టిన సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకురాలు ఎదలపల్లి సావిత్రి పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు, బాదావత్ సాల్ కి అజ్మీరమంగా ఏనుగుల హైమావతి ఏనుగుల రజిత బుర్ర ఉపేంద్ర కోడి సుజాత నాళీ కృష్ణవేణి దొంతు మౌనిక సమ్మెట యమున భానోత్ రాంబాయి రణం పద్మ బాదావత్ లక్ష్మి ఆవునూరు సింధు భూక్యచాంది లు దీక్ష లో కూర్చున్న వారికి దండలు వేసి దీక్షను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు భూక్యా పాష. పి వై ఎల్ జిల్లా నాయకులు ధరావత్ దేవా. పి వై ఎల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్. ప్రాంతీయ కమిటీ నాయకులు తనకం సత్యం. కుంజ సమ్మయ్య. అలవాల కోటేష్ కొమరారం గ్రామస్తులు పల్లె రాములన్న. దొంతు నారాయణ ఆకారపు ప్రవీణ్.కిషన్. వెలిమిశెట్టి వెంకటయ్య గుగులోతు రాంచంద్ సపావట్ భీముడు అల్లి శీను అజ్మీర సక్రాం గూగులోత్ మంగు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : చత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి దయాకర్ రావు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం హిందూ వాహిని అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని అన్నారు.శివాజీ మహ రాజ్ చరిత్ర స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలను గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని గుర్తు చేశారు.పిల్లలకు తల్లులు బాల్యం నుండే శివాజీ మహారాజ్ ఆశయాలను బోధించాలని విజ్ఞప్తి చేశారు. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో చెడు వ్యసనాలకు యువత బానిసలుగా మారకుండా ధర్మ రక్షణ కొరకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఈజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ హరి ప్రసాద్, ఆర్ బి ఎస్ జిల్లా సభ్యుడు కిషోర్ రెడ్డి, జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ చలువాది సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,కౌన్సిలర్ గుగులోత్ శంకర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు ముత్యం మహేష్ గౌడ్, జిల్లా కో కన్వీనర్ పన్నీకర బంటి, తూర్పాటి మెండిస్,అన్నారపు మధు, కిన్నెర ముఖేష్,శీలం సంతోష్,గండి రమేష్, కాగు నవీన్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**రాయపర్తిలో...**

శ్రీ సంత్ సేవాలాల్ మేరా మా యాడి దేవాలయ నిర్మాణం కోసం ఈనెల 26 వ తేదీన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే భూమి పూజ



కార్యక్రమంలో లంబాడ జాతి అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని పంచాయతీ గ్రామీణ అభివద్ధి , గ్రామీణ నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సేవాలాల్ మేరా మా యాడిల విగ్రహ ప్రతిష్టాపన 284 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలుహాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ రైతుబంధు మండలం కోఆర్డినేటర్ సురేందర్ రావు జిల్లా టిఆర్ఎస్ నాయకులు సుధీర్ రెడ్డి ఎంపీటీసీ లు సర్పంచులు వివిధ గ్రామాల నుండి బంజారా సోదరి సోదరులు పాల్గొన్నారు.

## నేడు శివపార్వతుల కళ్యాణం జాతర మహోత్సవం



వికారాబాద్, ఫిబ్రవరి 19 మనం న్యూస్:ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్,వివిధ గ్రామలలో సోమవారం నాడు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం ,జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం



తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : తొర్రూరు మండల కేంద్రంలో పాటిమీద బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంపేతముగా నిర్వహించిన ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరు నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి ఉపాధ్యక్షులు ఉప్పోజు రామేశ్వరాచారి బోగోజు సదానందాచారి పబ్బోజు వెంకటా చారి సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసా చారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు మీది కమిటీ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వైదిక నిర్వహణ దేవస్థాన ఆస్థాన పౌరోహితులు లలితాంబిక వేద విద్యాలయ ప్రధానోపాధ్యాయులు మహబూబాబాద్ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశార్యులు మరియు వారి శిష్య బృందం ఆలయ అర్చకులు రాగి భాస్కరాచారి రామగిరి విక్రం శర్మ వీరందరితో కళ్యాణ మహోత్సవము భక్త సమూహముతో భక్తి శ్రద్ధలతో నిబద్ధతతో కూడిన శాస్త్రోక్తముగా కళ్యాణము జరిపించడంజరిగినది మూలవిరాట్ ఉత్సవ విగ్రహాలకి పట్టు వస్త్రాలు సంగారెడ్డి రాహుల్ హరిత దంపతులు మరియు స్వామివారికి అమ్మవారికి మంగళ సూత్రాలు రాగి చక్రధర చారి మణెమ్మ దంపతులు మల్యాల వీరభద్ర చారి ఉమారాణి దంపతులు ఇటికెల అశోక్ కుమార్ జ్యోతి దంపతులు స్వామి వారికి మంగళ సూత్రాలు అందజేశారు ప్రసాద వితరణ ఇటికేల సత్యనారాయణ చారి రజిత దంపతులు అందచేసినారు కళ్యాణ మహోత్సవము భక్త సమూహముతో భక్తి శ్రద్ధలతో నిబద్ధతతో కూడిన శాస్త్రోక్తముగా కళ్యాణము జరిపించనైనది కళ్యాణము అయిన అనంతరము తీర్థ ప్రసాద వితరణ ఆర్థిక సహాయము అందించిన దాతలకు పసుపు కుంకుమతో జాకెట్ ముక్కలు టవల్స్ శాలువా మెమెంటో తో సన్మానించడం జరిగింది.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు



బచ్చన్నపేట, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : మండలంలోని కొడవటూరు స్వయంభు సిద్దేశ్వరుడి బ్రమ్హోత్సవాలు ఆదివారం తో ముగిశాయి. ఆదివారం సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, ఆలయ ఈవో చిందం వంశీ విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 16 తారీఖు నుండి నాలుగురోజుల పాటు జరిగిన అంగరంగ వైభవంగా జరిగిన ఉత్సవాలు ఆదివారం తెల్లవారు జామున అగ్నిగుండాల ప్రవేశంతో ముగిశాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరిగాయన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కల్యాణ మెత్సవంకు అశేష జనం హాజరయ్యారన్నారు. ఈ మెత్సవం కారక్రమంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చుసిన పోలీస్ సిబ్బందికి, వైద్య, ఎన్‌సిసి విద్యార్థులకు, ఎలక్రిసిటి, డెకరేషన్, పంచాయతీ సభ్యులకు, ఆలయ కమిటి, ఇతరత్ర సహకారాలు అందించి వారందరికీ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాప్రస్థానం యాత్రకు బ్రేక్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లాలో వై.ఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రకు 241వ రోజు మరోసారి బ్రేక్ పడింది.ఫిబ్రవరి 18 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ లో వై.ఎస్.షర్మిల మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ భారాస శ్రేణులు మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో షర్మిలపై ఎస్సీ , ఎస్టీ , కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఆదివారం తెల్లవారు జామునుండే భారాసా శ్రేణులు షర్మిల బస చేసిన ప్రాంతం మహబూబాబాద్ మండలం బేతాలు శివారుకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. భారాస శ్రేణుల నినాదాలతో షర్మిల బస చేసిన ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. షర్మిల వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం భజన తండా వద్ద 365 జాతీయ రహదారి పై ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో బారాస శ్రేణులు భారీ రాస్తారోకో , ధర్నా చేపట్టి షర్మిల ఫ్లెక్సీలను ధగ్గం చేశారు. శ్రేణులు షర్మిల బస చేసిన గూడారాలపై దాడి చేస్తారోమోనని ....ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరుగా కుండా పోలీసులు భారీగా మోహరించారు. పరిస్థితి ఉధృతంగా మారి చెయ్యి దాటిపోయే పరిస్థితి కనిపించడంతో కోర్ట్ ఉత్తర్వులను ధిక్కరించి షర్మిల.... ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో షర్మిల యాత్రకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు.షర్మిల బస్సు లో ఉండటంతో షర్మిల ను అదుపులోకి తీసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. చివరకు బస్సు ని తరలిస్తామని పోలీసులు షర్మిల సిబ్బందిని హెచ్చరించడంతో షర్మిల బస్సు తలుపులు తీసింది. దీంతో పోలీసులు షర్మిలను అరెస్టు చేసి హైదరాబాద్ కు పోలీస్ వాహనంలో తరలించారు.

# మహబూబ్‌నగర్‌లో అధునాతన క్రికెట్ స్టేడియం...

## - జీబీపీఎల్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్





మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19, మనం బ్యూరో: మహబూబ్‌నగర్ పట్టణంలో త్వరలోనే అధునాతన క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తామని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ 284వ, జయంతి సందర్భంగా జిల్లా క్రికెట్ స్టేడియంలో గోర్ బంజాబా ప్రీమియర్ లీగ్ (జీబీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు ఆయన బ్యాటింగ్ చేశారు. అనంతరం మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న జిల్లా క్రికెట్ స్టేడియాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు నూతనంగా అత్యంత అద్భుతంగా అన్ని హక్కులతో ఆధునిక క్రికెట్ స్టేడియాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌ను క్రీడాకారులకు స్వర్గధామంగా మారుస్తామన్నారు. గిరిజన సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి చేపట్టినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో 2000 గజాల స్థలంలో బంజారా భవన్, సేవాలాల్ విగ్రహ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గిరిజన విద్యార్థులకు వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 12 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో బంజారా భవన్ లో ఏర్పాటుచేసిన సేవాలాల్ విగ్రహాన్ని ప్రతి గిరిజనుడు చూడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ కౌన్సిలర్లు బంజారా నేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## కాకతీయ పురస్కారం అందుకున్న ఈవీ శ్రీనివాస్ రావు



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణరాష్ట్రపాలకవర్గసభ్యులు, సామాజిక వేత్త ఈవి శ్రీనివాస్ రావు అవధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ, మాజీ సిబిఐ జెడి అధికారి వివి లక్ష్మినారాయణ, రిటైర్డ్ ఐపిఎస్ అధి కారి, మాజీ ఎమ్మెల్యే, అటల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ప్రాచిశుక్లా జీ చేతుల మీదుగా మహా శివరాత్రి సందర్భంగా కాకతీయ పురస్కారం ను అందుకున్నారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటుకు కషి చేస్తా



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : శ్రీ ఛత్రపతి శివాజీ యువసేన రాజు పటేల్ ఆధ్వర్యంలో నిర్భహించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిధిగా హాజరై ఛత్రపతి శివాజీ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ పౌరుషానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అని ఆయన పరిపాలన విధానం రాజనీతిని ఎమ్మెల్యే కొనియాడారు శివాజీ మహరాజ్ ఏ ఒక్క కులానికి మతానికి సంబంధించిన వారు కాదని అందరి వారు అని ఎమ్మెల్యే అన్నారు.ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానన్నారు. రాజు పటేల్ గత ఆరు సంవత్సరాల నుండి శివాజీ మహరాజ్ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా అభినందించారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి, రైల్వే జెడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల సునీల్ డివిజన్ అధ్యక్షులు సోల రాజు, టెంపుల్ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, శివాజి మహరాజ్ యువసేన యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరభద్రుని కల్యాణం

## - శైవ క్షేత్రాల్లో శివరాత్రి జాగరణ
## - జాతరకు పోటెత్తిన భక్తజనం



కురవి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కురవి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం వేడుక శనివారం రాత్రి . గ0'12 -43 నిమిషాలకు 18న శనివారం నిమిషాలకు తెల్లవారితే ఆదివారం వైభవోపేతంగా వేదప ఒడితుల మంత్రోచ్చరణ మధ్య కళ్యాణం లో మాం గల్యధారణ కార్యక్రమం నిర్వహించారు కళ్యాణ



మండపాన్ని విద్యుత్ కాంతులు పూలమాలలతో బహు అందంగా అలంకరించారు కళ్యాణం చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తజనం పోటెత్తారు రాత్రి అంతా కొరివి లో జాతర జరి గింది అనంతరం కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు మంగళ ధర కార్యక్రమం చూస్తూ భక్తులు పరవశించిపోయారు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ని కనులారా భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు కళ్యాణం అనంతరం స్వామివారిని కురవి క్షేత్రంలో గ్రామ సేవలు నిర్వహించారు జాతర భక్తులకు కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు భారీ భద్రత ఏర్పాటు చేశారు భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు భక్తులకు సౌకర్యం కల్పించారు ఆలయ నిర్వాహకులు స్వామివారి దర్శనం కోసం భక్తులకు లైన్లు ఏర్పాటు చేశారు జాతరకు వచ్చే భక్తులకు వైద్య సౌకర్యం కల్పించేందుకు వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.



# ప్రశాంతంగా కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

కరీంనగర్‌బ్యూరో,ఫిబ్రవరి19(మనంన్యూస్): ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా 4వరోజు అదనపు అభ్యర్థులకు ఆదివారం శారీరక సామర్థ్య, దేహదాఢ్య పరీక్షలు సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం (సిటిసి)లో ప్రశాంతంగా జరిగాయి. పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ప్రత్యక్ష్య పరిశీలనలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. తొలుత పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ధృవపత్రాల పరిశీలన, రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్, రిస్ట్ బ్యాండ్ టాగింగ్, ఆర్ఎఫ్ఐడి బిబ్ జాకెట్లను ధరింపజేశారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ఒకగంటముందే నుండి తరలివచ్చారు. అభ్యర్థులను ఒక క్రమపద్ధతిలో ఉంచేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. పురుషులు 1600మీటర్లు, మహిళలు 800 మీటర్ల పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలతోపాటు లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పరీక్షలను నిర్వహించారు. అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్షలు జరుగుతున్న సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం(సిటిసి) ఆవరణలో షామియానాలు, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. ఆదివారంజరిగిన శారీరక సామర్థ్య పరీక్షలకు 1326 మంది హాజరుకావాల్సి ఉండగా 211 మంది గైర్హాజరయ్యారు. హాజరైన 1082 మందిలో 357 మంది అర్హత సాధించారు. 725 మంది అర్హత సాధించలేకపోయారు. మరో 33 మంది అనారోగ్యకారణాలు చూపుతూ ధృవపత్రాలను సమర్పించారు. వైద్యుల పరిశీలన అనంతరం పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు సదరు అభ్యర్థులకు ఇతర తేదీలలో హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఎసిపిలు కాశయ్య, కె శ్రీనివాస్, సత్యనారాయణ, కరుణాకర్ రావు, సత్యనారాయణ, సి.ప్రతాప్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మునిరామయ్య, సూపరింటెండెంట్ ఏవిఎన్ చారి, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు మాధవి, బి సంతోష్ కుమార్, యం రవికుమార్, కరుణాకర్, రవీందర్, కె సురేష్, స్వర్ణజ్యోతి, ఆఐలు సురేష్, జానీమియా, రమేష్, మురళి, మల్లేశంలతోపాటుగా మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.





# బంజార సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

గార్ల, ఫిబ్రవరి 19 (మనం ప్రతినిధి): బంజార జాతి సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, సమాజ అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం గార్ల మండల పరిధిలోని పూమ్యా తండా గ్రామంలో గిరిజన గోర్ బంజారాలు ఘనంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ హాజరయ్యారు. బంజారా మహిళలు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి డీజే చప్పులతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికి గార్ల పట్టణ పురవీధులగుండా ఊరేగింపుగా పూమ్యా తండ గ్రామానికి చేరుకొని ఆంజనేయ స్వామికి గోర్ బంజారాలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం బంజారాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనల ను ప్రతి ఒక్కరు ఆచరించాలని, మానవ నాగరికత పరిమాణ క్రమంలో అనేక మార్పులు చెందుతూ వస్తుందని, కాలంతో పాటు భాషా వస్త్రాదారణ అలవాట్లు మారుతున్నాయని అన్నారు. సమాజంలో ప్రజలు సన్మార్గంలో పయనించడానికి కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు నెలకొల్పారని అన్నారు. మన ఆచార వ్యవహారాలు ఆహారపు అలవాట్లను భాషను మరచి పోవడం అంటే కన్నతల్లిని సంస్క ృతిని మర్చిపోవడమేనని అన్నారు.బంజార సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సేవాలాల్ మహారాజ్ చూపించిన సన్మార్గంలో నడవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఆచార సంప్రదాయాలకు సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కోరికలే అనర్థాలకు మూలం కాబట్టి చెడు ఆలోచనలు కోరికలను మంటలో దహింప చేయడమే భోగ్ బండారో అని గిరిజన ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పూమ్యతండ గ్రామస్తుల కోరికమేరకు ఆంజనేయ స్వామి గుడిలో ట్రయల్స్ వేయడానికి 50 వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ నాయక్ యూత్ సైన్యం మండల అధ్యక్షుడు గుగులోతు సాయికుమార్, హరి నాయక్, కిషన్, ఈశ్వర్ ,శివ ,ఇస్లావత్ మోహన్, గుగులోతు వెంకన్న ,ఇస్లావత్ రావుజి, బానోత్ హరియా, బానోతు శ్రీను ,మూడు జ్యోతి, మూడు సురేష్, మూడు రాజేష్, గుగులోతు రమేష్, ధరంసోత్ వెంకటేష్, మూడు శంకర్, ఇమ్రాన్ పఠాన్, పాషా ,శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఛత్రపతి శివాజీని బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుంది

తిమ్మాపూర్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్)ఛత్రపతి శివాజీ బీజేపీ రాజకీయ లబ్ది కోసమే వాడుకుంటుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో 393వ జయంతి కి ముఖ్యఅతిథి గా హాజరై అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివా ళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూసనాతన ఆధిపత్య వర్గం శివాజీ మహారాజ్ ని ముస్లిం వ్యతిరేకిగా ఒకే మతానికి ప్రాధాన్యత ఇచ్చిన వాడిగా చిత్రికరించిందని అన్నారు. బీజేపీ రాజకీయ లబ్ది కోసమే వాడుకొని లబ్ది పొందుతుందని అన్నా రు. శివాజీ మహారాజ్ దేశంలోనే గొప్ప లౌకిక వాది అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ని స్ఫూర్తి గా తీసుకొని దేశంలో బెహన్ కుమారి మాయా వతి నేత్రుత్వంలో తెలంగాణ లో ప్రవీణ్ కుమార్ నేత్రుత్వం లో బహుజన రాజ్యం ను సాధిస్తామని అన్నారు. బీసీ లకు బీజేపీ తెరాస పార్టీ లు తీరని అన్యాయం చేస్తున్నాయి అని అన్నారు. బీజేపీకి బీసీ ల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. బారాస కి బీసీ ల పట్ల చిత్తశుద్ధి ఉంటే జర్ఖండ్, తమిళనాడు ఛతిశ్ గడ్ రాష్ట్రంలలో పెంచినట్లు బీసీ రిజర్వేషన్ లను 52 శాతం కి పెంచా లని అయన డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ బండపెల్లి శ్రీకాంత్, అసెంబ్లీ ఇంచార్జ్ కుమ్మరి సంపత్, అసెంబ్లీ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్, మాతంగి మల్లేశం, కోశాధికారి ఎగొళ్ళపు వెంకన్న గౌడ్, మహి ళా కన్వీనర్ జెరిపోతుల సుమలత, మండల అధ్య క్షులు దాసరి కొమురయ్య పద్మశాలి, ఉపాధ్యక్షులు ఆరెల్లి రాజు, సెక్టార్ అధ్యక్షులు సాయి కృష్ణ, ఎల్కపెల్లి రమాకాంత్, రుద్రారం ప్రశాంత్,బూత్ కమిటీ అధ్యక్షుడు రుద్రారం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 19 (మనం న్యూస్)ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో మహా శివరాత్రి లో భాగంగా ఆలయ పురోహితులు విఠల్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం జరుగగా స్వామికి గ్రామ సర్పంచ్ పల్లె నర్సింహా రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం జాతరతో మహా శివరాత్రి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలతోపాటుచుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో కళ్యాణం లో పాలుగొని స్వామిని దర్శంచుకొని తీర్థప్రసా దాలు స్వీకరించి అన్నదానకార్యక్రమాలలో పాలుగోన్నారు .ఈ కార్యక్రమం లోఆలయ కమిటీతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# కాచాపూర్‌లో శక్తి కేంద్రా కార్నర్‌ల సమావేశం




శంకరపట్నం, ఫిబ్రవరి19(మనం న్యూస్ )శంకరపట్నం మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఎలకపల్లి సంపత్ అధ్యక్షతన తాడికల్ గ్రామంలో శక్తి కేంద్ర సహాయ ఇంచార్జ్ అధ్యక్షతన వడ్లకొండ రాజేందర్, శక్తి కేంద్ర కార్నర్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన ఆరోపించారు.తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన అంతమయ్యే వరకు బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు.రెతులకు 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తుందని మభ్యపెట్టి బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,జిల్లా కార్య వర్గ సభ్యులు జంగా జైపాల్, అంతం రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పల్కల రాజిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, అర్జున్ ,జాన పట్ల రాజిరెడ్డి,మండల్ నాయకులు మహేందర్ రెడ్డి, సాగర్ ,గ్రామ ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): భారతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు, ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ జాతీయ ఉపాధ్యక్షుడు సిరిపాటి విశాల్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలు ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరిపాటి విశాల్ మాట్లాడుతూ...పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. సాధారణ కుటుంబంలో జన్మించిన శివాజీ తన తల్లి అందించిన స్ఫూర్తితో చత్రపతిగా ఎదిగారని, దేశభక్తి కలిగిన శివాజీ దేశంలోని అన్ని తరగతుల వారి కోసం ధైర్య సాహసాలతో పని చేశారని గుర్తు చేశారు. భారతజాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, యావత్ భారతదేశం మొత్తం చత్రపతి శివాజీని వీరత్వానికి ప్రతీకగా కోలుచుకుంటున్నారని అన్నారు. మొఘలుల దాడుల నుంచి హిందూ మతాన్ని, ధర్మాన్ని రక్షించిన మొధుడాని, హిందూ రాజ్యస్థాపన కోసం అఖరి శ్వాస వరకు పోరాడిన హైందవ ధర్మోద్ధారకుడని కొనియాడారు. దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోని, వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ దళ్ ధర్మ జాగరణ మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరిపాటి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్‌పాల్గొన్నారు.



# ఘనంగా మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

పెద్దవంగర, ఫిబ్రవరి 19 మనం న్యూస్: ప్రజాస్వామ్యంలో హిందూ ధర్మాన్ని హిందూ సంస్క ృతిని హిందూ సమాజాన్ని సంరక్షించిన మరాఠా యోధుడు శివాజీ చత్రపతి మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఆదివారం రోజున మండల కేంద్రంలో యువజన సంఘం నాయకులు నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఏకైక ధీరుడు వీరుడు చత్రపతి శివాజీ అని, రాయగడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ‘చత్రపతి‘ అనే బిరుదును శివాజీ మహారాజ్ కు ఇచ్చారని, హిందువులందరూ శివాజీ చత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పెద్దవంగర ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, యువజన సంఘం నాయకులు ఎదునూరి చరణ్, కళ్యాణ్, ముఖేష్, మహేష్, సంతోష్, పేరం నరేష్, సంఘని శేఖర్, కూతురు అనుదీప్, అనపురం వినోద్, దీకొండ శ్యామ్, దంతాలపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట

## వైఎస్ షర్మిలపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్,ఫిబ్రవరి19(మనంన్యూస్) హైకోర్టు అనుమతితో పోలీసుల అనుమతితో వైఎస్ షర్మిల పాదయాత్ర చేస్తుంటే, అన్యాయంగా అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించి అనేక అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని వైఎస్ఆర్‌టిపిరాష్ట్ర అధికార ప్రతినిధి డా. కే. నగేష్ అన్నారు.స్థానిక నగరంలోనిఆదివారం ప్రెస్ క్లబ్ లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే. నగేష్‌మాట్లాడుతూ పాదయాత్రలో ప్రతిపక్ష పార్టీ అధ్యక్షురాలిగా ప్రస్తుత ప్రజాప్రతినిధుల అవినీతి, భూ కబ్జాలు, ఇసుక దందాలు, కమిషన్ల గురించి వాళ్ళ ప్రజల సమక్షంలో మాట్లాడితే ఓర్చుకోలేక అక్రమ అరెస్ట్ లు చేశారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన షర్మిల ప్రజా ప్రస్థాన యాత్ర కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంటి రాజేశ్వర్, మానకొండూర్ ఇంచార్జ్, ఎస్ కే జావిద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు, రాచమల్ల నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు, పోలు శ్రీనివాస్ జిల్లా కార్మిక అధ్యక్షులు, ఇప్పనపెళ్ళి శేఖర్ మానకిందూర్ మండల అధ్యక్షులు, లొట్టే సంపత్, జిల్లా వై ఎస్ అర్ టి పి కార్మిక నాయకులు, గంది శ్యాం, రాష్ట్ర నాయకులు, పందిల్ల సాయి, మెరుగు శ్రీనివాస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు

కుమ్రంభీం ఆసిఫాబాద్,ఫిబ్రవరి19(మనంన్యూస్)కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగో రోజు నిర్వహించబడిన ప్రయోగ పరీక్షలు సజావుగా ముగిసినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా 12 కేంద్రాల్లో రెండు పూటలా నిర్వహించిన ప్రయోగ పరీక్షలు జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులకు గాను పకడ్బందీగా నిర్వహించబడ్డాయని తెలిపారు. డీఈసీ బృందం కాగజ్ నగర్, ఆసిఫాబాద్ లోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు, సమాధాన పత్రాల కవర్లు, రికార్డులు, ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షా నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 693 మంది విద్యార్థులకు గాను 663 మంది హాజరయ్యారు, 30 మంది గైర్హాజరయ్యారు, మధ్యాహ్నం మొత్తం 442 మంది విద్యార్థులకు గాను 424 మంది హాజరయ్యారు, 18మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల పర్యవేక్షణలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు నైతం శంకర్, తిరుపతి మరియు నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్ బోర్డు నియమావళికి లోబడి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి సంబంధిత నివేదికలు బోర్డుకు పంపించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

వీణవంక- ఫిబ్రవరి19 (మనంన్యూస్) ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామ ఆరె కులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, కక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరె కుల సంఘం ఉపాధ్యక్షులు లకోట వెంకన్న మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ గా ఖ్యాతి పొందిన శివాజీ రాజే బోంస్లే పశ్చిమభారతదేశాన మరాఠా సమ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సమ్రాజ్యాన్ని ఎదిరించారని గుర్తు చేశారు. యువత శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లడే సంపత్‌రావు, మాజీ సర్పంచ్ లకోట రాజవీరు.స్థానిక వార్డు సభ్యుడు భాస్కర్‌రెడ్డి, ఆరెకులసంఘం జిల్లా యూత్ నాయకులు మోర్తాలరఘువరణ్, రాము కృష్ణ, సంతోష్, లోనే రాజు, రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంప్రదాయాలను కాపాడిన మహా వ్యక్తి శివాజీ



ఇల్లందకుంట,ఫిబ్రవరి19( మనం న్యూస్) భారతీయ సంస్క ృతి సంప్రదాయాలను కాపాడిన ఏకైక రాజు చత్రపతి శివాజీ అని ఆరే కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ అన్నారు.శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆరే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జెండాను ఎగరవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగాఎస్ఐ తోట తిరుపతి హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్క ృతి సంప్రదాయాలను కాపాడిన ఏకైక రాజు చత్రపతి శివాజీఅని అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రేరణ కలిగించే వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని శివాజీ పేరు చెబితే శత్రువులు భయపడిపోతారని జిల్లా అధ్యక్షుడు ఇంగిలి రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె యువసేన మండలాధ్యక్షుడు గై కోడి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పారపు వీరన్న, కార్యవర్గ సభ్యులు కొడగాని రవీందర్, గ్రామ వార్డు సభ్యులు ఇంగిలి సంతాజీ, అసాల లక్ష్మయ్య, గారంపల్లి శ్రీనివాస్ ,సామాను మహేందర్, గుజ్జుల సంతోష్ , వీరన్న ,ఇంగే లక్ష్మయ్య, రాములు, మహేందర్, ఆరే యువసేన నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

తొర్రూరు, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో తొర్రూర్ మండల కేంద్రంలోని పాల కేంద్రం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అంతకుముందు పాల కేంద్రం వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా హిందూ వాహిని మానుకోట జిల్లా అధ్యక్షులు ముత్యం మహేష్ గౌడ్ మాట్లాడుతూ విదేశీ దూరక్రమణదారులని తరిమికొట్టి ఎన్నో సంస్థనాలను స్వాధీనం చేసుకొని విజయబావుట ఎగరావేశారని నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకోని ధర్మ రక్షణ, దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమం లో పన్నీకర బంటి తూర్పాటి మెండిస్ అన్నపురపు మధు శీలం సంతోష్ గండి రమేష్, కాగు నవీన్, రవీందర్ నాయక్ సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కమిటీ మరియు తొర్రూర్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

హిందూ వాహిని జిల్లా కో కన్వీనర్ గా పన్నీకర బంటి, తూర్పాటి మెండిస్ తొరూర్ మండల అధ్యక్షుడుగా అన్నపురపు మధు తొర్రూర్ టౌన్ అధ్యక్షుడిగా కిన్నార ముఖేష్ ఎన్నుకోవడం జరిగింది.

## బీసీసీఐని ఒప్పించాడు.. సౌ'స్వ'రాష్ట్రను గెలిపించాడు



న్యూఢిల్లీ: టీమిండియా పేసర్ జయదేవ్ ఉనద్కత్ సారథ్యంలో రంజీ ట్రోఫీ 2022-23 సీజన్ ఛాంపియన్‌గా సౌరాష్ట్ర జట్టు అవతరిం చింది. గత 3 సీజన్లలో ఈ జట్టు ఛాంపియ న్‌గా నిలవడం ఇది రెండోసారి. 2019-20 సీజన్‌లో సైతం ఉనద్కత్ సారథ్యంలో సౌరాష్ట్ర దేశవాలీ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో సౌరాష్ట్ర.. బెంగాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ఓవరాల్‌గా నాలుగోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. సౌరాష్ట్ర తొలిసారి 1935-37 సీజన్‌లో.. ఆతర్వాత 1943-44 సీజన్లో రంజీ టైటిల్‌ను సాధించింది.ఇదిలా ఉంటే, స్వదేశంలో ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లో తొలి రెండు టెస్టుల కోసం ఎంపిక చేసిన టీమిండియాలో సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్‌కు చోటు లభించిన విషయం తెలిసిందే. అయితే వివిధ సమీకరణల దృష్ట్యా రెండు మ్యాచ్‌లో అతనికి తుది జట్టులో స్థానం లభించలేదు. ఈ మధ్యలో తన సొంత జట్టు సౌరాష్ట్ర రంజీ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి మూడో థాట్ పెట్టుకోని ఉనద్కత్.. తనను టీమిండియా నుంచి రిలీవ్ చేయాల్సిందిగా బీసీసీఐ పెద్దలను అభ్యర్థించాడు. తనను రిలీవ్ చేస్తే, తన సౌరాష్ట్ర తరపున ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొంటానని కోరాడు. ఉనద్కత్ విన్నపాన్ని మన్నించిన బీసీసీఐ.. అతను కోరిన విధంగానే టీమిండియా నుంచి రిలీవ్ చేసింది. దీంతో సౌరాష్ట్ర తరపున ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు మ్యాచ్‌కు వేదిక అయిన ఈడెన్ గార్డెన్స్‌లో రెక్కలు కట్టుకుని వాలిపోయాడు ఉనద్కత్. తన సారథ్యంలో సౌరాష్ట్రను రెండోసారి ఛాంపియన్‌గా నిలపడమే లక్ష్యంగా బరిలోకి దిగిన అతను.. అనుకున్న విధంగానే అన్నీ తానై సౌరాష్ట్రను గెలిపించుకున్నాడు. ఫైనల్లో ఏకంగా 9 వికెట్లు (3/44, 6/85) పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సైతం గెలిచాడు. ఉనద్కత్‌కు తన జట్టును గెలిపించుకోవాలన్న తపన, ఆకాంక్షను చూసి క్రికెట్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. జాతీయ జట్టు తరపున ఆడే అవకాశం రాకపోతేనేం, తనకు ఎంతగానో గుర్తింపు తెచ్చిన జట్టుకు ఆడాలన్న అతని కమిట్మెంట్‌కు జేజేలు పలుకుతున్నారు. ఈ సీజన్‌లో కేవలం 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన ఉనద్కత్.. 13.88 సగటున 26 వికెట్లు పడగొట్టాడు.

# ఆసీస్ భరతం పట్టిన జడ్డూ..

### 10 వికెట్లు తీసిన స్పిన్నర్లు
### రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం
### 2-0తో సిరీస్ ఆధిక్యం

న్యూఢిల్లీ: నాలుగు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు మ్యాచ్‌లో టీమ్ఇండియా అనూహ్య రీతిలో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు వెనుకబడిన భారత్.. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేసి మరీ గెలవడం విశేషం. మూడో రోజు తొలి సెషన్‌లో జరిగిన నాటకీయ పరిణామాలే టీమ్ఇండియా విజయానికి సోపానాలుగా మారాయి. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేయగా.. భారత్ 262 పరుగులు చేసింది. దీంతో ఒక్క పరుగు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్ 113 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్ఇండియా నాలుగు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు రవీంద్ర జడేజా (7/42), రవిచంద్రన్ అశ్విన్ (3/59) ఆసీస్ భరతం పట్టారు. ఈ మ్యాచ్‌లో జడేజా 110 పరుగులకు పది వికెట్లు పడగొట్టాడు. ఇవే టెస్టుల్లో అతడి అత్యుత్తమ గణాంకాలు కావడం విశేషం.

**ఒకే ఒక్క సెషన్.. జడ్డూ మాయ**

తొలి రెండు రోజుల ఆటలో భారత్, ఆసీస్ సరిసమాన ప్రదర్శనతో అలరించాయి. అయితే మూడో రోజు తొలి సెషన్ మాత్రం టీమ్ఇండియాదే. మరీ ముఖ్యంగా భారత టాప్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ముందుండి నడిపించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌నట్ 61/1 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్‌కు భారత స్పిన్ ద్వయం అశ్విన్, జడేజా అడ్డుగా నిలిచారు. రెండో ఇన్నింగ్స్లో లక్ష్యం 200 పరుగులు దాటితే కష్టమేననే అంచనాల నేపథ్యంలో ఆసీస్ను 113 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. కాస్త దూకుడుగా ఆడిన ట్రావిస్ హెడ్ (43)ను ఔట్ చేసి అశ్విన్‌ఇవాళ వికెట్ల వేటను ప్రారంభించగా..మిగతా పనిని జడేజా పూర్తి చేశాడు. హెడ్‌తో పాటు లబుషేన్ (35) మినహా ఎవరూ రెండంకెల స్కోరును చేయలేదంటే భారత స్పిన్నర్ల బౌలింగ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోసారి స్టీవ్ స్మిత్ (9)ను అశ్విన్ ఔట్ చేశాడు. చివరి ఐదు వికెట్లను రవీంద్ర జడేజానే పడగొట్టాడు. అందులోనూ నలుగురు ఆసీస్ బ్యాటర్లను క్లీన్‌బౌల్డ్ చేయడం గమనార్హం. ఖవాజా 6, రెన్షా 2, హ్యాండ్స్‌కాంబ్ డకౌట్, అలెక్స్ క్యారీ 7, కమిన్స్ డకౌట్, లయన్ 8, మర్ఫీ 3 పరుగులు సాధించారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో మొత్తం పది వికెట్లూ భారత స్పిన్నర్లే తీశారు.

**పుజారాకు విన్నింగ్ షాట్..**

ఆసీస్ నిర్దేశించిన 115 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. అద్భుతంగా బౌలింగ్ వేస్తున్న లయన్ బంతిని అర్థం చేసుకోవడంలో విఫలమైన టీమ్ఇండియా వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ (1) కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ విఫలమైన రాహుల్‌పై విమర్శల దాడి పెరగడం ఖాయం. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ (31: 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో ఛెతేశ్వర్ పుజారా (31)తో జరిగిన సమన్వయలోపంతో రనౌట్ రూపంలో రోహిత్ పెవిలియన్‌కు చేరాడు. అయితే తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన



విరాట్ కోహ్లీ (20)తో కలిసి పుజారా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయితే మర్ఫీ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన కోహ్లీ స్టంపౌట్ అయిపోయాడు. ఇలా విరాట్ తన టెస్టు కెరీర్లో (180 ఇన్నింగ్స్‌లలో) తొలిసారి స్టంపౌట్ కావడం గమనార్హం. ఇదే క్రమంలో అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్లు కలిపి 25వేల పరుగులను పూర్తి చేశాడు. తర్వాత బ్యాటింగ్కు వచ్చిన శ్రేయస్ (12) వేగంగా ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. శ్రీకర్ భరత్ (23)తో కలిసి మరో వికెట్ పడనీయకుండా పుజారా జట్టును విజయతీరాలకు చేర్చాడు. విన్నింగ్ షాట్ కూడా పుజారాదే కావడం విశేషం. వందో టెస్టు మ్యాచ్ ఆడుతున్న పుజారాకు ఇదొక విన్నింగ్ గిఫ్ట్. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన బాధలో ఉన్న పుజారాకు మ్యాచ్ విజయం ఊరటనిచ్చింది. ఆసీస్ బౌలర్లు లయన్ 2, మర్ఫీ ఒక వికెట్ తీశారు.

**తొలి హీరో అక్షర్ పటేల్..**

భారత్ విజయానికి పునాది వేసింది మాత్రం అక్షర్ పటేల్ ఇన్నింగ్సే.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 263 పరుగులకు దగ్గరగా భారత్ వచ్చిందంటే దానికి కారణం అక్షర్. 139 పరుగులకే ఏడు వికెట్లు పడిన వేళ.. అశ్విన్ (37)తో కలిసి అక్షర్ పటేల్ (74) హాఫ్ సెంచరీ సాధించి జట్టును గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టాడు. లేకపోతే టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో త్వరగా ఆలౌటై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. విరాట్ కోహ్లీ(44),రోహిత్ శర్మ (32) కూడా కీలకమైన పరుగులు రాబట్టారు. ఈ ఇన్నింగ్స్‌లోఆసీస్ బౌలర్‌లయన్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

## దూకుడుగా ఆడతారని ఊహించాం

### అందుకే అలా ప్లాన్ వేశాం కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఢిల్లీ వేదికగా ఆసీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్ ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయ ంలో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ఆధిక్యం సంపాదించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ మాట్లాడాడు. 'మాకు అద్భుతమైన విజయం లభించింది. నిన్న మేం కాస్త వెనకబడ్డా ఈ రోజు తిరిగి పుంజుకుని మ్యాచ్ చేజిక్కించుకున్నాం. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ కంటే ఒక పరుగు తక్కువ చేసినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మేమే చివరిగా బ్యాటింగ్ చేయాల్సి ఉన్నందున వెనుకబడ్డమేమోనని భావించా. మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఈ రోజు మొదటి సెషన్‌లో 9 వికెట్లు తీయడం అభిన ందనీయం. దీంతో అందుకు తగ్గట్టుగా సన్నద్ధమయ్యాం. బౌలింగ్ విషయంలో వారికి స్వేచ్ఛనిచ్చా. జడేజా, విరాట్ కోహ్లీ.. అక్షర్ పటేల్, అశ్విన్ నెలకొల్పిన భాగస్వా మ్యాలు మాకు చాలా బాగా ఉపయోగపడ్డాయి. ఈ పిచ్‌పై 100 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం అంత సులభంగా కాదు' అని రోహిత్ శర్మ వివరించాడు.

**అక్కడే మ్యాచ్‌పై పట్టు కోల్పోయాం: కమిన్స్**

'మొదటి ఇన్నింగ్స్‌లో 260 మంచి స్కోరు అనుకున్నాను. మా ఆటగాళ్లు బాగా పుంజుకున్నారు. కానీ, భారత్ బాగా బ్యాటింగ్ చేసింది. ఒకట్రెండు మంచి భాగస్వామ్యాలతో 260 మార్కును చేరుకోవచ్చు. మొదటి ఇన్నింగ్స్ వరకు సమంగా ఉన్నాం. తర్వాత మేం మ్యాచ్‌పై పట్టుకోల్పోయాం. దీనికంటే భిన్నంగా ఏం చేయొచ్చు అనే దానిపై, షాట్ల ఎంపికపై మేం సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. రెండు మ్యాచ్‌లలో.. ముఖ్యంగా ఈ మ్యాచ్‌లో ఓటమి పాలుకావడం నిరాశకు గురి చేసింది' అని ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు.

**నా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడాలనుకోవద్దు: జడేజా**

మ్యాచ్‌లో పది వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రవీంద్ర జడేజా మాట్లాడాడు. 'నేను నా బౌలింగ్‌ను ఆస్వాదిస్తున్నానని అనుకుంటున్నాను. ఈ వికెట్లు నాకు సరిపోతాయి. ఎందుకంటే ఒక్కోసారి బంతి అనూహ్యంగా తిరిగితే కొన్నిసార్లు తక్కువగా స్పిన్ అవుతోంది. వారు (ఆస్ట్రేలియా బ్యాటర్లు) స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడతారని, పరుగులు కోసం చూస్తున్నారని నాకు తెలుసు. కాబట్టి నేను వికెట్లను లక్ష్యంగా చేసుకొని బౌలింగ్ చేశా. ఆసీస్ ఆటగాళ్లు తప్పు చేస్తే నాకు అవకాశం దొరుకుతుంది. ఈ రకమైన విక్పె నా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడాలనుకోవద్దు' రవీంద్ర జడేజా వివరించాడు.

# గర్జించిన వెటరన్ సింహాలు..


### న్యూజిలాండ్‌ను మట్టికరిపించిన ఇంగ్లండ్

న్యూజిలాండ్: బజ్‌బాల్ విధానాన్ని అవలంభించి ఇంగ్లండ్ జట్టు మరో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు న్యూజిలాండ్ గడ్డపై అడుగుపెట్టిన ఇంగ్లండ్.. తొలి టెస్టులో ఆతిథ్య జట్టును 267 పరుగుల తేడాతో మట్టికరిపించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోని దూసుకెళ్లింది. నాలుగు రోజుల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించింది. ముఖ్యంగా ఇంగ్లండ్ వెటరన్ పేసర్లు ఆండర్సన్, బ్రాడ్ ఆకాశమే హద్దుగా చెలరేగి, న్యూజిలాండ్‌కుముచ్చెమటలు పట్టించారు.ఈ మ్యాచ్‌లో ఆండర్సన్ 7 వికెట్లతో విజృంభించగా.. బ్రాడ్ 5 వికెట్లతో చెలరేగాడు. ముఖ్యంగా ఈ వెటరన్ పేస్ ద్వయం రెండో ఇన్నింగ్స్‌లో నిప్పులు చెరిగారు. బ్రాడ్ 4, ఆండర్సన్ 4 వికెట్లు



పడగొట్టి కివీస్ పతనాన్ని శాశించారు. బ్రాడ్ పడగొట్టిన 4 వికెట్లు క్లీన్‌బౌల్డ్‌లు కావడం మరో ఆసక్తికర విషయం. ఇంగ్లండ్ నిర్దేశించిన 393 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఆండర్సన్, బ్రాడ్ ధాటికి 126 పరుగులకే కుప్పకూలి దారుణ ఓటమిని మూటగట్టుకుంది.అటాకింగ్ ఫార్ములాను అమలు చేసిన ఇంగ్లండ్ మరోసారి సక్సెస్ సాధించింది. ఆండర్సన్, బ్రాడ్‌తోపాటు ఓలీ రాబిన్సన్, జాక్ లీచ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. కివీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో డారిల్ మిచెల్ (57 నాటౌట్) అర్ధసెంచరీ సాధించగా.. టామ్ లాథమ్ (15), బ్రేస్వెల్ (25) మాత్రమే రెండంకెల స్కోర్ సాధించారు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 325/9 స్కోర్ వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులకు ఆలౌటైంది. 19 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ 374 పరుగులకు ఆలౌటై, ప్రత్యర్థి ముందు 393 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. భారీ లక్ష్య ఛేదనలో తడబడిన న్యూజిలాండ్ 126 పరుగులకే ఆలౌటై 267 పరుగుల తేడతో ఓటమిపాలైంది.ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో బెన్ డక్కెట్ (84), హ్యారీ బ్రూక్ (89) భారీ అర్ధశతకాలతో చెలరేగగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ బ్లండెల్ (138) సెంచరీతో, కాన్వే (77) హాఫ్ సెంచరీతో మెరిశారు. అనంతరం ఇంగ్లండ్ సెకెండ్ ఇన్నింగ్స్ లో రూట్ (57), హ్యారీ బ్రూక్ (54), ఫోక్స్ (51) హాఫ్సెంచరీలతో రాణించగా.. కివీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో డారిల్ మిచెల్ (57 నాటౌట్) ఒక్కడే హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు.ఈ మ్యాచ్ మొత్తంలో న్యూజిలాండ్ బౌలర్లు వాగ్నర్ 6, టిక్నర్ 4, కుగ్గెలిన్ 4, బ్రేస్వెల్ 3, సౌథీ 2 పడగొట్టగా.. ఇంగ్లండ్ బౌలర్లలో ఆండర్సన్ 7, బ్రాడ్ 5, రాబిన్సన్ 5, జాక్ లీచ్ 2, స్టోక్స్ ఓ వికెట్ పడగొట్టాడు. ఇదిలా ఉంటే, ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ ఫిబ్రవరి 24 నుంచి వెల్లింగ్టన్ వేదికగా జరుగనుంది.

## కేజీయఫ్ స్ఫూర్తితోనే ఉపేంద్ర 'కబ్జా'



నటుడు ఉపేంద్ర, శ్రియ జంటగా కన్నడంలో నటించిన చిత్రం కబ్జా. సుదీప్ ముఖ్యపాత్ర పోషించారు. కాగా నటి శ్రియ వివాహానంతరం నటించిన చిత్రం ఇది. కన్నడ దర్శకుడు ఆర్ చంద్రు స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కన్నడం, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ శుక్రవారం సాయంత్రం చెన్నైలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దర్శక నిర్మాత చంద్రు, నటి శ్రియ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. ఇది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1970 ప్రాంతంలో జరిగే గ్యాంగ్‌స్టర్ కథా చిత్రమని చెప్పారు. కేజీఎఫ్ చిత్రం చూసి తాను ఆశ్చర్యపోయానన్నారు. ఆ చిత్ర స్ఫూర్తితోనే కబ్జా చిత్ర కథను తయారు చేసినట్లు చెప్పారు. తను ఇంతకుముందు 11 చిత్రాలు రూపొందించానని ఇది తనకు 12వ చిత్రం అని చెప్పారు.నటుడు ఉపేంద్ర అంటే అభిమానమని, ఆయన చిత్రం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా సుదీప్ పాత్ర చిన్నదైనా చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. నటి శ్రియ చిత్రంలో అద్భుతంగా నటించారని అన్నారు. నటి శ్రియ మాట్లాడుతూ.. తమిళనాడు చాలా నచ్చిందని.. చెన్నై అంటే చాలా ఇష్టం అని పేర్కొన్నారు. శివాజీ చిత్రంలో రజనీకాంత్ సరసన నటించడం మంచి అనుభవం అని తెలిపారు. ఆయన నటన, నిరాడంబరత, అందరితో కలిసి మెలిసి నడుచుకునే ప్రవర్తన స్ఫూర్తిదాయకమన్నారు.లైట్‌మ్యాన్ నుంచి అందరికీ నమస్కారం పెట్టే సంస్కారం రజనీకాంత్‌దే అన్నారు. అలాంటి వారితో నటించడానికి ఎవరికైనా ఇష్టమేనని తెలిపారు. తానూ మళ్లీ రజనీకాంత్‌కు జోడీగా నటించాలని కోరుకుంటున్నానన్నారు. ఇప్పుడు భాష భేదం లేదని.. మంచి కథా చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఈ కబ్జా చిత్రం కూడా పాన్ ఇండియా చిత్రంగా విడుదల కానుందని, ఇందులో నటించటం మంచి అనుభవంగా పేర్కొన్నారు.

## నిర్మాతల మండలి అధ్యక్షుడిగా కేఎల్ దామోదర్ ప్రసాద్



ఆదివారం జరిగిన తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎన్నికల్లో అధ్యక్షుడిగా కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గెలిచారు. ప్రత్యర్థి జెమిని కిర్ప 24 ఓట్ల తేడాతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. 339 మంది సభ్యులు ఆయనకు ఓటేశారు. ఉపాధ్యక్ష పదవికి వై.సుప్రియ, కె. అశోక్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా టి.రామ సత్యనారాయణ, సెక్రటరీగా టి.ప్రసన్న కుమార్ (397 ఓట్లు), వై.వి.ఎస్. చౌదరి (380 ఓట్లు), జాయింట్ సెక్రటరీగా భారత్ చౌదరి (412 ఓట్లు), నట్టి కుమార్ (247) గెలిచారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా దిల్‌రాజు, డీవీవీ దానయ్య, పీవీ రవికిశోర్, రవిశంకర్ యలమంచిలి, ఎన్. పద్మిని, బి. వేణుగోపాల్, వై. సురేందర్ రెడ్డి, గోపీనాథ్ ఆచంట, ఠాగూర్ మధు, కేశవరావు పల్లి, శ్రీనివాసరావు వజ్జ, అభిషేక్ అగర్వాల్, కృష్ణ తోట, రామకృష్ణ గౌడ్ ప్రతాని, పూసల కిశోర్ ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం 2025 వరకు ఉంటుంది.

మనం సినిమా
manamcinema

## 'ఆర్ఆర్ఆర్'కు మరో రెండు ప్రతిష్టాత్మక విదేశీ అవార్డులు



ఇండియన్ సినిమా ప్రైడ్‌ని, ఇండియన్ సినిమా గ్లోరీని ప్రపంచానికి తెలిసేలా చేస్తున్న సినిమా 'ఆర్ఆర్ఆర్'. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ ఎపిక్ సినిమాలో చరణ్, ఎన్టీఆర్ లు పోటీ పడి నటించారు.ఒక పెర్ఫెక్ట్‌కీ క్రాఫ్టెడ్ సినిమాకి ఎగ్జాంపుల్ గా కనిపించే ఆర్ఆర్ఆర్ సినిమా ప్రస్తుతం ఆస్కార్ బరిలో ఉంది. మార్చ్ 12న ఆస్కార్ వేదికపైన బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' పాటకి ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ అవార్డు గెలుస్తుందని ఇండియన్ మూవీ లవర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. వెస్ట్రన్ గడ్డపై, ఆస్కార్ వేదిక మీద ఇండియా సినిమా జెండాని రాజమౌళి ఎగరేస్తాడని హాలీవుడ్ డైరెక్టర్స్ కూడా నమ్మకంతో ఉన్నారు. ఇదిలా ఉంటే ఆర్ఆర్ఆర్ ఖాతాలో మరో రెండు ప్రెస్టీజియస్ ఫారిన్ అవార్డ్స్ వచ్చి చేరాయి. హౌస్టన్ ఫిల్మ్ క్రిటిక్స్ సొసైటీ ప్రెజెంట్ చేసే అవార్డ్స్‌లో ఆర్ఆర్ఆర్ సినిమా 'బెస్ట్ ఫారిన్ ఫిల్మ్' కేటగిరిలో అవార్డ్ గెలుచుకుంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' సాంగ్ అవార్డుని గెలుచుకుంది. హౌస్టన్ ఫిల్మ్ క్రిటిక్స్‌లో జరిగినట్లు ఆస్కార్ వేదికపైన కూడా మార్చ్ 12న నాటు నాటు సాంగ్ అవార్డు గెలిస్తే దాన్ని మించిన ప్రౌడ్ మూమెంట్ ఇండియన్ సినిమా హిస్టరీలో మరొకటి ఉండదు. మరి ఆరోజు జక్కన్న మన సినిమా జెండా ఎగారేస్తాడో లేదో చూడాలి.

## 500 మందితో డ్యాన్స్



హీరో శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం తెలుగులో మహావీరుడు పేరుతో విడుదల కానుంది. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ భారీ ఎత్తున దీన్ని నిర్మిస్తున్నారు. దీనికి మండేలా చిత్రం ఫేమ్ మడోనా అశ్విన్ కథ, దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకు డు శంకర్ వారసురాలు అతిథి శంకర్ నాయకిగా నటిస్తున్న ఈ చిత్రంలోని సీన్ ఆ సీన్ అనే పాట గ్లింప్స్‌ను విడుదల చేశారు.30 సెకన్ల నిడివితో కూడిన ఈ పాటలో నటుడు శివకార్తికేయన్ ఎనర్జిటికల్ డాన్స్ చిత్రంపై ఆసక్తిని పెంచేస్తోంది. కాగా ఈ పాటలో 500కు పైగా నృత్య కళాకారులు 150 మందికి పైగా చిత్ర బృందం పాల్గొనడం విశేషం. గీత రచయితలు కపిలన్, లోకేష్ రాసిన ఈ పాటకు భరత్ శంకర్ సంగీత బాణీలు కట్టారు. శోబీ మాస్టర్ నృత్య దర్శకత్వం వహిం చారు.కాగా ఈ పాటలో చెన్నైకు చెందిన 500కు పైగా నృత్య కళాకారులను నటింప చేయడంపై చిన్ని ప్రకాష్, బాబు తదితరులు మావీరన్ చిత్ర కథానాయకుడు నటుడు శివకార్తికేయన్, దర్శకుడు మడోనా అశ్విన్, నిర్మాత అరుణ్ విశ్వకు అభినందనలు తెలిపారు. కాగా ప్రస్తుతం శివకార్తికేయన్, మిష్కిన్, సునీల్ పాల్గొంటున్న ఫైట్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు.

## తాత అంటే ఇష్టం.. ఆయన పేరు కలిసొచ్చేలా బిడ్డలకు పేర్లు

నలభై ఏళ్ల వయసులోనే నింగికెగిసిన నందమూరి తారకరత్నకు ఫిలిం ఇండస్ట్రీ మొత్తం నివాళులర్పిస్తోంది. జనవరి నెల 27న కుప్పంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న గుండెపోటుకు గురైన సంగతి తెలిసిందే. 23రోజుల పాటు బెంగళూరు నారాయణ హృదయాలయలో మృత్యువుతో పోరాడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనతో ఆయన కుటుంబం అంతులేని విషాదంలో మునిగిపోయింది. ఇండస్ట్రీలోని ప్రముఖులతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు తారకరత్న ఇంటికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా అందిస్తున్నారు.సినీ ఇండస్ట్రీలో తారకరత్న సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. ఏ ఈవెంట్స్‌కి వెళ్లినా తన తాతగారు, బాబాయ్ గొప్పదనం గురించి చెప్పేవారు. కుటుంబం అంటే తారకరత్నకు అంత ఇష్టం. తారకరత్నకు తన తాత సీనియర్ ఎన్టీఆర్ అంటే అమితమైన ప్రేమ. అందుకు తన పిల్లలకు తాత ఎన్టీఆర్ పేరు కలిసి వచ్చేలా పేర్లు పెట్టారు. తాను అలేఖ్య రెడ్డిని ప్రేమించి పెళ్లి



చేసుకున్నారు. ఆ తర్వాత కుటుంబానికి దూరంగా ఉంటున్నప్పటికీ వారంతే తారకరత్నకు అమితమైన అభిమానం. తారకరత్నకు మొత్తం ముగ్గురు పిల్లలు. మొదటగా కుమార్తె పుట్టగా నిష్క అని పేరు పెట్టుకున్నాడు. ఆ తర్వాత కవలలు పుట్టారు. వారిలో ఒకరు అబ్బాయి. మరొకరు అమ్మాయి. వీరికి తాన్యారామ్, రేయా అని పేర్లు పెట్టారు. వీరి పేర్లలోని మొదటి ఇంగ్లీష్ అక్షరాలు ఎన్టీఆర్ అని వచ్చే విధంగా తారకరత్న దంపతులు పెట్టుకున్నారు.

## ఈ కథకీ... 'సూపర్ 30' 'త్రీ ఇడియట్స్'కీ సంబంధమేమీ లేదు!

''మూడు ప్రేమకథలు చేశాక... ఈసారి ప్రేక్షకులకు కొత్తదనం చూపించాలనుకొన్నా. ఆ ఆలోచనల నుంచి పుట్టిందే 'సార్' కథ. ఒక తరహా కథలకి పరిమితం కాకుండా... అన్ని రకాల చిత్రాల్ని తెరకెక్కించడమే నాకు ఇష్టం'' అన్నారు యువ దర్శకుడు వెంకీ అట్లూరి. 'తొలిప్రేమ'తో మెగాఫోన్ చేతపట్టిన ఆయన... 'మిస్టర్ మజ్ను', 'రంగ్ దే' చిత్రాలతో తన ప్రతిభని చాటి చెప్పారు. ఇటీవల ధనుష్ కథానాయకుడిగా 'సార్' తెరకెక్కించారు. ఈ సందర్భంగా వెంకీ అట్లూరి పంచుకున్న విశేషాలివి..!''నా చదువులు 90వ దశకంలోనే సాగాయి. ఆ సమయంలో నాకు ఎదురైన అనుభవాలు, నేను ఎదురు చూసిన సంఘటనల్ని ఆధారంగా చేసుకునే ఈ కథ రాసుకున్నా. 90ల నాటి కథే అయినా ఇప్పటి పరిస్థితుల్నీ ప్రతిబింబిస్తుంది. ఈ కథాంశం ఎప్పుడైనా సరే, అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. విడుదల తర్వాత అదే రుజువైంది. చదువుకునే పిల్లలకి ఎంతగా నచ్చిందో, వాళ్ల తల్లిదండ్రుల్నీ అంతే కదిలించింది''''సినిమా చూశాక దర్శకులు త్రివిక్రమ్, కథానాయకులు నితిన్, వరుణ్‌తేజ్, నిర్మాత శిరీష్‌తోపాటు ఇంకా చాలా మంది ఫోన్ చేసి మంచి సినిమా చేశావని మెచ్చుకున్నారు. చెన్నైలో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశా. వాళ్లు చివరి వరకు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. తెలుగులో ప్రీమియర్ షో నుంచీ బాగుందంటూ ఫోన్ కాల్స్ వచ్చాయి. కొంతమందైతే హిందీలో కూడా విడుదల చేయాల్సిందన్నారు. ఈ స్పందన చాలా తృప్తినిచ్చింది''.''ఈ కథ రాసుకున్నాక నా మనసులో ధనుష్ తప్ప మరొకరు లేరు. ఆయనకే కథ చెప్పే అవకాశం రాగానే చాలా సంతోషించా. కథ వినగానే ఆయన చప్పట్లు కొట్టి డేట్స్ ఎప్పుడు కావాలన్నారు. ఆయన విజన్ ఉన్న నటుడు. సన్నివేశం చేస్తున్నప్పుడు ఇదెలా వస్తుందో అలవోకగా ఊహిస్తారు. ఆయనలో స్పష్టతని గమనించి చాలా నేర్చుకున్నా''''త్రివిక్రమ్ ఆలోచనలు ఈ కథపై చాలా ప్రభావం చూపించాయి. ఇందులో తండ్రీ కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు ఆయనతో సాగించిన చర్చల నుంచి పుట్టినవే. ఆయన అనుభవాల స్ఫూర్తితో రాశా. చాలా మంది పోలుస్తున్నట్టుగా ఈ కథకీ... 'సూపర్ 30', 'త్రీ ఇడియట్స్'కీ సంబంధమేమీ లేదు. 'సూపర్ 30' కంటే ముందే రాసుకున్న కథ ఇది. ఆ సినిమా కూడా విద్య నేపథ్యంలోనే అని తెలిసి భయపడుతూ చూశా. అదొక జీవిత కథ అయితే, ఇదొక కల్పిత కథ''.''ప్రేమకథలంటే నాకెప్పుడూ ఇష్టమే. వాటిని వదిలేస్తానని చెప్పను కానీ... ఇకపై విభిన్నమైన జోనర్లలో సినిమాలు చేయాలనే ఆలోచన ఉంది. తదుపరి అందరినీ సీటు అంచున కూర్చోబెట్టే ఓ సినిమా చేయాలనుకుం టున్నా. దాని గురించి ఇప్పుడే చెప్పలేను కానీ, 'సార్'ని ఎక్కువ మందికి చేరవేయడమే నా ముందున్న లక్ష్యం. దీనికి కొనసాగింపు ఆలోచనంటూ ఏమీ లేదు''.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.